www.andhrajyothy.com srikakulam


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

16

శ్రీకాకుళం


శుక్రవారం 4 ఆగస్టు 2017



శ్రావణ శోభ

- చుక్కలనంటిన పూలు, పండ్ల ధరలు
- వినియోగదారుల గగ్గోలు





శ్రీకాకుళం పట్టణం శ్రావణ శోభను సంతరించుకుంది. వరలక్ష్మీ వ్రతాలకు సిద్ధమవుతున్న భక్తులతో గురువారం రహదారులు కిటకిటలాడాయి. ప్రధాన మార్కెట్లు కొనుగోలుదారులతో కిక్కిరిశాయి. పూలు, పండ్ల ధరలకు రెక్కలొచ్చాయి.

మధ్య పేజీల్లో

దీర్ఘకాలిక సెలవులో కవిటి ఎంపీడీవో

రాజకీయ ఒత్తిళ్లే కారణం!

ఆధిపత్య పోరుతో ఉద్యోగుల ఇరకాటం



14లో



పులకించిన భక్తజనం


9లో



నగరం నరకం

మధ్య పేజీల్లో

జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ అస్తవ్యస్తంగా మారింది. పెరిగిన జనాభా.. వాహనాలు.. ఆ స్థాయిలో విస్తరించని రహదారులు వెరసి సిక్కోలు జన జీవనానికి పరీక్షగా మారుతున్నాయి. ఏ రోడ్డు చూసినా గంటల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోయి నగటు జీవి సహనాన్ని పరీక్షిస్తున్నాయి. నగరపాలక సంస్థ స్థాయికి పెరిగినా... ఆ స్థాయిలో రహదారుల విస్తరణ చేపట్టకపోవడం.. వాహనాల రాకపోకలపై ఆంక్షలు లేకపోవడం ఫలితంగా రద్దీ పెరుగుతోంది. ఈ పరిస్థితి నుంచి గట్టెక్కించాలంటూ నగరజీవి అర్థిస్తున్నాడు.



ఈ చిత్రం చూసి..ఇదేదో విద్యార్థుల గ్రూప్ డిస్కషన్ అనుకుంటే పొరపాటే.. వీరంతా ఇంటర్ విద్యార్థులు. కళాశాలలు తెరచి రెండున్నర నెలలు కావస్తున్నా పాఠ్య పుస్తకాలు రాలేదు. పాత పుస్తకాలను సేకరించి...ఇలా ముగ్గురు..నలుగురు సర్దుకొని నోట్సులు రాసుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉంది.

సర్దుపాట్లు!

- ఇంటర్ విద్యార్థులకు అందని పాఠ్య పుస్తకాలు
- పాతవి సేకరించి.. అందించిన అధికారులు
- ఒకే పుస్తకంతో నలుగురైదుగురి కుస్తీ

(శ్రీకాకుళం సిటీ)

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమై రెండు నెలలు గడిచింది. ఇప్పటివరకూ ఒక్క పాఠ్యపుస్తకం కూడా సరఫరా కాలేదు. గతేడాది మిగిలిన కొన్ని పుస్తకాలను కొంతమందికి అందించి స్థానిక అధికారులు చేతులు దులుపుకున్నారు. దీంతో మిగిలిన వారంతా పుస్తకాలు లేకుండా చదువులు కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో విద్యార్థుల భవిత ప్రశ్నార్థకంగా మారింది.

ఓ పక్క ప్రైవేటు కళాశాలలు - మిగతా 14లో



ట్రాక్టరే మృత్యువై..!

వ్యవసాయ పనులకు సిద్ధమైన ఆ రైతు... ట్రాక్టర్ ఇంజిన్ మొరాయిస్తే... మరమ్మతులకు ఉపక్రమించాడు. అప్పటికే గేర్‌లో ఉన్న ఆ వాహనం...అదుపు తప్పింది. మృత్యుశకటమైంది. ఆ కర్షకుణ్ణి పొట్టన పెట్టుకుంది. ఈ విషాద సంఘటన గురువారం ఆరంగిపేటలో చోటుచేసుకుంది. ఇటీవలే సోదరుని కోల్పోయిన మధుసూదనరావు...తానూ మృత్యు ఒడికి చేరడంతో గ్రామం శోకసంద్రమైంది.

3లో

ఆగడాలకు చెక్!

- జన్మభూమి కమిటీలు రద్దు
- సక్రమంగా పనిచేయడం లేదని సర్కారు నిర్ణయం
- జిల్లాలో 1300 కమిటీలపై వేటు



14లో



కళారాధనలో.. లలిత కళారంజని

కాశీబుగ్గ-పలాసలో రజితోత్సవాలకు సిద్ధమవుతున్న సంస్థ

కళ

(కాశీబుగ్గ)

కళల వికాసానికి సాంస్కృతిక వేదికగా కాశీబుగ్గ- పలాస జంట పట్టణాల్లో లలిత కళారంజని ప్రస్థానం 25 ఏళ్లకు చేరుకుంది. ఈ ప్రయాణంలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థ ఈ ఏడాది రజితోత్సవాలు జరుపుకునేందుకు సన్నాహాలు చేస్తోంది. జంట పట్టణాల్లో నిత్య కళారాధన జరగడానికి 1991లో బూర్జి కోటేశ్వరరావు నేతృత్వంలో డాక్టర్ ఎస్కేవీ శాస్త్రి, డాక్టర్ వై.రామినాయుడు, డాక్టర్ బి.సంజీవరావు, జామి రామారావు, కేవీ .రమణయ్య, ఎస్.ప్రసాదరావు, మల్లా నీలకంఠేశ్వరరావు, డాక్టర్ పి.రత్నసోమేశ్వరరావు, పువ్వల జోగారావు, ఎన్.తారకేశ్వరరావు, సత్యనారాయణ సాహూ వ్యవస్థాపక సభ్యులతో లలిత కళారంజని ఆవిర్భవించింది. సంగీత, సాహిత్య, నాట్య, నాటక, చిత్రలేఖనం పంచ కళలను హారంగా చేసి కళామతల్లి కంఠమాలగా నిలిచిన ఈ సంస్థ ఇప్పటికీ 139 కార్యక్రమాలను సమర్పించి కళాభిమానుల అభిమానాన్ని చూరగొంది. జాతీయ, రాష్ట్ర స్థాయికి చెందిన కళాకారులు, విద్వాంసులు, పండితులు, కవులు, రచయితలు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించారు. ప్రముఖ ఆధ్యాత్మిక ప్రసంగీకులు చాగంటి కోటేశ్వరరావు, పద్యనాటకంలో లబ్ధప్రతిష్టులైన మీగడ రామలింగేశ్వరస్వామి వారి భక్త శిరియాళ, శ్రీకాళహస్తీశ్వర వంటి పద్యనాటికలు అద్భుతంగా లలిత కళారంజని వేదికపై ఆవిష్కరించారు. త్యాగరాయ ఆరాధనోత్సవాల్లో శాస్త్రీయ సంగీత కళాకారిణిలు వందన, పెద్దాడ సూర్యకుమారి, వడలి ఫణినారాయణ గాత్ర కచేరీలు, బీవీఎస్.శర్మ వేణుగానం ఈ వేదిక ద్వారా వినిపించారు. ఘంటసాల అవధానం ప్రక్రియ ప్రవేశపెట్టిన ఏకైక వ్యక్తిగా జాతీయ స్థాయిలో నిలిచిన డాక్టర్ రహంతుల్లా లలిత కళారంజని రెండు పుష్కరాల సంబంధాలలో తన అవధానాన్ని ప్రదర్శించారు. శ్రీసత్యసాయి మందిరం బాలవికాస్ విద్యార్థినులు కూచిపూడి నృత్యాలు ప్రదర్శించారు. ఈ వేదికపై అనేక మార్లు నాట్య ప్రదర్శనలిచ్చిన బేబి హర్షిత రాష్ట్ర స్థాయి పోటీల్లో బాల నృత్యకారిణిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నుంచి ప్రశంసలందుకుంది. ప్రముఖ తెలుగు సాహిత్య విమర్శకుడు డాక్టర్ అద్దేపల్లి రామమ్మోహనరావు తెలుగుభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రసంగించారు.

ప్రవాసాంధ్రుల్లో సాహిత్య విమర్శకులైన దిలాయివాని పత్రిక సంపాదకుడు లండ రుద్రమూర్తి, గ్రంథ రచయిత గూడ శ్రీరాముల వ్యాపార సంపుటి పుస్తకావిష్కరణ లలిత కళారంజని వేదిక ద్వారా నిర్వహించారు. జన జీవన స్రవంతిపై నైతిక విలువల ప్రాధాన్యం ప్రభావితం కావడానికి ప్రముఖ రచయిత ఎంఎస్.ప్రకాశ్ రచించిన అమ్మ నాటకాన్ని శ్రీ సత్యసాయి ఆధ్యాత్మిక విద్యా సేవల కేంద్రానికి చెందిన విద్యార్థులు ప్రదర్శించారు. ఆ ప్రదర్శనను తిలకించిన పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ విద్యార్థులను అభినందించారు.

తెలుగు వారి సంస్కృతిని పరిరక్షించేందుకు, దానిపై పడుతున్న విషసంస్కృతిని కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా పని చేస్తున్న ఉత్తమ కళావికాస సంస్థల్లో లలిత కళారంజని కూడా ఒకటిగా చెప్పుకోవచ్చు. సభ్యుల ఆర్థిక సహకారంతోనే పంచ కళలకు సంబంధించిన ప్రదర్శనలను ఇస్తూ కళాకారుల, కళాభిమానుల మన్ననలు పొందుతోం ది. ప్రతి ఏటా ఉగాది పర్వదినాన తెలుగు ప్రజల సంప్రదాయబద్ధమైన పంచాంగ శ్రవణాన్ని పండితులతో జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. అలాగే ఉగాది రోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు కళాకారులకు సత్కరిస్తుంటారు. ప్రపంచీకరణలో భాగంగా తెలుగు సంప్రదాయ, కళలు కనుమరుగైపోకుండా వాటిని పరిరక్షించాలనే తలంపుతో స్థాపించబడిన ఈ కళా సంస్థ అనేక రకాలైన కళలను ఈ వేదిక ద్వారా ప్రదర్శిస్తూ రానున్న తరాలకు మార్గదర్శకంగా నిలుస్తోంది. 144 మంది సభ్యులతో ప్రస్తుత అధ్యక్షుడు డాక్టర్ వై.రామినాయుడు సారథ్యంలో జామి రామారావు, టి.మాధవరావు, ఎ.విశ్వేశ్వరరావు, ఉమామహేశ్వరి, ఆర్.సతీష్, చిరంజీవుల బృందం ఈ ఏడాది నిర్వహిస్తున్న రజితోత్సవ కార్యక్రమాలకు కృషి చేస్తున్నారు. పలాస-కాశీబుగ్గ కళాభిమానుల వితరణతో జీవం పోసుకున్న లలితకళారంజనికి శాశ్వత వేదికగా కళాక్షేత్ర ఏర్పాటుకు తమ వంతు ప్రయత్నాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది.



నాటకంలో ఓ దృశ్యం (ఫైల్)



కళారంజని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాటికలో ఓ దృశ్యం (ఫైల్)

1991 నుంచి 2015 వరకూ సంస్థ అధ్యక్షులు

లలిత కళారంజని సంస్థ ఏర్పాటు నుంచి ప్రతి రెండేళ్లకు కార్యవర్గాన్ని ఎన్నుకుంటారు. గుర్తింపు పొందిన ఈ సంస్థకు మొదటి అధ్యక్షుడిగా కేవీ రమణయ్య ఎన్నుకోబడ్డారు. తర్వాత డాక్టర్ ఎస్కేవీ శాస్త్రి, డాక్టర్ బి.సంజీవరావు, తాళాసు నానారావు అధ్యక్షులు గా పని చేశారు. తంగుడు వైకుంఠరావు, డాక్టర్ వై.రామినాయుడు రెండుమార్లు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు. కేవీ గోపాల్, తెప్పల కృష్ణమూర్తి సంస్థలకు అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు.

లలిత కళలకు హైస్కూల్ వేదిక

25 ఏళ్లుగా కాశీబుగ్గ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లలిత కళారంజని కళావికాసానికి నటరాజ నిలయంగా ప్రోత్సహిస్తోంది. అంతర్జాతీయ విపణిలో (జీడి వ్యాపారం) తెల్ల బంగారంగా ఖ్యాతిగాంచిన పలాస-కాశీబుగ్గ జంట పట్టణాల్లో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహనకు ఆడిటోరియం లేకపోవడం విచారదాయకం. జంట పట్టణాల్లో వేదిక లేకపోవడం కాశీబుగ్గ హైస్కూల్‌లో వేదిక నిర్మాణానికి తన వంతు ఆర్థిక సహకారాన్ని లలిత కళారంజని అందించి ఆ వేదిక నీడలో సాంస్కృతిక కార్యక్రమాలను సుమారు రెండున్నర దశాబ్దాలుగా ప్రదర్శిస్తోంది. కాశీబుగ్గ-పలాస జంటపట్టణాల్లో ఆడిటోరియం లేకపోవడంతో సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఇబ్బందిగానే ఉంది. అటువంటి సందర్భంలో కూడా జిల్లా స్థాయి నాటక పరిషత్ పోటీలను లలిత కళారంజని నిర్వహించింది. ఆడిటోరియం నిర్మాణ అవసరాన్ని లలితకళారంజని కార్యవర్గం పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ దృష్టికి తీసుకెళ్లారు. ఆడిటోరియం నిర్మాణం జరిగితే జంట పట్టణ వాసులకు, కళాభిమానులకు, కళాకారులకు ప్రయోజనకరంగా ఉంటుంది.

మహిళల జీవన సందేశం శ్రావణం

బంధుత్వాలు, పరిచయాలు పెంచుకునేందుకు వ్రతాలు దోహదం



శ్రావణ మాసం అంటేనే మహిళలకు ప్రాముఖ్యమున్న మాసం. అందులో శుక్రవారం అంటే వారికి అత్యంత ప్రీతికరం. అధ్యాత్మికంగా చూస్తే లక్ష్మీదేవి ప్రసన్నత కోసమని కొందరి అభిప్రాయం. సమాజికపరమైన ఎన్నో కోణాలు, అంతరార్థాలు ఇందులో ఇమిడి ఉన్నాయనేది యథార్థం. నేడు శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా వాటిలో కొన్నింటిని తెలుసుకుందాం..

(హిరమండలం)

'కలకంఠి కంట కన్నీరొలికిన 'సిరి' ఇంట నుండజాలదు' అని పెద్దలు ఏనాడో చెప్పారు. ఏ ఇంట్లో మహిళలు ఆనందంగా ఉంటారో.. అక్కడ లక్ష్మీదేవి కొలువుంటుందని స్త్రీల ప్రాధాన్యతను చెప్పేదే శ్రావణ మాసం. నారీమణులు నవ్వుతూ ఆనందంగా ఉంటే.. ఇంటి పురుషోత్తముడు పుష్కలంగా సంపాదిస్తాడు. ప్రతి కావాలంటే శ్రీమతి అనుగ్రహం ఉండాల్సిందే. అలనాడు వైకుంఠపురంలో లక్ష్మీదేవి అలిగి వెళ్లిపోతే.. శ్రీమన్నారాయణుడు సైతం ఎన్ని అగచాట్లు పడ్డారో మనకు తెలిసిందే. అందుకే ఆ మహాలక్ష్మి అతివలకే ప్రాధాన్యం ఇస్తూ వారితో పలు పూజలు అందుకుంటోంది.

● సమాజ పరిచయం

ఈ మాసం కొత్త కోడళ్లతో మంగళగౌరీ నోములు చేయించడం కాలక్షేపానికి చేపట్టినవి కావు. అప్పుడే ఇంటికి వచ్చిన ఆమెకు తన అత్తవారి తరపు బంధుత్వాలు, అనుబంధాలు పరిచయం చేసుకునేందుకు, ఆమె తన భావాలను సమాజానికి పరిచయం చేసేందుకు ఇవి ఉపకరిస్తాయి. ఒక రకంగా చెప్పాలంటే ఇదో ఆధునిక గెట్ టుగెదర్ వంటిది. మహిళలపరంగా పూర్వ కాలంలో చెప్పిన సమావేశాలన్నమాట.

● ఎనలేని ఆరోగ్యం

ఇక శుక్రవారం మహిళలు చేసే ప్రసాదాలు గమనిస్తే, అవన్నీ వర్షాకాలంలో సంపూర్ణ ఆరోగ్యాన్ని ఇచ్చేవే. పులగం (పప్పు అన్నం) ఇందులో శూక ధాన్యమైన వరి కలుస్తుంది. శింబి ధాన్యాలైన పెసలు, మినుములు, శనగలు తదితర ధాన్యాలు నానబెట్టి ప్రసాదాల్లో వినియోగిస్తారు. ఎక్కడా నూనెలో వేయించడం వంటివి ఉండవు. వర్షాకాలంలో శరీరానికి కొవ్వు చేరకుండా ఉండి సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉండేందుకు ఇవెంతో దోహదపడతాయి.



సామూహిక వరలక్ష్మి వ్రతంలో మహిళలు (ఫైల్)

● పేరంటాళ్లు-తెలుగు భాష

ప్రకృతితో పాటు తెలుగు సంస్కృతికి పెద్దపీట వేయడంలో శ్రావణ శుక్రవారాన్ని మించింది లేదు. పూజారి ఎన్ని వేదమంత్రాలు చదివినా.. శ్రావణమాస పూజల్లో మహిళల మంగళ కీర్తిన లేకపోతే వ్రతాలు, నోములు పూర్తయినట్టు కాదు. గతంలో పేరంటానికి హాజరైన ప్రతి మహిళా.. ఒక తెలుగు పాట పాడాల్సిందే. అది జానపదం కావచ్చు. లలిత గీతం కావచ్చు వారి గళంలో నుంచి తెలుగు పదం జాలువారాల్సిందే. ఇప్పటికీ చాలా చోట్ల ఇది కొనసాగుతోంది. ఆధునిక మహిళలు, యువతులు అంతర్జాలంలో చూసైనా సరే ఒక పాట రాసుకొని పేరంటాలకు కదులుతున్నారు.

కనిపించకుండా పోయి..

మృతదేహమై


వెంకటరమణ మృతదేహం

తమ్మినాయుడుపేట(ఎచ్చెర్ల): గత నెల 29 నుంచి కనించకుండా పోయిన ఓ వ్యక్తి మృతదేహమై తేలాడు. ఆమదాలవలస మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన సంపతిరావు వెంకటరమణ(30) గురువారం తమ్మినాయుడుపేట గ్రామ పరిసరాల్లో తోటల్లో శవమై కనిపించాడు. ఇతడు కొద్ది రోజులుగా ఈ పరిసరాల్లోనే తిరుగుతుండే వాడని, ఆకలికి తట్టుకోలేక మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. వీఆర్వో పి.శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు ఎచ్చెర్ల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ట్రాక్టరే మృత్యువై..!

ఇంజిన్ మరమ్మతు చేస్తుండగా ఘటన ● ఆరంగిపేటలో విషాదం

ఆరంగిపేట(గార): విధి బలీయమైనది. మృత్యువు ఏ రూపంలో ఎలా వస్తుందో ఎవరూ ఊహించలేరు.... సాగులో తోడుగా నిలుస్తుందనే ఆశతో కొనుగోలు చేసిన ట్రాక్టరే అతడి పాలిట మృత్యు శకటమవుతుందని ఆ కర్షకుడు ఊహించలేకపోయాడు. ఇంజిన్ మొరాయించడంతో దిగి చూస్తుండగా ఒక్కసారిగా స్టార్టై అతడి మీద పడటంతో అక్కడికక్కడే మృత్యువు పాలయ్యాడు. ఈ సంఘటన గార పంచాయతీ ఆరంగిపేటలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. ఆరంగిపేటకి చెందిన రైతు ఆరంగి మధుసూదనరావు(55) గురువారం తన పొలంలో దమ్ము చేసేందుకు ట్రాక్టర్‌లో ఆయిల్ పోయించుకుని గ్రామానికి చేరుకున్నారు. ఒక్కసారిగా ట్రాక్టర్ ఇంజిన్ ఆగిపోవడంతో మరమ్మతు చేస్తుండగా ట్రాక్టర్ గేర్ లో ఉండటంతోఇంజిన్ స్టార్ట్ అయ్యి పైకిలేవడంతో ట్రాక్టర్ కింద మధుసూదనరావు ఉండిపోయారు. దీంతో గాయపడి అక్కడికక్కడే మృతిచెందాడు. కుటుంబసభ్యులు, స్థానికులు పరుగున చేరుకుని సపర్యలు చేసేందుకు ప్రయత్నించినా అప్పటికే కుప్పకూలిపోయాడు. మధుసూదనరావు సోదరుడు చిన్నంనాయుడు 20 రోజుల కిందటే మృతిచెందాడు. ఈ రెండు సంఘటనతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలో నిండిపోయింది.


మృతిచెందిన మధుసూదనరావు

మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరామర్శ

సమాచారం తెలుసుకున్న వెంటనే మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, గార సర్పంచ్ బడగల వెంకటప్పారావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు పీస వెంకటరమణమూర్తి, ఎంపీటీసీ సభ్యుడు జల్లు రాజీవ్, కొంక్యాన రమణమూర్తి సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. మధుసూదనరావు కుటుంబసభ్యులకు సంతాపాన్ని తెలిపారు. ఇతడికి భార్య, కుమారుడు, కూమార్తె ఉన్నారు. అతడి కుమారుడు ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని హెచ్‌సీ అబ్దుల్ అజీమ్ తెలిపారు. శవపంచనామ అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించామన్నారు.

పాముకాటుతో నలుగురి మృతి

జిల్లాలో వేర్వేరు చోట్ల పాము కాటుకు గురై నలుగురు మృత్యువాత పడ్డారు. ఇందులో ఇద్దరు నిద్రిస్తుండగా పాము కాటు వేయగా, మరొకరు కాలువ వద్ద, ఇంకొకరు పొలంలో పాము కాటుకు గురయ్యారు.


మృతి చెందిన అసిరమ్మ

జోడూరు(మెళియాపుట్టి): జోడూరు గ్రామానికి చెందిన మద్దిలి బుడ్డ(65) బుధవారం రాత్రి పాముకాటుకు గురై మృతిచెందాడు. ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో పాముకాటు వేసింది. నాటుమందు ఉపయోగించడంతో పరిస్థితి విషమించింది. దీంతో ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది.

పూండి: వజ్రపుకొత్తూరు మండలం సుంకరజగన్నాథపురానికి చెందిన దండాసి అసిరమ్మ(50) పాముకాటుతో మృతి చెందింది. గురువారం రాత్రి ఆమె నిద్రిస్తుండగా పాము కాటు వేసింది. అపస్మారక స్థితిలో ఉన్న ఆమెను పూండిలో ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఈమె అవివాహితురాలు.

సారవకోట: సారవకోట మండలం కొత్తూరు గ్రామానికి చెందిన వరుదు మధుసూదనరావు పాము కాటుతో మృతిచెందాడు. బుధవారం రాత్రి కాలువలోకి వెళ్లిన అతడ్ని పాము కాటు వేసింది. వెంటనే శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడని సారవకోట పోలీసులు తెలిపారు. భార్య అచ్చమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసుదర్యాప్తు చేస్తున్నారు. ఇతడికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

మాదిగాపురం(నందిగాం): ఆనందపురం పంచాయతీ మాదిగాపురం గ్రామానికి చెందిన మొజ్జాడ నరేష్(32)పాముకాటుకు గురై మృతిచెందాడు. గురువారం పొలంలో వరినారు తీసుకువెళ్లేందుకు వెళ్తుండగా పాము కాటు వేయడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. దీంతో చికిత్స నిమిత్తం పూండి గోవిందపురంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.

కోలుకుంటున్న క్షతగాత్రులు

సంతబొమ్మాళి: పాఠశాల బస్సు ప్రమాద సంఘటనలో గాయపడ్డ విద్యార్థులు కోలుకుంటున్నారు. బుధవారం రాత్రి మండలంలోని మలగాం వంశధార కాలువలో విక్టరీ జూనియర్ కళాశాల బస్సు బోల్తాపడిన విషయం తెలిసిందే. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడ్డవారంతా ఆసుపత్రుల్లో నెమ్మదిగా కోలుకుంటున్నారు. బస్సులో 22 మంది విద్యార్థులు ప్రయాణిస్తుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో గరిగిపాటి రోహిణి నరసన్నపేటలో చికిత్స పొందుతోంది. అలాగే జలుమూరు సంధ్యారాణి, జలుమూరు సునీత, చోడిపల్లి గాయపత్రి టెక్కలి ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మిగతా వారికి బోరుభద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రథమ చికిత్సలు అందించారు. ప్రమాదం జరిగిన విషయం తెలుసుకున్న టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు సంతబొమ్మాళి తహసీల్దార్ రామారావు ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందన్న విషయాన్ని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే సంతబొమ్మాళి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన సంఘటనపై వివరాలు సేకరించారు.







225 మందికి నేత్ర వైద్య పరీక్షలు

లోహరిబంద(హరిపురం):మందస మండలంలోని లోహరిబంద హైస్కూల్‌లో జిల్లా అంధత్వ నివారణసంస్థ ఆధ్వర్యంలో గురువారం 225మంది విద్యార్థులకు వైద్యుడు రోణంకి వెంకటరమణ నేత్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. వివిధ కంటిస మస్యలతో బాధపడుతున్న ఏడుగుర్ని గుర్తించగా, మరో ఆరుగురుకు కళ్లజోళ్లకు ఎంపికచేశారు. కార్యక్రమంలో కిరణ్‌కుమార్, నీలకంటేశ్వర్ పాల్గొన్నారు.



కంటి వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు వెంకటరమణ



అక్కుపల్లి రోడ్డులో ఇరువైపులా పెరిగిన వనాలు

ఆనందం...ఆహ్లాదం

అక్కుపల్లి రోడ్డుకు ఇరువైపులా మైమరిపిస్తున్న ప్రకృతి అందాలు

వజ్రపుకొత్తూరు:మండలంలోని అక్కుపల్లి రోడ్డుకు ఇరువైపులా కోన సీమ తలపిస్తోంది. వనాలుప్రకృతి అందాలను మైమరిపిస్తున్నాయి. ఇక్కడకు వచ్చేవారంతా ఆనందం వ్యక్తంచేయడంతోపాటు ఆహ్లాదం లభిస్తోంది.రోడ్డుకు ఇరువైపులా ఉండే పచ్చనిచెట్లు తోరణాల్లా ఉండడంతో చూపర్లకు కనువిందు చేస్తున్నాయి. ఇదేవిధంగా రాజాంకాలనీ నుంచి అక్కుపల్లి వరకూ రోడ్డుకు ఇరువైపులా చెట్లు పెరిగి పచ్చని తోరణంలా కనిపిస్తోంది.ఏటా వర్షాకాలం ప్రారంభంనుంచి శీతాకాలం ముగిసే వరకూ ఈ రకమైన అందాలు కనువిందు చేస్తుంటాయని పలువురు చెబుతున్నారు. ప్రధానంగా ఈ మార్గం గుండా శివసాగర్‌బీచ్‌కు వెళ్లేందుకు రహదారికావడంతో చుట్టుపక్కల గ్రామస్థులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వారు కూడా ప్రకృతి అందాలను సెల్ఫీల్లో బందిస్తున్నారు.

ప్రారంభానికి ముందే...

నాణ్యతలేక..బీటలువారి

పూర్తైనా ప్రారంభానికి నోచుకోని పలు నిర్మాణాలు



పారంభించకుండానే బీటలువారి.. ఊడిపోయిన ఆరోగ్య ఉపకేంద్రం భవనం ఫ్లోరింగ్‌టైల్స్



ప్రారంభించకుండానే బీటలువారిన గౌడగురండి అంగన్‌వాడీ భవనం

హరిపురం:లక్షలాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన భవనాలు నాణ్యతలోపం వల్ల ప్రారంభానికి ముందే బీటలు వారుతున్నాయి. నిధులు మంజూరుకావడంతో నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, పర్యవేక్షణలేకుండా పలు నిర్మాణాలు చేపట్టారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ప్రారంభానికొచ్చే వారిదృష్టిలో భవనం నాణ్యత పడుతుందన్న భయంతోనే ఇప్పటివరకు ఆయా భవనాలు ప్రారంభానికి నోచుకోలేదు. దీంతో నిర్మాణం పూర్తయి ఏడాది గడిచినా కనీసం పట్టించుకొనే నాథుడే కరువయ్యాడు.

ఆరోగ్య ఉపకేంద్రం భవనాలు

మందస మండలంలోని గౌడుగురండిలోని అంగన్‌వాడీ కేంద్రం, కిల్లోయి కాలనీలోని ఆరోగ్య ఉపకేంద్రం భవనానిదీ ఇదే దుస్థితిలో ఉన్నాయి. ఈరెండు భవనాల్లోకి వెళ్తే ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది. బీటలు వారడంతోపాటు, ఫ్లోరింగ్ ఊడిపోయింది.భవనాలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని ఐటీడీఏ జేఈఈ సీహెచ్ తవిటినాయుడు చెబుతున్నారు.

ప్రారంభించకుండానే..

గౌడగురండి అంగన్‌వాడీ కేంద్రం భవనం రూ. 12 లక్షలతో నిర్మించి ఏడాది దాటినా ప్రారంభించలేదు. గోడలు బీటలు వారి ఎప్పుడు కూలిపోతాయోనని భయాందోళన నెలకొంది. ఇక్కడే అనధికారికంగా అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్నారు. ఎప్పుడు ఎటువంటి ప్రమాదం జరుగుతుందోనని చిన్నారుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.పక్కనే 20ఏళ్లనాటి భవనాలు పటిష్టంగా ఉండగా.. కొన్ని నిర్మించిన ఏడాదికే శిథిలావస్థకు చేరడంతో ఆందోళన వ్యక్తమవుతోంది.

రోగులకు అవస్థలు..

మందస మండలంలోని కిల్లోయికాలనీలోని ఆరోగ్య ఉపకేంద్రం భవనం.. సుమారు రూ.15 లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తయి ఏడాది గడిచినా ప్రారంభానికి మోక్షం లేదు. దీంతో రోగులకు ఇక్కట్లు తప్పడంలేదు. దీంతోపాటు భవనం నిర్మాణంలో నాణ్యతలేక ప్రారంభించకుండానే కింద ఫ్లోరింగ్ ఊడిపోయి.. బీటలువారి అధ్వానంగా త యారైంది. ఆరుబయట వరండాలోనే ఈ దుస్థితి నెలకొంటే.. లోపల ఇంకెంత అధ్వానంగా ఉంటోందోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.



దివ్యాంగులకు ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యుడు బాలకృష్ణ

దివ్యాంగులకు ఫిజియోథెరపీ వరం

మందస:దివ్యాంగులకు ఫిజియోథెరపీ వరమని వైద్యుడు బాలకృష్ణ తెలిపారు. స్థానిక విద్యావనరుల కేంద్రంలో దివ్యాంగులైన చిన్నారులకు ఆయన ఫిజియోథెరపీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐఈడీలు ప్రసాదరావు, అంబిక పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాతో సంపూర్ణ ఆరోగ్యం

హరిపురం:ప్రభుత్వం అందజేస్తున్న ఎంఆర్ టీకాతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని వెంకటేశ్వర విద్యానికేతన్ డైరెక్టర్ ఎ.జోగారావు తెలిపారు.మందస మండలంలోని హరిపురంలోని పాఠశాలలో ఎంఆర్‌టీకా కార్యక్రమాన్నిప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం రూప, అంగన్‌వాడీ కార్యకర్త సులోచన పాల్గొన్నారు.

గొల్లలపాలెం రోడ్డు గోతులమయం

గొల్లలపాలెం(హరిపురం):మందస మండలంలోని లోహరిబంద-గొల్లలపాలెంరోడ్డు అడుగడుగునా గోతులమయమైంది. దశాబ్దాల తరబడి కనీస మరమ్మతు లేకపోవడంతో రాకపోకలకు అవస్థలు తప్పడంలేదని పలువురు వాపోతున్నారు. ఏటా వర్షాకాలంలో బురమయమంగా మారుతోంది. రోడ్డుపరిస్థితిపై ఇటీవల అధికారులకు వినతిని అందించడంతోపాటుకలెక్టర్, ఎమ్మెల్యే శివాజీకి వివరించి నట్లుగ్రామస్థులు తెలిపారు.కనీసం ఉపాధి పథకం నిధులతోనైనా రోడ్డు మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



అధ్వానంగా ఉన్న గొల్లలపాలెం రహదారి

రైతుల చెంతకే రెవెన్యూ సేవలు

తహసీల్దార్ శ్యామసుందరరావు

బేతాళపురం(హరిపురం): రైతుల చెంతకే అధికారులు వెళ్లి రెవెన్యూ సేవలు అందజేస్తున్నారని తహసీల్దార్ శ్యామసుందరరావు తెలిపారు.మందస మండలంలోని బేతాళపురం పంచాయతీ పరిధిలో రట్టి, లక్ష్మీపురం పిడిమందస, మధ్య రెవెన్యూ సబ్‌డివిజన్ పరిధిలోని గ్రామాల్లో గురువారం రెవెన్యూ సదస్సులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. వెబ్‌ల్యాండ్ వంటి సాంకేతిక పరిజ్ఞానంలో వచ్చిన సమస్యలను రైతులు తెలియజేసి తమ భూసమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు అమర్‌నాథ్, సునంద, సర్పంచ్‌లు జుత్తు ఉర్వశి, గేదెల రామకృష్ణ, ఎంపీటీసీ కారి ఈశ్వరరావు, సవరచంద్రశేఖర్, అప్పలస్వామి, కోరుబెల్లి మోహనరావు ఉద్యానవన శాఖ అధికారులు ఉమాభరణి, శంకరరావు, ఏవో పోలారావు, ఉదయ్ పాల్గొన్నారు.



బేతాళపురంలో వినతి పరిశీలిస్తున్న శ్యామసుందరరావు



మాట్లాడుతున్న పీజేఎస్ఎన్ పట్నాయక్

విద్యార్థుల సంక్షేమమే లక్ష్యం

కుంటికోట(హరిపురం): విద్యార్థుల సంక్షేమమే వసతిగృహాధికారుల లక్ష్యంగా విధులు, బాధ్యతలు నిర్వర్తించాలని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి పీజేఎస్ఎన్ పట్నాయక్ తెలిపారు. మందస మండలంలోని కుంటికోటలోని వైటీసీలో గురువారం శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటిరోజు వార్డెన్ల విధులు, బాధ్యతలను వివరించారు.జాబ్‌చార్ట్, మెనూ ప్రకారం విధులు నిర్వహించి భోజనాలు పెట్టేలా ఏర్పాట్లు చేయాలన్నారు. విశ్రాంత ఎస్టీవో డి.సింహాచలం బిల్లులు నిర్వహణ, ఇతర కార్యాలయ పనులు,బిల్లులపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా హెచ్‌ఆర్‌డీ మేనేజర్ మోహనరావు, వైటీసీ మేనేజర్ రామునాయుడు,పలువురు సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

హరిపురం:అగ్ని ప్రమాదాలు సంభవిస్తే సిబ్బంది, స్థానికులు తీసుకోవాల్సిన చర్యలపై అగ్నిమాపక సిబ్బంది అవగాహన కల్పించారు.గురువారం మందస మండలంలోని హరిపురంలో పార్వతీమోహన్ పెట్రోల్ బంకు ఆవరణలో పలాస అగ్నిమాపక ఎస్ఐ పీఎస్ నాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది అగ్ని ప్రమాదాలు జరిగిన సమయంలో తీసుకోవల్సిన చర్యల గురించి వివరించారు. కార్యక్రమంలో మందస ఫైర్‌సూపర్‌వైజర్ బాడ వల్లభరావు, రామారావు, పలాస, మందస అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



యువకులకు అవగాహన కల్పిస్తున్న పీఎస్‌నాయుడు

నేడు 'రైతుసేవలో రెవెన్యూశాఖ'

మందస:మందస మండలంలో సవర మధ్య, కరాపల్లి, వనస్య, బెల్లుపటియా, సిరిపురంగ్రామాల్లో రైతుసేవలో రెవెన్యూ శాఖ సదస్సులు శుక్రవారం నిర్వహించనున్నట్లు తహసీల్దార్ పీవీశ్యామసుందరరావు తెలిపారు. రైతులు తమ సమస్యలు పరిష్కరించుకోవడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

రోడ్ల మరమ్మతులు చేయండి

మందస: గిరిజన ప్రాంతాల్లో గోతులమయమైన తారురోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని గిరిజనసంఘ మండలకార్యదర్శి సవర హరికృష్ణ, సవర సుధాకర్, నాయకులు సవర చిరంజీవి ఒక ప్రకటనలో కోరారు. గౌడుగురండి, చినకోస్టా, చినబరంపురం, బుడంబో, చీపి, బందికొరొ, గంద్రుగాం, పట్టులోగాం తారురోడ్లు పూర్తిగా పాడయ్యాయని తెలిపారు. ఏళ్ల తరబడి మరమ్మతులు లేకపోవడం వల్ల రోడ్లు పాడయ్యాయని పేర్కొన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

పెంటిభద్ర(పలాస):మున్సిపాల్టీలోని రెండోవార్డు పెంటిభద్రలో రూ.రెండు లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు కౌన్సిలర్లు కోత అరుణ కుమారి, బతకల బాలమ్మ, బల్ల రేవతి గురువారం శంకుస్థాపన చేశారు. నాణ్యతతో రోడ్డును త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకుడు బతకల పులిరాజు, బల్ల శ్రీను పాల్గొన్నారు.



రోడ్డు పనులకు శంకుస్తానప చేస్తున్న కోత అరుణకుమారి



పింఛన్ పంపిణీచేస్తున్న జగన్మోహనరావు

పకడ్బందీగా పింఛన్ల పంపిణీ

మున్సిపల్ కమిషనర్ జగన్మోహనరావు

పలాస:పగడ్బందీగా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని మున్సిపల్ కమిషనర్ పి.జగన్మోహనరావు తెలిపారు. గురువారం ఆయన వివిధ వార్డుల్లో పింఛన్ల పంపిణీ పరిశీలించారు. ఐదో తేదీలోగా అర్హులైన వారందరికి పింఛన్లు అందించాలని సిబ్బందికి సూచించారు. బయోమెట్రిక్ పడని పింఛన్ లబ్ధిదారులకు నేరుగా అందించారు.

నేడు ఫ్రెషర్స్ డే

పద్మనాభపురం(పలాస):మున్సిపాల్టీ పరిధిలో గల పద్మనాభపురం వద్ద ఉన్న ప్రజ్ఞ కాలేజ్ ఆఫ్ సైన్స్, ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం ఉదయం ఫ్రెషర్స్‌డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సీనియర్ సైన్స్, ఆర్ట్స్ విద్యార్థులు ఒక ప్రకటనలో తెలిపారు. కాగా జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో శనివారం ఫ్రెషర్స్‌డే నిర్వహిస్తున్నట్లు సీనియర్ ఇంటర్ విద్యార్థులు ఒక ప్రకటనలో తెలిపారు.

రెవెన్యూ సదస్సులను వినియోగించుకోండి



నగరంపల్లిలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్న అధికారులు

నగరంపల్లి(వజ్రపుకొత్తూరు):రైతుల సమస్యలు పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలని తహసీల్దార్ రమణయ్య కోరారు. గురువారం మహాదేవపురం, బట్లుపాడు, నగరంపల్లి, పెదబాడం గ్రామాల్లో సదస్సులు జరిగాయి. ఖరీఫ్‌లో రుణాలు పొందేందుకు తప్పనిసరిగా అడంగల్ కలిగి అవసరం కావడంతో అందించేందుకు చొరవ చూపాలని రైతులు కోరారు. నగరంపల్లిలో సర్పంచ్ డి.విజయలక్ష్మి, నీటి సంఘం ఉపాధ్యక్షులు డీవీ చౌదరి, డీటీ అప్పలస్వామి, పెదబాడంలో టీడీపీ నాయకులు కొర్రాయి గోపి పాల్గొన్నారు.

సూదికొండలో దాహంకేకలు



నీరు తీసుకువస్తున్న మహిళ

సూదికొండకాలనీ(పలాస):సూదికొండలో దాహంకేకలు మిన్నంటుతున్నాయి. కొద్దిరోజులుగా వర్షాలు కురుస్తున్నా ఇక్కడ మాత్రం నీటి కష్టాలు తీరడం లేదని పలువురు వాపోతున్నారు. కొండ పైభాగంలో ఉన్న ప్రజలతోపాటు కొండ వెనుక ఉన్న వారికి నీటికష్టాలు తప్పడంలేదు.రెండేళ్ల కిందట పైలట్ వాటర్‌స్కీమ్ మంజూరుచేసినా నిర్మాణానికి నోచుకోలేదు. కాలనీలో వెయ్యి మంది జనాభాకు కేవలం ఒకే మినీ నీటి పథకం నిర్మించారు. మరో రెండు పథకాలు మంజూరు చేస్తేనే తప్పా నీటి కష్టాలు తీరవని పలువురు వాపోతున్నారు. చీకటిపడిన తర్వాత కొండ ప్రాంతంలో నీటిని తీసుకువస్తున్న సమయంలో విషసర్పాల బారినపడుతున్నామని చెబుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి సూదికొండ కాలనీకి శాశ్వత పథకాన్ని మంజూరు చేసి నీటికష్టాలు గట్టెక్కించాలని పలువురు కోరుతున్నారు.

సినిమాలు

పలాస- కాశీబుగ్గ

హరిశంకర్--ఫిదా

రవిశంకర్-నక్షత్రం

భాస్కరరామ-వాసుకి

శ్రీవెంకటేశ్వర-దర్శకుడు

అన్నపూర్ణ-గౌతమ్‌నంద

మందస

మహేంద్ర....గౌతమ్‌నంద

భూముల కంప్యూటరీకరణకు చర్యలు

- పాస్‌పుస్తకాల పంపిణీ చేస్తాం
- జాయింట్ కలెక్టర్ చక్రధరబాబు



రైతుకు పాస్‌పుస్తకం అందజేస్తున్న జేసీ చక్రధరబాబు, ఆర్డీవో వెంకటేశ్వరరావు

పలాస: జిల్లావ్యాప్తంగా నాలుగు నెలల్లో రైతుల భూములన్నీ కంప్యూటరీకరణ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ చక్రధరబాబు తెలిపారు. గురువారం పలాస మండలంలోని గోపాలపురంలో రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో ప్రథమంగా శ్రీకాకుళం జిల్లాలో రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో తొలుత 74 గ్రామాలను ఎంపికచేసి నాలుగునెలల పాటు ముందస్తు సర్వే చేసిన అనంతరం శతశాతం ఆయా గ్రామాల్లో కంప్యూటర్ పాస్‌పుస్తకాలు అందించినట్లు చెప్పారు. దశలవారీగా జిల్లాలో ఉన్న 1863 గ్రామాల్లో కూడా ఈ ప్రక్రియ కొనసాగిస్తామని తెలిపారు. ప్రతీ వారం రెవెన్యూఅధికారులతో సమీక్షించి, ముఖ్యమంత్రి కార్యాలయానికి నివేదిక పంపించామని, రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని అభినందించిందని చెప్పారు.రైతులకు పూర్తి స్థాయి భరోసా ఇవ్వడమే కాకుండా వారికి ఎటువంటి ఇబ్బందిలేకుండా బ్యాంకుల్లో రుణాలతో పాటు అమ్మకానికి వీలుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డిజిటైలేజేషన్ చేశామని తెలిపారు.దీంతో రైతులు రెవెన్యూ అధికారుల చుట్టూ తిరగకుండా తక్కువ సమయంలోనే భూములు అమ్మడంతోపాటు రుణాలు పొందవచ్చని చెప్పారు.గోపాలపురం గ్రామంలో శతశాతం భూములు కంప్యూటరీకరించిన కంప్యూటర్ పాస్‌పుస్తకాలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు, డీఆర్వో సత్యనారాయణ, తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి, డీటీ బి.పాపారావు, ఆర్ఐలు వి.గిరిరాజు, శ్రావణ్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ



నువ్వలరేవులో సరుకులు పంపిణీ చేస్తున్న శివాజీ

నువ్వలరేవు(వజ్రపుకొత్తూరు): గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, అందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. మండలంలోని రాజాంలో రూ.18లక్షల అభివృద్ధి పనులకు గురువారం శంకుస్థాపన చేయడంతోపాటు నువ్వలరేవులో మంజూరైన మూడు రేషన్ డిపోలు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజాం, నువ్వలరేవుల్లో జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని గ్రామాలకు పక్కా రోడ్లు నిర్మిస్తున్నామని తెలిపారు. నువ్వలరేవులో తుపాన్ రక్షిత భవన సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న భవనాన్ని తొలగించి కొత్త భవనం నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తామన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ రమణయ్య, ఎంపీడీవో తిరుమలరావు, నాయకులు సూరాడ మోహనరావు, బత్తిన మోహనరావు, గోవిందు పాపారావు, కొర్రాయి గోపి, కోనేరు ఆదినారాయణ, పద్మావతి, అర్రి సరస్వతి, బెహరా ధర్మారావు, ఆనంద్ పాల్గొన్నారు.

పరిశోధనతోనే కిడ్నీ వ్యాధికి పరిష్కారం

పూండి:నిరంతర పరిశోధనతోనే కిడ్నీ వ్యాధికి శాశ్వతపరిష్కారం దొరుకుతుందని ఎమ్మెల్యే గౌతు శివాజీ తెలిపారు. గురువారం గోవిందపురంపీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం చైర్మన్ పుచ్చ ఈశ్వరరావు ఆధ్వర్యంలో జరిగింది. కాగా 24గంటలు పనిచేసే 30 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దాలని శివాజీని చైర్మన్ కోరారు.పీహెచ్‌సీ అభివృద్ధికిఅన్ని విధాలా కృషిచేస్తామని, గ్లో సంస్థ ద్వారా పీహెచ్‌సీకి శాశ్వత నీటి సదుపాయం కల్పిస్తామని ఎమ్మెల్యే హామీఇచ్చారు. సమావేశంలో ఎంపీపీ జి.వసంతరావు, ఎంపీడీవో తిరుమలరావు, బత్తిని మోహనరావు, నర్తులక్ష్మీనారాయణ, గోవిందుపాపారావు, మండల విప్ కర్ని డిల్లేశ్వరి, ఇరోతు హేమంతరాజు, మండల కోఆప్షన్ సభ్యుడు నెయ్యిల సూర్యనారాయణ, అంబటి రామకృష్ణ, సైని ధర్మ, ఏఎంసీ డైరక్టర్ పుచ్చ శోభారాణి, కొర్రాయి గోపి, సర్పంచ్ పాలిన శ్రావణి, మాజీ చైర్మన్ పాలిన శ్రీను, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ లీల, అట్టాడ రఘు, కృష్ణారావు, తహసీల్దార్ రమణయ్య, వైద్యాధికారులు సంపతిరావు, మరడ ప్రసాదొడ్డి పాల్గొన్నారు.

వ్యాక్సిన్‌తో వ్యాధులను తరిమికొడదాం

శ్రీకాకుళం సిటీ: చిన్నారుల ఆరోగ్యానికి భంగం కలిగించే మీజిల్స్, రుబెల్లా వ్యాధులను ఒకే వ్యాక్సిన్‌తో తరిమికొడదామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి సనపల తిరుపతిరావు పిలుపునిచ్చారు. తట్టు, రుబెల్లాపై గీతాశ్రీకాంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఠాగూర్ పబ్లిక్‌స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన సదస్సు ఏర్పాటుచేశారు.ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, ప్రతి బిడ్డకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసేలా సహకరించాలన్నారు. ప్రారంభించిన మొదటిరోజునే 80వేలమంది పిల్లలకు జిల్లావ్యాప్తంగా వ్యాక్సిన్ వేయడం ప్రజాచైతన్యానికి నిదర్శనమన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి బగాది జగన్నాధరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 8వ తేదీలోగా ఎంఆర్ వ్యాక్సిన్‌లు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చిన్నారులకు వేస్తామన్నారు. పాఠశాలలకు నిర్దేశించిన తేదీల్లో పిల్లలకు టీకాలు వేసేలా తల్లిదండ్రులు చొరవచూపాలన్నారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులు ఎంఆర్ వ్యాక్సిన్‌పై లేవనెత్తిన సందేహాలను డీఎంహెచ్‌వో నివృత్తి చేశారు. ఈ సదస్సులో ఫౌండేషన్ అధ్యక్షురాలు యార్లగడ్డ గీతాశ్రీకాంత్ , రోటరీ సెంట్రల్ అధ్య క్షుడు నటుకుల మోహన్, పాఠశాల ప్రిన్సిపాల్ బెహరా శ్రీదేవి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు సత్యనారాయణ, శ్రీధర్, జగన్నాధరావు పాల్గొన్నారు.

మెగా జాబ్‌మేళాలో 120 మంది ఎంపిక

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళంనగరంలోని శివానీ డిగ్రీ కళాశాలలో గురువారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్‌లైన్ సంస్థ అమెజాన్‌లో ఉద్యోగాలకు ఆ కంపెనీ సీనియర్ మేనేజర్లు కులదీప్, వీరభద్రరావు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి సాయం త్రం ఐదు గంటలవరకు పరీక్షలు జరిగాయి. 284 మంది హాజరు కాగా.. 120మంది ఎంపికయ్యారు. వీరిని నిర్వాహకులు అభినందిస్తూ అభ్యర్థులకు కొద్దిరోజుల్లో ఫోన్‌ద్వారా ఉద్యోగంలో చేరేందుకు పిలుపువస్తుందని చెప్పారు. హైదరాబాద్‌లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుం దని... రూ.10 వేల నుంచి రూ.13 వేలు వరకూ వేతనం ఉంటుందని ప్రిన్సిపాల్ జి.అప్పలనాయుడు తెలిపారు.

మున్సిపల్ ఉపాధ్యాయులపై వివక్ష తగదు

శ్రీకాకుళం సిటీ: జిల్లాలోని మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య డిమాండ్ చేసింది. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాల యం వద్ద ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యద ర్శి చౌదరి రవీంద్ర ఈ ధర్నా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్‌లు రెండూ కొనసాగించాలని...పాఠశాలలు తెరిచి 40రోజులు అయినా తెలుగు మీడియం పా ఠ్య పుస్తకాలు సరఫరా చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు.ధర్నాలో ఏపీటీఎఫ్ నాయకులు కె.గోవిందరావు, ఎస్.శంకరరావు, యూటీఎఫ్ నాయకులు మెండ చంద్రశేఖర్, సూర్యప్రకాష్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు కె.రాంగోపాల్, పన్నీర్ రాజు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయులకు సన్మానం

పర్లాకిమిడి:స్థానిక డైట్ కళాశాలలో ఉపాధ్యాయులుగా పని చేసిన ప్రదీప్‌కుమార్‌జెన్నా,దేవరాజ్ మహరణలు బదిలీపై వెళ్లడంతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ముర్ము, ప్రశాంతినాయక్, సుకాంతిసురేష్ పాల్గొన్నారు.

ఆత్మరక్షణ విద్య అవసరం

పర్లాకిమిడి:ప్రస్తుత సమాజంలో ఆత్మరక్షణ విద్య అందరికీ అవసరమని డీఈవో సంజయ్‌సింగ్ తెలిపారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు ఆత్మరక్షణ విద్యపై శిక్షణనిచ్చే కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా సర్వశిక్ష అభియాన్ అధికారిపాడి ఆనంచరణ్‌పాడి, హెచ్‌ఎం రాజేష్‌స్వాయ్ పాల్గొన్నారు.

వరద జిల్లాలకు ఆర్థికసాయం

ఒడిశా

తొలి విడతగా రూ.6.9 కోట్లు విడుదల

పర్లాకిమిడి:రాష్ట్రంలో ఇటీవల వరదముంపునకు గురైన కొరాపుట్, మల్కనగిరి, కలాహండి,రాయగడ, నవరంగపూర్ జిల్లాలకు ప్రభుత్వం తొలి విడత సాయంగా రూ.6.9 కోట్లు ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ జిల్లాలో రూ.300 కోట్ల వరద నష్టం జరిగి ఉంటుందని ప్రాథమిక అంచనావేశారు. బ్యాంకు ఖాతాల ఆధారంగా బాధితులకు ఆర్థికసాయం అందించాలని సీఎం నవీన్ ఆదేశించారు. సాయం పొందిన బాధితుల వివరాలను ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని తెలిపారు. 4,495 ఇళ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. పాక్షికంగా నష్టపోయిన వారికి రూ.3,500, పూర్తిగా దెబ్బతిన్న ఇళ్లకు 5,500, పశువుల శాలలకు రూ.2100 అందజేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించంది.

గిరిజన సమితులకు నిధుల మంజూరు

పర్లాకిమిడి: గజపతి జిల్లాని ఐదు గిరిజన సమితులకుగాను ఒక్కో సమితికి రూ.కోటీ50 లక్షలు సీఎం నవీన్ మంజూరుచేశారు.దీంతో సీఎంను గురువారం జిల్లాలోని గిరిజనులు సంప్రదాయ నృత్యాలు, డప్పువాయిద్యాలతో అభినందించారు. ఎస్సీ,ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి రమేష్‌మజ్జి, ప్రదీప్‌పాణిగ్రాహి సమక్షంలో సీఎం నవీన్‌ను కలిశారు.కార్యక్రమంలో మోహన ఎమ్మెల్యే బాసంతిమల్లిక్, పర్లాకిమిడి మాజీ ఎమ్మెల్యే నారాయణరావు,బీజేడీ జిల్లా అధ్యక్షుడు ప్రదీప్‌నాయక్, పిన్నింటి కృష్ణ, జమేదారిపట్నయక్, బబులాపట్నాయక్ పాల్గొన్నారు.



సీఎంతో మాట్లాడుతున్న గిరిజనులు

సేవకు అంకితంకావాలి

పర్లాకిమిడి:స్కౌట్ అండ్ గైడ్ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ప్రజాసేవకు అంకితంకావాలని జిల్లా అదనపు శిక్షణా అధికారి మనోరంజన్‌దొలాయ్ అన్నారు.స్థానిక మహేంద్రగిరి హైస్కూల్‌లో స్కౌట్ అండ్ గైడ్ ప్రదర్శన శుక్రవారం ముగిసింది. జిల్లా స్కౌట్ కమిషనర్ ప్రఫుల్‌కుమార్‌మహంతి, ఎస్.మణిమాల, సురేంద్రపాత్రో, సంజయ్ పాత్రో పాల్గొన్నారు.

పొదుపుపై అవగాహన



ర్యాలీచేస్తున్న ఎల్ఐసీ ఏజెంట్లు

పర్లాకిమిడి: పర్లాకిమిడిలో జీవిత బీమా సిబ్బంది(ఎల్ ఐసీ), ఏజెంట్లు పొదుపు ఆవశ్యకతపై అవగాహన కల్పిస్తూ గురువారం ర్యాలీ నిర్వహించారు. బీమా సంస్థ డైమండ్ జూబ్లీ పురస్కరిం చుకొని పట్టణంలో ర్యాలీ జరిపారు.

మార్కెట్‌కు శ్రావణ శుక్రవారం శోభ

పర్లాకిమిడి:పర్లాకిమిడి మార్కెట్‌లో గురువారం శ్రావణశుక్రవారం సందడి కనిపించంది. మార్కెట్‌లో గులాబీ, బంతి, విరజాజి పూల ధరలకు గిరాకీ పెరగడంతో వ్యాపారులు ధర పెంచి విక్రయించారు. పర్లాకిమిడిలో చుట్టు పక్కల నివసిస్తున్న తెలుగు మహిళలు వస్త్రాలు, ఆభరణాలు, నగల కొనుగోలుకు రావడంతో రద్దీ నెలకొంది.





వంశధార నిర్వాసితులకు న్యాయంచేయండి

● 2013 ప్యాకేజీ వర్తింపజేయండి

● సమస్యలు పరిష్కరించకుండా బెదిరింపులు తగవు ● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు



మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు

శ్రీకాకుళం సిటీ: వంశధార నిర్వాసితులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు డిమాండ్‌చేశారు. నిర్వాసితుల సమస్యలను పరిష్కరించకుండా వారిని బెదిరించి భయపెట్టి ఖాళీ చేయించి రిజర్వాయర్‌లో నీటిని నింపేందుకు సిద్ధపడే ప్రయత్నాలను విడనాడాలని కోరారు. శ్రీకాకుళంలోని ఇందిరానగర్ కాలనీలోగల సీపీఎం కార్యాలయంలో గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ వంశధార నిర్వాసిత గ్రామాల్లో భయానిక వాతావరణం సృష్టించి ప్యాకేజీలు ఎగ్గొట్టాలని ప్రభుత్వం చూస్తోందని ఆరోపించారు. రైతులు, నిర్వాసితులతో మాట్లాడేందుకు ఆయా గ్రామాల్లో పర్యటిస్తుండగా సీపీఎం నాయకులు సింహాచలం, నారాయణరావులను పోలీసులు అదుపులోకి తీసుకోవడాన్ని తప్పుపట్టారు. నిర్వాసితులకు 2013 ప్యాకేజీ వర్తింపజేయాలని కోరారు. ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని నిర్వాసితులు కోరుతున్నారని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కాంట్రాక్టర్లకు రేట్లు పెంచిన ప్రభుత్వం నిర్వాసితుల విషయంలో పెరిగిన ధరలకు అనుసరించి ప్యాకేజీ ఇవ్వకుండా ఎందుకు నిరాకరిస్తున్నారని ప్రశ్నించారు. జిల్లా మంత్రులు, ముఖ్యమంత్రి ఇస్తామన్న ప్యాకేజీ నిర్వాసితులకు తక్షణమే అందజేయాలని కోరారు. ఇళ్లకు రూ.ఐదులక్షలు, పెండింగ్ యూత్ ప్యాకేజీలు, ఎకరాకు రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నిర్వాసితుల సమస్యలుపునః పరిశీలించి వారికి న్యాయం చేయాలని కోరారు. నిర్వాసితులను అణిచివేసే చర్యలను విడనాడాలని, దౌర్జన్యకాండకు స్వస్తి పలకాలని డిమాండ్‌చేశారు.నిర్వాసితులతో సంప్రదింపులు చేసి న్యాయంచేయాలని కోరారు. అలాకాదని బలవంతంగా వారిని ఖాళీ చేయించాలని చూస్తే ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీసభ్యుడు చౌదరి తేజేశ్వరరావు, జిల్లా కార్యదర్శి బవిరి కృష్ణమూర్తి పాల్గొన్నారు.







హిజ్రాలకు ఉపాధి శిక్షణ

డేఅండ్‌నైట్‌జంక్షన్: జిల్లాలోని హిజ్రాలకు స్వచ్ఛంద సేవా సంస్థల ద్వారా ఉపాధి శిక్షణ ఇవ్వనున్నట్లు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సంయుక్తసంచాలకుడు టి.మల్లికార్జునస్వామి తెలిపారు. శిక్షణకు ఎంపికైన హిజ్రాలకు ఉచిత భోజన, వసతి సౌకర్యం స్వచ్ఛంద సేవా సంస్థలు కల్పించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణకు సంబంధించిన ఖర్చులు కేంద్ర సాంఘిక న్యాయం, సాధికారిత మంత్రత్వశాఖ అందిస్తుందని తెలిపారు.

వంశధార భూసేకరణ ఎస్‌డీసీగా పద్మావతి

శ్రీకాకుళం సిటీ:వంశధార (బీఆర్‌ఆర్) ప్రాజెక్ట్ భూసేకరణ ప్రత్యేక ఉపకలెక్టర్ (ఎస్‌డీసీ)గా బి.పద్మావతిని ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం పోస్టింగ్‌కోసం ఎదురుచూస్తున్న ఆమెకు ఈ బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు జీవో 1718ని సాధారణ పరిపాలనాశాఖ గురువారం విడుదలచేసింది. ఈ పోస్టులో పద్మావతి ఏడాదిపాటు డిప్యుటేషన్ ప్రాతిపదికన కొనసాగనున్నారు.

డ్వామా ఏపీడీగా వాసుదేవరావు

శ్రీకాకుళం సిటీ: డ్వామా సహాయ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పి.వాసుదేవరావు నియమితులయ్యారు. ప్రభుత్వం ఆయన్ను ఏడాదిపాటు డుమా ఏపీడీగా డిప్యుటేషన్ ప్రాతిపదికన కొనసాగాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు జీవో 517ను పంచాయతీరాజ్‌శాఖ విడుదలచేసింది. ప్రస్తుతం వాసుదేవరావు జలుమూరు మండలపరిషత్ అభివృద్ధి అధికారిగా కొనసాగుతున్నారు.

మూడేళ్లలో కిడ్నీ పరిశోధన కేంద్రం

● వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు

శ్రీకాకుళం సిటీ: రాష్ట్ర క్యాబినెట్ సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం టీడీపీ జిల్లా అధ్యక్షులతో ప్రత్యేకంగా వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కత్తెరవీధిలోని పార్టీ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఉద్దానంలో కిడ్నీ వ్యాధి సమస్య ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని, దీనిపై సంపూర్ణ పరిశోధన చేయాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. ఏడాదికి రూ.5 కోట్లు చొప్పున కేటాయించి మూడేళ్లలో రూ.15 కోట్లతో కిడ్నీ వ్యాధి పరిశోధన కేంద్రాన్ని స్థాపిస్తామని సీఎం స్పష్టం చేశారు. టీడీపీ గ్రామ, మండల అనుబంధ కమిటీలను తొందరగా పూర్తి చేయాలన్నారు. ప్రతి నెలా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. సెప్టెంబరు ఒకటో తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్టు చంద్రబాబు ప్రకటించారు. ఎమ్మెల్యేలు, నాయకులు, కార్యకర్తలు తప్పని సరిగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా పరిస్థితులను శిరీష ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు.



పాల్గొన్న గౌతు శిరీష

రేపు ఎచ్చెర్ల శివానీలో మెగా జాబ్‌మేళా

● 24 కంపెనీల్లో ఉద్యోగాలు పొందే అవకాశం

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం సమీపంలోని చిలకపాలెం శివానీ కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీఎస్ఎస్‌డీసీ) సంయుక్త ఆధ్వర్యంలో 24 జాతీయస్థాయి కంపెనీల్లో ఉద్యోగం పొందేందుకు మెగాజాబ్ మేళా నిర్వహిస్తున్నారు. ఈ జాబ్‌మేళాలో పాల్గొనేందుకు పదోతరగతి, ఇంటర్‌పాస్/ ఫెయిల్, ఏదైనా డిగ్రీ, ఫార్మసీ, పీజీ, ఎంబీఏ, ఎంసీఎ, బీటెక్, ఎంటెక్ పూర్తిచేసిన యువతీయువకులు అర్హులు. ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనేందుకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి అని సెట్‌శ్రీ ముఖ్యకార్యనిర్వహణాధికారి బీవీ ప్రసాదరావు తెలిపారు. గురువారం ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేయాలన్న దానిపై వివరాలు వెల్లడించారు... రిజిస్ట్రేషన్ కోసం **హెచ్‌టీటీపీ://జాబ్‌స్కిల్స్.ఏపీఎస్ఎస్‌డీసీ.ఇన్** వెబ్‌సైట్‌లో లేటేస్ట్ జాబ్‌ఫెయిర్స్ ఆప్షన్‌లో శ్రీకాకుళం జాబ్‌మేళా 05-08-2017 పైన క్లిక్‌చేసి.... అప్లై ఆప్షన్‌ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. దీనిలో రిజిస్ట్రేషన్ అయిన తరువాత యూజర్‌నేమ్, పాస్‌వర్డ్‌తో లాగిన్ అయి... శ్రీకాకుళం జాబ్‌మేళా -05-08-2017 పైన క్లిక్‌చేసి అప్లై ఆప్షన్‌ద్వారా కంపెనీని ఎంపికచేసుకోవాలి. తరువాత డౌన్‌లోడ్ అడ్మిట్ కార్డుపైన క్లిక్‌చేస్తే ఒక గుర్తింపు పత్రం వస్తుంది. ఆ గుర్తింపు పత్రంతోనే మెగాజాబ్‌మేళాకు రావాల్సి ఉంటుంది. అలాగే ఇంతకు ముందు జాబ్‌మేళాకు రిజిస్టర్ చేసుకున్నవారు తమ మునుపటి యూజర్ నేమ్, పాస్‌వర్డ్‌తో లాగిన్‌అయి కంపెనీని ఎంపిక చేసుకొని అడ్మిట్ కార్డుతో మెగాజాబ్ మేళాకు రావాల్సి ఉంటుంది.అర్హత కలిగిన యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ మెగాజా బ్‌మేళాలో పాల్గొనాలని కోరారు. జాతీయస్థాయి కంపెనీల్లో ఉద్యోగం కైవసం చేసుకోవాలని సీఈవో సూచించారు. వివరాలకు 9959007609, 7780167645, 7095731303లను సంప్రదించాలని సూచించారు. నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్టు సెట్‌శ్రీ సీఈవో చెప్పారు.

ఉద్దానం నీటి పరిశోధనకు

'ఆదిత్య'కు అవకాశం

● రూ.35 లక్షలు మంజూరు చేసిన న్యూఢిల్లీ సంస్థ

కె.కొత్తూరు(టెక్కలి): ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలకు అరుదైన ప్రాజెక్టు దక్కింది. విద్యార్థుల ప్రాజెక్టులో భాగంగా ఉద్దానంలో కిడ్నీ వ్యాధికి నీటి కాలుష్యం ఎంత కారణం అనే అంశాన్ని పరిశీలించనున్నారు. దీనికోసం న్యూఢిల్లీకి చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ 'ఎర్లీ కెరియర్ రీసెర్చ్ అవార్డు' కింద రూ.35లక్షలు మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు వివరాలను గురువారం కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వీవీ నాగేశ్వరరావు విలేఖరుల సమావేశంలో వివరించారు. ఇంత పెద్ద ప్రాజెక్టు తమ కళాశాలకు రావడం గొప్ప విషయమన్నారు. ఈఈఈ, సివిల్ బ్రాంచ్‌ల విద్యార్థులు కలిసి నీటి కాలుష్యంపై పరిశోధన చేసేందుకు చక్కటి అవకాశం దొరికిందన్నారు. 1990 నుంచి ఉద్దానం ప్రజలు కిడ్నీ వ్యా.దితో బాధపడుతున్నారని ఆయన చెప్పారు. దీనిపై అనేక పరిశోధనలు చేసిన వైద్య, సాంకేతిక మేధావి బృందాలు వాతావరణం, నీటి కాలుష్యంతో పాటు జన్యుపరమన కారణాలతో ఈ వ్యాధి సంభవిస్తున్నట్లు గుర్తించినట్టు తెలిపారు. దీంతో నీటి కాలుష్యం కిడ్నీ వ్యాధికి ఎంతవరకు కారణమన్న అంశంపై లోతుగా పరిశోధన చేసేందుకు ఆదిత్య ఇంజి నీరింగ్ కళాశాలకు అవకాశం వచ్చిందన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా కవిటి, కంచిలి, సోంపేట, మందస, వజ్రపుకొత్తూరు మండలాల్లో నీటి కాలుష్యంపై మరింత లోతుగా సెన్సార్ల ద్వారా అధ్యయనం చేస్తామన్నారు. కార్యక్రమంలో కోశాధికారి టంకాల నాగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కేబీ మధుసాహు, డీన్ ప్లానింగ్ అండ్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ డి.విష్ణుమూర్తి, ప్రాజెక్టు ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్ ప్రొఫెసర్ కె.కిరణ్‌కుమార్, డీన్ ఆర్‌అండ్‌డీ డాక్టర్ ఎన్.హరిబాబు, డీన్ అకడమిక్ ఏఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కళాశాల డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు

25th WEEK మన ఆరోగ్యం...మన డాక్టర్ (ఆరోగ్యమే మహాభాగ్యం)

25 వారాలు దిగ్విజయంగా పూర్తి చేసినందుకు ఇందులో పాల్గొన్న డాక్టర్లకు,ఆదరించిన పాఠకులకు కృతజ్ఞతలు... ADVT. SPECIAL

25వారాలుగా మన 'ఆరోగ్యం...మన డాక్టర్' శీర్షికన 'ఆంధ్రజ్యోతి' ద్వారా అమూల్యమైన సలహాలు, సూచనలు అందిస్తున్న వైద్య నిపుణులకు ప్రత్యేక ధన్యవాదాలు. ఆదరిస్తున్న పాఠకులు, ప్రకటనలకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాం.

కార్నియాపై అప్రమత్తం

● చూపు మందగిస్తే వెంటనే వైద్యులను సంప్రదించండి
● సమస్య వచ్చిన 15 రోజుల్లో చికిత్స అవసరం
● నేత్రవైద్య నిపుణురాలు మంచు శ్రీకాంతి

(శ్రీకాకుళం సిటీ)

కంటిలోని ముఖ్యభాగం కార్నియా (నల్లగుడ్డు)పై అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ నేత్రవైద్యనిపుణురాలు, కార్నియా స్పెషలిస్ట్ మంచు శ్రీకాంతి సూచించారు. ఆమె గురువారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. కార్నియా వాస్తవానికి బయటకు నల్లగా కనిపిస్తుందని, కానీ దానిరంగు పారదర్శకంగా ఉంటుందని వివరించారు. కంటిమీద పడే కిరణాలు లోపలికి పోవాలంటే పొర పారదర్శకంగా ఉండాలని, లేదంటే చూపు మందగిస్తుందని చెప్పారు. కొన్ని సందర్భాల్లో పారదర్శకత తగ్గుతుందన్నారు. పుట్టుకతోనే నల్లగుడ్డు మీద మచ్చలు, జన్యుపరంగా కొంతవయసు వచ్చిన తరువాత కంటి సమస్యలు తలెత్తుతాయన్నారు. పనులు చేస్తున్నప్పుడు ఏదైనా కంటికి తగిలిన, గ్రానైట్ కంపెనీలు, రసాయనాల పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు కంటికి రక్షణగా అద్దాలు పెట్టుకోకపోయినా కార్నియా సమస్యలు రావచ్చునని ఆమె చెప్పారు. బాణసంచా కాల్చేటప్పుడు, బ్యాక్టీరియా, ఫంగల్, వైరల్ ఇన్‌ఫెక్షన్‌ల వల్ల కూడా నల్లగుడ్డు దెబ్బతింటుందన్నారు. అలాగే కంటి ఆపరేషన్లు విఫలమైనప్పుడు, పసరమందులు వేసుకోవడంతో వచ్చే సైడ్‌ఎఫెక్ట్స్ కారణంగా కార్నియా దెబ్బతినే అవకాశం ఉందని ఆమె పేర్కొన్నారు. విద్యార్థులు వాడే కాంటాక్ట్‌లెన్స్ సరిగా నిర్వహించకపోతే ఇన్‌ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉందన్నారు. కార్నియా సమస్యలపై సకాలంలో, సరైన చికిత్స తీసుకోవాలని ఆమె సూచించారు. సమస్య వచ్చిన 15 రోజుల వరకు చికిత్స తీసుకోకపోతే ఆపరేషన్ చేయాల్సి ఉంటుందని, మందులతో నయంకాదని చెప్పారు. కార్నియా మార్పిడి తప్పనిసరి అన్నారు. దీనికోసం నేత్రసేకరణ కేంద్రాలను సంప్రదించాల్సి ఉంటుందన్నారు. ప్రతివ్యక్తీ నేత్రదానం చేయాలని, చనిపోయిన తరువాత కాలిబూడిదయ్యే బదులు ఇద్దరు వ్యక్తులకు చూపుని ప్రసాదించాలని వైద్యురాలు శ్రీకాంతి తెలిపారు.



డాక్టర్ శ్రీకాంతి

తల్లిదండ్రుల ఆశయాలకు వారధిగా నిలవండి



సదస్సులో మాట్లాడుతున్న జిల్లా జడ్జి నిర్మలాగీతాంబ

- విద్యార్థులకు జిల్లా జడ్జి నిర్మలాగీతాంబ సూచన
- యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్, రోడ్డు సేఫ్టీపై అవగాహన

కె.కొత్తూరు(టెక్కలి) : తల్లిదండ్రుల ఆశయాలకు వారధిగా నిలవాలని జిల్లా జడ్జి వీబీ నిర్మలాగీతాంబ విద్యార్థులకు సూచించారు. గురువారం కె.కొత్తూరు దరి ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్, రోడ్డు సేఫ్టీ అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుస్తకాల్లో పాఠ్యాంశాల కంటే జీవిత పాఠం చాలా గొప్పదన్నారు. ఇంజినీరింగ్‌తో జీవితంలో గెలిచేసినట్లు కాదని తెలిపారు. ర్యాగింగ్ వంటి దురాచారాలకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే జైలుశిక్ష, జరిమానా విధిస్తారన్నారు. దీనివల్ల విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ నాశనమవుతుందని తెలిపారు. డ్రగ్స్ వినియోగించడం ద్వారా నిండు జీవితాలు బలైపోతాయని వివరించారు. పిల్లల కోరిక మేరకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వడం సరికాదన్నారు. నడపడంలో తేడావస్తే.. ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సెల్ఫీల కోసం ఎవరూ డ్రైవ్ చేయవద్దని సూచించారు. ఏ ప్రమాదం కూడా చెప్పి రాదని తెలిపారు. అనుకోకుండా ఏదైనా జరిగితే.. విలువైన భవిష్యత్ నాశనమవుతుందని చెప్పారు. లైఫ్‌స్టైల్ మారాలన్నా, జాబ్ సెక్యూర్ కావాలన్నా కొన్ని విషజాడ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. అప్పుడే అనుకున్న లక్ష్యాలకు చేరువవుతారని తెలిపారు. అంతకుముందు యాంటీ ర్యాగింగ్, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాలపై బి.రామారావు విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సదస్సులో కళాశాల కోశాధికారి టంకాల నాగరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ కేబీ మధుసాహు, డీన్ ప్లానింగ్ ప్రొఫెసర్ విష్ణుమూర్తి, కన్వీనర్ ధర్మాజీ, మహిళా మార్గదర్శి ప్రతినిధి శ్రీనివాస్, సీఐ కె.భవానీప్రసాద్, ఎస్ఐలు జి.రాజేష్, జి.నారాయణస్వామి, హెచ్‌వోడీలు పాల్గొన్నారు.


హాజరైన కళాశాల విద్యార్థినులు

వ్యసనాలకు దూరంగా ఉండాలి



విద్యార్థులు ర్యాగింగ్, డ్రగ్స్ వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలి. ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలి. కాలేజీ దశ సజావుగా పూర్తిచేసి తల్లిదండ్రుల ఆశయానికి ప్రతిరూపంగా ఎదగాలి.

- సీహెచ్ వివేకానంద, కాశీబుగ్గ డీఎస్పీ

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించొచ్చు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరం. మితిమీరిన వేగంతో వాహనాలు నడిపి ప్రమాదాలు కొని తెచ్చుకోవద్దు. మద్యం తాగి వాహనం నడిపినా, హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపినా తప్పే.

- ఏవీ వెంకటరమణ, ఎంవీఐ, టెక్కలి

కెమెరాలతో పర్యవేక్షణ



కళాశాలలోని అన్ని ప్రాంగణాల్లో 200కు పైగా సీసీ కెమెరాలు అమర్చాం. బస్టాప్‌లు, పలు కూడళ్లలో యాంటీ ర్యాగింగ్ బృందాల ద్వారా పర్యవేక్షణ చేస్తున్నాం. ఇప్పటికే కళాశాలలో అన్ని అంశాలకు సంబంధించి 20కు పైగా కమిటీలను అమలుచేస్తున్నాం. ర్యాగింగ్ రహిత కళాశాలగా తీర్చిదిద్దాం.

- ప్రొఫెసర్ వీవీ నాగేశ్వరరావు, డైరెక్టర్, ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల

అతివేగం.. ప్రమాదకరం



ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులు ద్విచక్ర వాహనాలు దొరికితే చాలు అతివేగంగా నడుపుతున్నారు. ఫలితంగా ప్రమాదాలకు గురవుతున్నారు. ద్విచక్రవాహనాలను కాలేజీలకు తీసుకొచ్చే కంటే, కళాశాల యాజమాన్యాలు నడుపుతున్న బస్సుల్లో రావడం ఉత్తమం.

- బి.ఆశ, ఆదిత్య కళాశాల విద్యార్థిని

కుటుంబం అస్తవ్యస్తమైంది



అనుకోకుండా జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో తండ్రి, సోదరుడ్ని కోల్పోయా. అమ్మకు సేవ చేసేందుకు కన్నవారింటికి రావాల్సి వచ్చింది. ఈ స్థితిలో నా భర్త మద్యానికి బానిసై నన్ను వదిలేశాడు. మొత్తంగా నా కుటుంబం అస్తవ్యస్తమైంది.

- బొత్స రమణమ్మ, పాగిరి

పుత్రశోకమే మిగిలింది



గ్రానైట్ పనిపై వెళ్తూ ఇద్దరు కుమారులు రోడ్డు ప్రమాదంలో మరణించారు. చివరకు నాకు పుత్రశోకమే మిగిలింది. ఏ తండ్రికి ఇటువంటి కష్టం రాకూడదు. అందుకే కారులో ఉన్నప్పుడు సీటుబెల్టు పెట్టుకోవాలి. ద్విచక్రవాహనంపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించాలి. వేగ నియంత్రణ చాలా ముఖ్యం.

- మార్పు రమణ, టెక్కలి

వెల్లివిరిసిన శ్రావణ శోభ




- నేడే వరలక్ష్మి వ్రతం
- రద్దీగా మారిన మార్కెట్లు
- జోరుగా పూలు, పండ్ల అమ్మకాలు
- కిటకిటలాడిన బంగారం, గాజుల షాపులు



పాతశ్రీకాకుళం/ పాలకొండ టౌన్: శ్రావణమాసం రెండో శుక్రవారం నేపథ్యంలో జిల్లాలోని ప్రధాన మార్కెట్లు గురువారం రద్దీగా మారాయి. వరలక్ష్మీ వ్రతానికి అవసరమైన పూజా వస్తువులు, వివిధ రకాల పండ్లు, పూలు తదితర సామగ్రి కొనుగోలులో ప్రజలు నిమగ్నమయ్యారు. నగరంలో పెద్దమార్కెట్, రైతు బజారు, సూర్యమహల్ జంక్షన్ తదితర కూడళ్లు వినియోగదారులతో కిటకిటలాడాయి. శ్రీకాకుళంలో పొట్టి శ్రీరాములు పెద్ద మార్కెట్‌తో పాటు రైతుబజారులో వ్యాపారాలు జోరుగాసాగాయి.


పూలు, పండ్లు, తదితర వస్తువులను కొనుగోలు చేస్తున్న ప్రజలు


రద్దీగా పొట్టిశ్రీరాములు మార్కెట్

కొండెక్కిన పండ్ల ధరలు

ప్రస్తుత మార్కెట్లో కిలో ఆపిల్ రూ. 150 నుంచి రూ.200 వరకూ అమ్ముతున్నారు. దానిమ్మ రూ.150లకు, బత్తాయి రూ.120, జామ కిలో రూ.30లకు అమ్ముతున్నారు.

బంగారు షాపులు కళకళ

వరలక్ష్మీవ్రతం సందర్భంగా నగరంలోని పేర్ల వారివీధితోపాటు, పెట్రోమాక్స్ వీధిలో ఉన్న షాపుల్లో బంగారం కాసులను వ్యాపారస్థులు సిద్ధం చేసి ఉంచారు. పరకెత్తు కాసు రూ. 1100లకు, అణాఎత్తు రూ.2,300 చొప్పున విక్రయిస్తున్నారు.



గాజుల షాపులు రద్దీ

లక్ష్మీదేవికి ప్రీతిపాత్రమైన గాజులను మహిళలు భారీగా కొనుగోలు చేయడంలో షాపులన్నీ కళకళలాడాయి.

పూల ధరలకు రెక్కలు

శ్రీకాకుళం పెద్ద మార్కెట్, చిన్న బజార్, రైతు బజార్లలో ఒక పువ్వును సరాసరిన రూ.10లకు విక్రయించారు. చామంతి కిలో రూ.200లు వరకు ఉండగా ప్రస్తుతం రూ.400 వరకు అమ్మకాలు చేస్తున్నారు. గులాబీ పువ్వు సైజును బట్టి రూ.10 నుంచి రూ.20లకు విక్రయిస్తున్నారు.


పూజ సామగ్రితో పాటు ఆపిల్‌ను కొనుగోలు చేస్తున్న దృశ్యం

నగరం.. నరకం

- ట్రాఫిక్ 'వలయం'లో సిక్కోలు
- తరాలు మారినా తీరని ప్రయాణ సమస్య
- ప్రజాప్రతినిధులు, అధికారులకు పట్టని వైనం


కళింగ రోడ్డులో వాహనాల రద్దీ

(శ్రీకాకుళం-కలెక్టరేట్) జిల్లా కేంద్రం.. ట్రాఫిక్ సమస్యతో సతమతమవుతోంది. పెరిగిన జనాభా.. వాహనాల రద్దీతో నలిగిపోతోంది. ఇరుకు రహదారులు.. అడ్డదిడ్డమైన పార్కింగ్‌లతో అన్ని రంగాలకు ప్రధాన కేంద్రంగా ఉండే సిక్కోలులో రోజురోజుకూ ట్రాఫిక్ సమస్య జఠిలమవుతోంది. ఎంతోమంది ఉన్నతస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు ఇక్కడే ఉన్నా.. జిల్లా కేంద్రంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యపై పట్టించుకునే వారే కరువయ్యారు. రహదారులను విస్తరించి చేతులు దులుపుకుంటున్నారే తప్పా.. శాశ్వత పరిష్కారానికి ఏ చర్యలూ చేపట్టడం లేదు. దీంతో 'నగరం' ట్రాఫిక్ వలయంలో కొట్టుమిట్టాడుతోంది.

నగరంలో ప్రధానంగా చిన్నబజార్ రోడ్డు, కళింగ్‌రోడ్డు, మార్కెట్ రోడ్డులో అడుగు తీసి అడుగు వేయలని పరిస్థితి నెలకొంది. ఏడురోడ్లు, డేఅండ్‌నైట్, రామలక్ష్మణ, సూర్యమహల్, అరసవల్లి, పాతబస్టాండ్ జంక్షన్, ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాలు కూడా నిత్యం ప్రయాణికులు, వాహనదారులతో రద్దీగానే ఉంటాయి. పాలకొండ రోడ్డు, జి.టి.రోడ్డు, రామలక్ష్మణ జంక్షన్‌లో నిత్యం కిక్కిరిసిపోయి ప్రయాణాలు సాగించాల్సి వస్తోంది. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఇంత దారుణంగా ఉన్నా.. ఎవరూ స్పందించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అధికారుల మధ్య సమన్వయ లోపం..

నగరపాక సంస్థ సిబ్బంది, పోలీసు అధికారులు కలసి పనిచేస్తే ట్రాఫిక్ సమస్యకు కొంత పరిష్కార మార్గం లభించేంది. కానీ రెండు శాఖల అధికారులు ఆ దిశగా పనిచేయడం లేదు. వాస్తవంగా నరపాలక సంస్థ అధికారులు పట్టణంలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేస్తే కొంతమేర ఇబ్బందులు తొలగే అవకాశం ఉండేది. అయితే తమకెందుకులే అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. పోలీసులు కూడా చొరవ చూపడం లేదు.

మెట్రో మాటే లేదు

రాష్ట్రంలో కొన్ని జిల్లా కేంద్రాల్లో మెట్రోలైను ఏర్పాటుతో ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం లభిస్తోంది. అయితే మన జిల్లాకు వచ్చేసరికి కనీసం ఆ అవకాశముందో లేదో అన్న విషయంపై అధికారులు ఆలోచించడం లేదు. ఉన్న రహదారులను అభివృద్ధి చేసి ట్రాఫిక్ మళ్లించే ప్రయత్నం కూడా చేయడంలేదు. ప్రజా ప్రతినిధులు కూడా నగర ట్రాఫిక్ సమస్యపై ప్రశ్నించే పరిస్థితులు కూడా లేవు.

● నరకానికి వంతెనలు తోడు

నగరంలో ట్రాఫిక్ సమస్యకు నాగావళి నదిపై నిర్మించిన కొత్త వంతెనలు తోడయ్యాయి. వాస్తవంగా పట్టణ వీస్తీర్ణం తక్కువ. అయితే ఇతర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రానికి వచ్చేందుకు దగ్గర దగ్గరగా వంతెనలు నిర్మాణం చేయడంతో నగరంలో రద్దీ మరింత ఎక్కువవుతోంది. కలెక్టరేట్ ముందు పొన్నాడ వంతెన, ఏడురోడ్ల కూడలి ఎదుట గుజరాతీపేటకు పాతవంతెన స్థానంలో కొత్త వంతెన నిర్మాణం, డేఅండ్ నైట్ కూడలి వద్ద కొత్త వంతెన, జాతీయ రహదారిపై మరికొన్ని వంతెనలను అనతికాలంలో నిర్మాణం చేయడంతో ప్రజల రాకపోకలకు పట్టణ ప్రాంతం మరింత దగ్గరైంది. ఇవి ఒకదానికి ఒకటి కూతవీడు దూరంలో ఉన్నందున రాకపోకలు బాగా పెరిగాయి. జిల్లా ప్రభుత్వ కార్యాలయాలకు ఈ వంతెనలే ప్రధాన మార్గాలుగా ఉండడంతో నగరంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకూ తీవ్రమవుతోంది.

● పెద్దలకు మినహాయింపుతో ఇబ్బంది

అసలే ఇరుకుగా ఉన్న రహదారులపై కొందరు బడానాయకులు, వ్యాపారులకు చెందిన కార్లు, భారీ వాహనాలు నిలుపుదల చేస్తుండంతో ట్రాఫిక్ సమస్య మరింత జఠిలమవుతోంది. దుకాణాల వద్ద అడ్డదిడ్డంగా బైక్‌లను పార్కింగ్ చేస్తుండడంతో ఇతర వాహనాల రాకపోకలకు కూడా తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. అయితే ఈ సమస్యను పరిష్కరించాల్సిన పోలీసులు పెద్దలను మినహాయించి ద్విచక్ర వాహనదారులపైనే ప్రతాపం చూపుతున్నారనే వాదనలు కూడా ఉన్నాయి.

కలగానే ఇన్నర్, అవుటర్ రింగ్‌రోడ్డు

జిల్లా కేంద్రంలో రూ.50 కోట్లతో ఉడా ద్వారా ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేయాలని పాలకులు, అధికారులు నిర్ణయించారు. అయితే నేటికీ నిర్మాణ పనులు ప్రారంభం కాలేదు. ప్రధాన కూడళ్ల అభివృద్ధి, రహదారుల విస్తరణ వంటి కార్యక్రమాలు కూడా ఇంతవరకు అమలు కాలేదు. ఇక రూ.500 కోట్లతో అవుటర్ రింగ్‌రోడ్డు ప్రతిపాదనలు ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి ఉంది.

● భవిష్యత్ మరింత ఇబ్బందికరం

జిల్లా కేంద్రంలో ఇప్పుడున్న పరిస్థితే.. ముున్ముందు కొనసాగితే భవిష్యత్ మరింత ఇబ్బందికరంగా మారనుంది. పెరుగుతున్న జనాభా, వాహనాల సంఖ్య దృష్ట్యా ముందస్తుగానే అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాల్సి ఉంది. జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అంతా సమన్వయంతో పనిచేయాల్సి ఉంది.


ఏడురోడ్ల కూడలిలో..


పిశాచ విమోచన తీర్థంలో స్నానాలాచరిస్తున్న భక్తులు

- పిశాచ విమోచన తీర్థానికి పోటెత్తిన భక్తులు
- అరకొర సౌకర్యాలతో తప్పని అవస్థలు

పులకించిన భక్తజనం

శ్రీముఖలింగం (జలుమూరు): అష్టతీర్థ రాజమహాయోగం సందర్భంగా శ్రీముఖలింగానికి భక్తుల తాకిడి పెరిగింది. నాలుగో రోజు గురువారం నగిరికటకం వద్ద పిశాచ విమోచన తీర్థం భక్తజనసంద్రమైంది. ఉదయం 6 గంటలకు శాశ్వత ఆలయ ధర్మకర్త పర్లాకిమిడి మహారాజు పేరున తీర్థంలో ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు పెద్దలింగన్న ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనం నిర్వహించారు. కలశాలతో వంశధార జలాలను పిశాచ విమోచన తీర్థంలో కలిపి సంప్రోక్షణం చేశారు. ఆ తర్వాత భక్తులు స్నానాలాచరించి నగిరికటకం వద్ద గల ముక్తేశ్వరస్వామిని దర్శించుకున్నారు. శ్రీముఖలింగేశ్వస్వామితోపాటు భీమేశ్వర, సోమేశ్వర ఆలయాల్లోను భక్తులు విశేష పూజలు నిర్వహించి అభిషేకాలు చేశారు.


ముక్తేశ్వరస్వామి దర్శనానికి బారులుదీరిన భక్తులు

- ఉదయం నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్నానాలు కొనసాగాయి. ఆ తర్వాత వర్షం కురవడంతో గంట పాటు స్నానాలు ఆగిపోయాయి.
- తీర్థంలో సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో ఆ ప్రాంతమంతా బురదమయంగా మారింది. కొందరు స్నానాలకు వెనుకంజ వేశారు.
- నగిరికటకం ముక్తేశ్వరస్వామి వద్ద షామియానాలు, బారికేడ్లు ఏర్పాటు చేయలేదు. దీంతో భక్తులు ఎండలోనే నిలబడి స్వామివారిని దర్శించుకున్నారు.
- నగిరికటకం వద్దే బస్సులు, ఆటోలను నిలుపుదల చేయడంతో చాలామంది కాలికి నడకనే శ్రీముఖలింగం చేరుకున్నారు.
- ముక్తేశ్వరస్వామి దర్శనార్థం భక్తులు రోడ్డుపైకి బారులుదీరారు. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తగా పోలీసులు జోక్యం చేసుకుని అంతా సరిచేశారు.
- రాధాగోవిందస్వామి మఠం, కొమనాపల్లి, అల్లాడకు చెందిన సత్యసాయి భక్తులు భజనలు చేశారు.
- ముక్తేశ్వరస్వామి ఆలయానికి ఎదురుగా, శ్రీముఖలింగం ప్రధాన ఆలయం వద్ద భక్తులకు భోజన సదుపాయం కల్పించారు.

● నేడు పక్షిమోచన తీర్థంలో...

అష్టతీర్థ రాజమహాయోగంలో భాగంగా 5వ రోజు ద్వాదశి శుక్రవారం పర్వదినాన పక్షిమోచన తీర్థంలో భక్తులు స్నానాలాచరిస్తారు. అనంతరం సమీపంలో భీమేశ్వరస్వామిని దర్శించుకుంటారు. శ్రీముఖలింగం నుంచి దోమనాపల్లి గ్రామానికి వెళ్లే రోడ్డులో పక్షిమోచన తీర్థం ఉంది. జూదంలో ఓడిపోయిన ధర్మరాజు ఈ క్షేత్రంలో ఉంటూ భీమునితో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు పురాణాలు చెబుతున్నాయి. అయితే ఇక్కడ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

- శ్రీముఖలింగంలో అచ్యుతాపురం వైద్యాధికారి విజయలక్ష్మి వైద్యశిబిరం నిర్వహించారు.
- కొమనాపల్లి సత్యసాయి భజన మండలి సభ్యులు భక్తులకు వాటర్ ప్యాకెట్లు అందించారు.
- నరసన్నపేట సీఐ పి.పైడిపునాయుడు నేతృత్వంలో జలుమూరు ఎస్.ఐ ఎం.గోవింద 100 మంది పోలీసులతో గట్టి బందోబస్తు నిర్వహించారు.
- తహసీల్దార్ కె.ప్రవల్లికప్రియ, ఆలయ ఈవో వి.వి.సూర్యనారాయణ పరిస్థితులను సమీక్షించారు.
- పిశాచ విమోచన తీర్థం వద్ద సాయంత్రం నక్షత్ర, కుంభ, ఏక హారతులు ఇచ్చారు. పూజల్లో అర్చకుల సంఘం అధ్యక్షుడు పెద్దలింగన్న, అర్చకులు నారాయణమూర్తి, సింహాచలం, శ్రీకృష్ణ, దేవాదాయ సిబ్బంది పాల్గొన్నారు.


భుక్తి కోసం పాములతో చిన్నారులు ఇలా..

● వైభవం.. గ్రామోత్సవం

శ్రీముఖలింగంలో గురువారం గజవాహనంపై పార్వతీ పరమేశ్వరులకు ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం స్వామివారికి అభిషేకాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు స్వామి దర్శనం కల్పించారు. సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను నూతన వస్త్రాలు, పూలమాలలతో అలంకరించి గజవాహనంపై వేంచేయించారు. అనంతరం మంగళ వాయిద్యాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. ఈ తిరువీధిలో భక్తులు పార్వతీ పరమేశ్వరులకు మంగళహారతులు పట్టారు. ఆలయ ఈవో వి.వి.సూర్యనారాయణ, ట్రస్టు బోర్డు చైర్మన్ బైరి బలరాం పాల్గొన్నారు.


గ్రామోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

What is Composite Cash Credit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. Legislative and regulatory changes made over the last 18 months had created an enabling and supportive operational environment for ARCs and for takeover of stressed assets by PE firms/special situation funds. In the abbreviation ARC, the letter A stands for what?
a) Asset (ARC: Asset Reconstruction Company)
b) Art c) Aspect d) Atlas e) Actpr

2. As per Foreign Exchange Regulations, NRIs may invest in which of the following, in of an Indian company under Foreign Direct Investment (FDI) Scheme, subject to the terms and conditions specified in Schedule 1?
a) Company Shares
b) Compulsorily Convertible Preference Shares (CCPS)
c) Compulsorily Convertible Debentures (CCDs)
d) Warrants/ partly paid up shares
e) All the above

3. The Social Security Scheme namely, AamAadmiBimaYojana (AABY) caters to unorganised sector persons under 48 various vocational groups. Who are such persons / workers?
a) Beedi Workers b) Brick Kiln Workers,
c) Rickshaw Pullers d) Auto Drivers etc.
e) All the above

4. What are the benefits available to all the RuPay ATM-cum-debit cardholders?
a) All RuPay ATM-cum-debit cardholders are presently eligible for accidental death and permanent disability insurance cover.
b) RuPay Classic cardholders are eligible for cover of Rs.1 lakh, whereas RuPay Premium cardholders are eligible for cover of Rs.2 lakh.
c) Insurance premium is paid by the National Payments Corporation of India
d) All the above e) None of these

5. Supervisory Colleges have been setup for which of the following Scheduled Commercial Banks which have sizeable international presence?
a) State Bank of India, ICICI Bank Ltd.,
b) Bank of India, Bank of Baroda,
c) Axis Bank Ltd.
d) Punjab National Bank
e) All the above six banks

6. With which bank Long Term Rural Credit Fund (LTRCF), was created with effect from 2014-15, in order to provide long term refinance to Cooperative banks and RRBs to meet the long term inve stment credit lending in agriculture, con tributed out of shortfall in achievement of Priority Sector Lending (PSL) targets by Scheduled Commercial Banks?
a) NABARD b) NHB c) LIC
d) HDFC e) ICICI

7. If any bank branch observes Monday as weekly off, that bank branch shall stay open on Monday, July 31, 2017, as it is the last date for payment of crop insurance premium. In order to facilitate collection of insurance premiums on crops. From whom crop insurance premiums are collected?
a) Farmers b) Tailors c) Traitors
d) Tutors e) Cheaters

8. The Monetary Policy Committee (MPC) scheduled to meet on August 1 and 2, 2017 for ________ the Monetary Policy Statement for 2017-18.
a) Third Bi-monthly b) Fourth bi-monthly
c) Fifth bi-monthly d) Sixth bi-monthly
e) None of these

9. 'Bank charges' printed in the bank pass book, would give details about which of the following?
a) Nature of the charges - fee/commission/fine/ penalty etc.
b) Reasons for the charges, in brief - e.g. return of cheque (number), commission/ fee on draft issued /remittance (draft number), cheque collection charge (number),
c) Charges for issuance of cheque book, SMS alerts, ATM fees, additional cash withdrawals, etc.
d) All the above e) None of these

10. 'Payment to third parties' printed in the bank pass book, should mention which of the following?
a) Name of the payee
b) Mode - Transfer, clearing, inter-branch, RTGS/ NEFT, cash, cheque (number)
c) Name of the transferee bank, if the payment is made through clearing/inter-branch transaction/ RTGS/NEFT
d) All the above e) None of these

11. When Reserve Bank of India (RBI) introduced the system of Primary Dealers (PDs) in the Government Securities (G-Sec) Market?
a) 1935 b) 1995 c) 1949 d) 1980 e) 1969

12. What are the objectives of the Primary Dealers (PD) system?
a) To strengthen the infrastructure in G-Sec market
b) Development of underwriting and market making capabilities for G-Sec
c) Improve secondary market trading system
d) To make PDs an effective conduit for open market operations (OMO)
e) All the above

13. At all times, at least how much of the paid-up share capital of the private sector banks shall be held by resident Indians?
a) 49% b) 26 % c) 15% d) 25% e) 30%

14. From all sources viz., Foreign Direct Investment, Foreign Institutional Investors, Non Resident Indians, foreign investment shall not exceed how much of paid-up capital of the private sector bank?
a) 51% b) 74 % c) 26% d) 49% e) None

15. Banks normally issue shares in which method?
a) Public Issues [(i)Initial Public Offer (ii)Further Public Offer]
b) Private Placement (Preferential Issue / Qualified Institutional Placement)
c) Rights Issue d) Bonus Issues
e) All the above methods

16. "A loan on which the interest rate is fixed for the entire tenor of the loan" is called as what?
a) Fixed rate loan b) Bank rate loan
c) Repo rate loan
d) Reverse repo rate loan e) None of these

17. What is "Floating rate loan"?
a) A loan on which interest rate does not remain fixed during the tenor of the loan.
b) It is for a boat c) It is for a ship
d) It is for bus e) None of these

18. What is "Term loan"?
a) Loan for one day
b) A loan which is repayable after a specified term period
c) Loan for 6 days d) Loan for 10 days
e) None of these

19. Interest shall be charged on all advances at which period?
a) Monthly rests b) Half yearly c) Yearly
d) For 5 years e) None of these

20. From which date all rupee loans sanctioned and credit limits renewed are priced with reference to the Marginal Cost of Funds based Lending Rate (MCLR) which will be the internal benchmark for such purposes?
a) w.e.f. April 1, 2016 b) 1.1.2015
c) 2014 d) 2013 e) None of these

21. The MCLR shall comprise, which of the following?
a) Marginal cost of funds
b) Negative carry on account of CRR
c) Operating costs d) Tenor premium
e) All the above

22. What is "Bulk Deposit"?
a) It means Rupees one crore and above for Scheduled Commercial Banks other than Regional Rural banks
b) Rs. 50 lakhs c) Rs.25 lakhs
d) Rs.10 lakhs e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

23. What is "Composite Cash Credit?
a) It is withdrawal
b) It means a type of loan product having a cash credit limit with a fully savings module designed to take care of farmer's interest
c) It is a mortgage d) It is a pledge
e) None of these

24. What is "Current Account"?
a) It means a form of non-interest bearing demand deposit where from withdrawals are allowed any number of times depending upon the balance in the account or up to a particular agreed amount. and shall also be deemed to include other deposit accounts which are neither Savings Deposit nor Term Deposit
b) Only for housewives
c) Only for agriculturist
d) Only for teachers e) None of these

25. What is "Daily product"?
a) Production of cotton
b) It means the interest applied on the end of day balance
c) Production of milk
d) Production of rice e) None of these

26. What is "Demand deposit"?
a) Cash withdrawal
b) It means a deposit received by the bank, which is withdrawable on demand
c) Money payment d) Fixed deposit
e) None of these

27. What is "Notice deposit"?
a) Notice period
b) It means term deposit for specific period but withdrawable on giving at least one complete banking day's notice
c) Keys deposit d) Gold deposit
e) None of these

28. What is "Scheduled commercial Bank"?
a) Banks other than co-operatives banks included in second schedule of Reserve Bank of India Act, 1934.
b) Banks mentioned in Constitution of India
c) World Bank d) ADB e) None of these

Praturi Potayya Sarma

ANSWERS					
		9) d	14) b	19) a	24) a
		10) d	15) e	20) a	25) b
1) a	5) e	11) b	16) a	21) e	26) b
2) e	6) a	12) e	17) a	22) a	27) b
3) e	7) a	13) b	18) b	23) b	28) a
4) d	8) a				

ఉద్యోగాలు

మిధాని

హైదరాబాద్, కంచన్‌బాగ్‌లోని మిశ్రధాతు నిగమ్ లిమిటెడ్(మిధాని) - మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్/ డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) 2, డిప్యూటీ జనరల్ మేనేజర్/ సీనియర్ మేనేజర్(మెల్ట్ ఆపరేషన్స్) 1, సీనియర్ మేనేజర్/ మేనేజర్/ డిప్యూటీ మేనేజర్(మార్కెటింగ్ - రింగ్ ప్రొడక్ట్స్ 1, డై, టూల్ స్టాక్ 1), డిప్యూటీ జనరల్ మేనేజర్ (మార్కెటింగ్) 2, సీనియర్ మేనేజర్ (మార్కెటింగ్) 3
వయసు: 45 నుంచి 48 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: అడిషనల్ జనరల్ మేనేజర్, డిప్యూటీ జనరల్ మేనేజర్(మెటీరియల్స్) పోస్టులకు 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ + ఎంబిఏ లేదా స్పెషలైజేషన్(మెటీరియల్స్ మేనేజ్‌మెంట్/ ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ సప్లయ్ చెయిన్ మేనేజ్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి. పదిహేడేళ్ల అనుభవం ఉండాలి. డిప్యూటీ జనరల్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు పదమూడేళ్ల అనుభవం ఉండాలి. మిగిలిన పోస్టులన్నింటికీ సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ + నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
వెబ్‌సైట్: www.midhani.com

ఎన్‌పిసిఐఎల్

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్(ఎన్‌పిసిఐఎల్)- **ట్రేడ్ అప్రెంటిస్‌**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 120
కర్ణాటకలోని ఖాళీలు: 80
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 15, టర్నర్ 5, మెషినిస్ట్ 5, ఎలక్ట్రీషియన్ 20, వెల్డర్ 10, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్స్ 15, ఎలక్ట్రానిక్ మెకానిక్ 10
గుజరాత్‌లోని ఖాళీలు: 40
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 9, టర్నర్ 3, ఎలక్ట్రీషియన్ 9, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 2, పాసా 9, వెల్డర్ 2, మెషినిస్ట్ 3
అర్హత: పదోతరగతి/ పన్నెండో తరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి
వయసు: జూలై 31 నాటికి 16 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులు ముందుగా www.apprenticeship.gov.in వెబ్‌సైట్లో రిజిస్టర్ చేసుకోవాలి. ఆ తరవాత ఎన్‌పిసిఐఎల్ వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: గుజరాత్ పోస్టులకు ఆగస్టు 16, కర్ణాటక పోస్టులకు ఆగస్టు 24
కర్ణాటక చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kaiga Site, Via Karwar, Po- Kaiga, Uttara Kannada - 581400, Karnataka
గుజరాత్ చిరునామా: Manager(HRM), Nuclear Power Corporation of India Limited Kakrapar Gujarat Site, PO - Anumala, Via -Vyara Dt, Tapi - 394651, Gujarat
వెబ్‌సైట్: www.npcil.nic.in/Opportunities

ఎన్‌హెచ్‌డిసిఎల్

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 8 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

1. ఉప్పులో కరిగి ఉన్న మలినాలను తొలగించడానికి ఉపయోగపడేది?
ఎ) $CaCO_3$ బి) NaOH
సి) $Ca(OH)_2$ డి) $2nCO_3$

2. పరిశుద్ధమైన ఉప్పును పొందడానికి ఉప్పు ద్రావణంలోకి ఏ వాయువును పంపుతారు?
ఎ) Cl_2 బి) H_2 సి) HCl డి) N_2

3. బ్రైన్ ద్రావణం అంటే ....
ఎ) HCl ద్రావణం బి) క్లోరిన్ జలం
సి) బ్లీచింగ్ పౌడర్ డి) Nacl జల ద్రావణం

4. దూది, కాగితం, సిల్కు మొదలైన వాటిని విరంజనం చేయడానికి ఉపయోగించేది?
ఎ) SO_2 బి) Cl_2 సి) $CaOCl_2$ డి) $COCl_2$

5. టియర్ గ్యాస్ రసాయన ఫార్ములా?
ఎ) $COCl_2$ బి) $CHCl_3$ సి) $CaOCl_2$ డి) Cl_3CCNO_2

6. ఫాస్‌జీన్ రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కార్బొనైల్ క్లోరైడ్
సి) కార్బన్ మోనాక్సైడ్ డి) ఏదీకాదు

7. తడిసిన రంగు పూలను క్లోరిన్ జాడీలో వేస్తే పూలు రంగును కోల్పోతాయి. దానికి కారణం? క్లోరిన్ ఏవిధంగా పనిచేస్తుంది?
ఎ) క్షయకరిణి బి) విరంజనకారి
సి) ఉత్ప్రేరకం డి) ఏదీకాదు

8. ఆకుపచ్చ రంగు గల వాయువు?
ఎ) ఫ్లోరిన్ బి) క్లోరిన్ సి) బ్రోమిన్ డి) అయోడిన్

9. ఎముకల్లో ఉండేది?
ఎ) కాల్షియం పాస్ఫేట్ బి) కాల్షియం పాస్ఫైట్
సి) కాల్షియం హైడ్రాక్సైడ్
డి) కాల్షియం హైపో క్లోరైట్

10. ఫాస్ఫారికామ్లాన్ని దేనిలో కలిపి మట్టి పాత్రలో స్వేదనం చెందిస్తే ఫాస్ఫరస్ లభిస్తుంది?
ఎ) O_2 బి) C సి) H_2 డి) సల్ఫర్

11. ఫాస్ఫరస్ ఏ వాసనను కలిగి ఉంటుంది?
ఎ) కుళ్లిన కోడిగుడ్డు బి) పూటైన
సి) వెల్లుల్లి డి) అమ్మోనియం

12. ఆకాశంలో మెరుపులు ఏర్పడినపుడు వాతావరణంలో విడుదలయ్యే వాయువు?
ఎ) O_2 బి) CO_2 సి) N_2O డి) NO

13. గాలిలో నైట్రోజన్ భారశాతం, ఘన పరిమాణాత్మకత శాతాలు?
ఎ) 3/4, 4/5 బి) 1/5, 1/3
సి) 3/2, 4/3 డి) 1/2, 1/3

14. నైట్రోజన్ ఘనీభవన స్థానం?
ఎ) -210.5°C బి) -33°C
సి) 0°C డి) -330°C

15. జింక్, సల్ఫర్‌లను చీకటిలో నెమ్మదిగా వేడి చేసినపుడు ఏ రంగు మంట ఇస్తుంది?
ఎ) పసుపు బి) ఆరెంజ్
సి) ఆకుపచ్చ డి) బంగారు రంగు

16. సల్ఫర్ డై ఆక్సైడ్ గాలి కంటే ఎన్ని రెట్లు బరువైనది?
ఎ) 2 1/2 బి) 1 1/2 సి) 1 డి) 2

17. పెట్రోల్ హైడ్రోజనీకరణ ప్రక్రియను కనుగొన్న శాస్త్రవేత్త?
ఎ) హేబర్ బి) బెర్జిలియస్
సి) కావెండిష్ డి) డాల్టన్

18. ప్రయోగశాలలో సులువుగా ఆక్సిజన్ తయారు చేయడానికి వాడే రసాయనం?
ఎ) KCl బి) KNO_3 సి) $Kmno_4$ డి) $K_2Cr_2O_7$

19. సోడియం లోహాన్ని ఆక్సిజన్‌తో మండిస్తే ఏర్పడే జ్వాల వర్ణం?
ఎ) ఎరుపు బి) ఆకుపచ్చ సి) నీలం డి) బంగారం

20. జుట్టును విరంజనం చేయడానికి వాడే ద్రవం?
ఎ) $Kmno_4$ బి) H_2O సి) H_2O_2 డి) D_2O

21. ఉప్పునీటి ద్రావణాన్ని ఏమని అంటారు?
ఎ) బ్రైన్ ద్రావణం బి) కఠిన జలం
సి) భారజలం డి) ఏదీకాదు

22. నీటిని విద్యుత్ విశ్లేషణం చేస్తే వెలువడే ఆక్సిజన్, హైడ్రోజన్ వాయువుల ఘన పరిమాణాల నిష్పత్తి?
ఎ) 1:2 బి) 1:3 సి) 1:1 డి) 2:3

23. కాస్టిక్ సోడా అంటే?
ఎ) సోడియం కార్బొనేట్ బి) సోడియం బైకార్బొనేట్
సి) సోడియం హైడ్రాక్సైడ్ డి) సోడియం క్లోరైడ్

24. లెడ్ పెన్సిల్‌లో ఉండే నల్లని భాగం?
ఎ) లెడ్ బి) గ్రాఫైట్ సి) సీసం డి) జింక్

25. కింది వాటిలో ద్రవరూపంలో ఉండే లోహం?
ఎ) వెండి బి) బంగారం సి) ప్లాటినం డి) పాదరసం

26. కింది వాటిలో వాయువు కానిది?
ఎ) CO_2 బి) SO_2 సి) O_2 డి) Br_2

27. ఉప్పు, కర్పూరంల మిశ్రమాన్ని ఏ పద్ధతి ద్వారా వేరు చేస్తారు?
ఎ) బాష్పీభవనం బి) ద్రవీభవనం
సి) ఉత్పతనం డి) సంఘననం

28. ఘన పరిమాణాత్మకంగా గాలిలో ఎంత ఆక్సిజన్ ఉంటుంది?
ఎ) ఒకటో వంతు బి) రెండో వంతు
సి) ఐదో వంతు డి) నాలుగో వంతు

29. దుక్క ఇనుము లేదా పోత ఇనుములో కార్బన్ శాతం ఎంత?
ఎ) 3.4% బి) 2.0% సి) 8.0% డి) 1.2%

30. పొటాషియం లాటిన్ పేరు?
ఎ) నేట్రియం బి) కాలియం
సి) భాస్వరం డి) గంధకం

31. రుణ ధృవ కిరణాలను కనిపెట్టింది?
ఎ) జె.జె.థామ్సన్ బి) న్యూటన్
సి) జె.చాడ్విక్ డి) సోమర్‌ఫెల్డ్

32. అత్యధికంగా చొచ్చుకొని పోయే కిరణాలు?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) ఏదీకాదు

33. ఆహార పదార్థాలను నిల్వ చేయడానికి ఉపయోగించే పదార్థం?
ఎ) ఎసిటికామ్లం బి) సిట్రికామ్లం
సి) బోరికామ్లం డి) బెంజోయికామ్లం

34. కింది వాటిలో అత్యంత చల్లబరిచిన పదార్థం?
ఎ) పాదరసం బి) ఐస్‌క్రీం సి) టెఫ్లాన్ డి) గ్లాస్

35. సిమెంట్ తయారీలో వాడే ప్రధాన ముడి పదార్థం?
ఎ) సున్నపురాయి బి) కాల్షియం
సి) మెగ్నీషియం డి) అల్యూమినియం

36. మరకతం సాధారణ రంగు?
ఎ) పసుపుపచ్చ బి) ముదురు ఆకుపచ్చ
సి) ప్రష్యన్ నీలం డి) ఊదా రంగు

37. రేడియోథెరపీ పద్ధతిలో కోబాల్ట్-60 ఏ కిరణాలను విడుదల చేస్తుంది?
ఎ) α - కిరణాలు బి) β - కిరణాలు
సి) γ - కిరణాలు డి) X - కిరణాలు

38. తెల్ల స్పిరిట్ రసాయన నామం?
ఎ) పెట్రోలియం హైడ్రోకార్బన్‌ల మిశ్రమం
బి) శుభ్రపరచిన ఇథనాల్
సి) సంపూర్ణ ఇథైల్ ఆల్కహాల్
డి) డినేచర్డ్ ఆల్కహాల్

39. భారతదేశంలో ఏ రాష్ట్రం నికోటిన్, పొగాకు కలిగి ఉన్న పదార్థాలను పూర్తిగా నిషేధించింది?
ఎ) హర్యానా బి) ఉత్తరప్రదేశ్
సి) గుజరాత్ డి) రాజస్థాన్

40. చల్లని నీటితో తీవ్రంగా ప్రతి చర్య జరిపే లోహం ?
ఎ) కాల్షియం బి) సోడియం
సి) మెగ్నీషియం డి) పొటాషియం

41. మానవ మూత్రపిండాల్లోని రాళ్లలో కనిపించే ప్రధానమైన రసాయన సమ్మేళనం?
ఎ) యూరికామ్లం బి) కాల్షియం ఆక్సలేట్
సి) కాల్షియం ఆక్సైడ్ డి) కాల్షియం క్లోరైడ్

42. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడుంది?
ఎ) బెంగుళూరు బి) ముంబై
సి) హైదరాబాద్ డి) ఢిల్లీ

43. అంటుకోని వంటపాత్రలను దేనితో పూత పూస్తారు?
ఎ) సిలికాన్ బి) పి.వి.సి సి) గ్రాఫైట్ డి) టెఫ్లాన్

44. కింది వాటిలో సులభంగా లభించని లోహం?
ఎ) రేడియం బి) వెండి సి) స్టానియం డి) పాదరసం

45. సున్నపు నీరు రసాయనిక పేరు?
ఎ) కాల్షియం సల్ఫేట్ బి) కాల్షియం హైడ్రాక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం ఆక్సైడ్

46. వేసవి ద్రవం అని ఏ మూలకానికి పేరు?
ఎ) గాలియం బి) థాలియం
సి) రేడియం డి) పోలోనియం

47. పెట్రోల్‌కు ప్రతి విస్ఫోటనకారిగా కలిపే పదార్థం?
ఎ) కార్బన్ మోనాక్సైడ్ బి) టెట్రా ఇథైల్‌లెడ్
సి) ఆల్కహాల్ డి) ఏదీకాదు

48. ఎల్‌పిజి లీకేజిని గుర్తించడానికి కలిపే పదార్థం?
ఎ) మిథైల్ లెడ్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) మిథైల్ మెర్కప్టాన్ డి) క్లోరల్ హైడ్రేట్

49. కింది వాటిలో అత్యధిక కఠినమైన లోహం?
ఎ) టంగ్‌స్టన్ బి) వెండి సి) ఇత్తడి డి) ఉక్కు

సమాధానాలు

1) సి	8) బి	15) సి	24) బి	33) డి	42) సి
2) బి	9) ఎ	16) ఎ	25) డి	34) డి	43) డి
3) డి	10) బి	17) బి	26) డి	35) డి	44) ఎ
4) సి	11) సి	18) సి	27) సి	36) బి	45) బి
5) డి	12) డి	19) డి	28) సి	37) సి	46) ఎ
6) బి	13) ఎ	20) సి	29) ఎ	38) ఎ	47) బి
7) బి	14) ఎ	21) ఎ	30) బి	39) ఎ	48) సి
		22) సి	31) ఎ	40) బి	49) ఎ
		23) సి	32) సి	41) బి	

ఉద్యోగాలు

టిఎంఆర్‌బి

తమిళనాడు మెడికల్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్- తాత్కాలిక ప్రాతిపదికన కింది విభాగాల్లో **అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 106**

విభాగం: హోమియోపతి **ఖాళీలు:** 4

అర్హత: ఆగస్టు 2 నాటికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (ఎఫ్.ఎఫ్/ ఎంఎఫ్/ డిఎఫ్ - హోమియోపతి) లేదా వెస్ట్ బెంగాల్‌లోని ప్రముఖ సంస్థల నుంచి డిప్లొమా లేదా హైదరాబాద్‌లోని బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ వారి డిప్లొమా ఇన్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్(హోమియోపతి) లేదా డిగ్రీ + డిప్లొమా లైసెన్స్ సర్టిఫికెట్ (ఆంధ్రా బోర్డ్ ఫర్ ఆయుర్వేద అండ్ హోమియోపతి, హైదరాబాద్ తదితర సంస్థల నుంచి) లేదా డిప్లొమా(హోమియోపతి మెడిసిన్ అండ్ సర్జరీ) లేదా బిహెచ్ఎంఎస్/ ఎంబిఎస్ తదితర కోర్సులు పూర్తిచేసి ఉండాలి.

విభాగం: ఆయుర్వేద **ఖాళీలు:** 1

అర్హత:హెచ్‌పిఐఎం(ఆయుర్వేద)/జిసిఐఎం (ఆయుర్వేద) / ఎల్ఐఎం/ బిఏఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

విభాగం: సిద్ధ **ఖాళీలు:** 101

అర్హత: (హెచ్‌పిఐఎం/ జిసిఐఎం/ ఎండి/ బిఐఎం/ ఎల్ఐఎం)(సిద్ధ) లేదా బిఎస్ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: 35 ఏళ్లలోపుండాలి

ఎంపిక: అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్ ద్వారా

అండర్ గ్రాడ్యుయేట్ లెవెల్ ఎగ్జామినేషన్: అక్టోబరు 8న

పరీక్ష కేంద్రం: చెన్నై **పరీక్ష ఫీజు:** రూ.750

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22

ఆఫ్‌లైన్ ఫీ పేమెంట్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

వెబ్‌సైట్: www.mrb.tn.gov.in

మద్రాస్ ఫెర్టిలైజర్స్

మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ & డిప్లొమా అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

మొత్తం ఖాళీలు: 89

గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ అప్రెంటిసెస్‌లు

ఖాళీలు: 6

విభాగాలు - ఖాళీలు: కెమికల్ ఇంజనీరింగ్ 5, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 1 **స్టయిపెండ్:** నెలకు రూ.10,000

అర్హత: బిఇ/ బిటెక్(కెమికల్/ ఎలక్ట్రికల్& ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.

టెక్నీషియన్(డిప్లొమా) అప్రెంటీసెస్ ఖాళీలు: 45

విభాగాలు - ఖాళీలు: కెమికల్ 13, మెకానికల్ 20, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ 5, సివిల్ 2, ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఇంజనీరింగ్ 5

స్టయిపెండ్: నెలకు రూ.9,000

అర్హత: డిప్లొమా(కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ సివిల్/ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్& కంట్రోల్ ఇంజనీరింగ్) పూర్తిచేసి ఉండాలి.

డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్ అప్రెంటిసెస్ ఖాళీలు: 18

స్టయిపెండ్: నెలకు రూ.9,000

అర్హత: డిప్లొమా ఇన్ మోడరన్ ఆఫీస్ ప్రాక్టీస్

ట్రేడ్ అప్రెంటిస్‌లు ఖాళీలు: 20

ట్రేడ్స్ - ఖాళీలు: ఫిట్టర్ 6, టర్నర్ 1, వెల్డర్ 1, ఎలక్ట్రీషియన్ 4, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 4, రిఫ్రిజిరేటర్ & ఏసి మెకానిక్ 1, మెకానిక్ మోటార్ వెహికిల్ 1, మెకానికల్ డీజిల్ 1, డ్రాఫ్ట్స్‌మన్ మెకానిక్ 1

అర్హత: సంబంధిత విభాగంలో ఐటిఐ పూర్తిచేసి ఉండాలి

స్టయిపెండ్: నెలకు రూ.8630 (డీజిల్ మెకానిక్ ట్రేడ్‌కు మొదటి ఏడాది రూ.7,666) **ట్రైనింగ్:** ఏడాది

అభ్యర్థులు తప్పనిసరిగా www.mhrdnats.gov.in వెబ్‌సైట్లో రిజిస్టరై ఉండాలి. డిగ్రీ/ డిప్లొమా పూర్తిచేసి మూడేళ్లు నిండకూడదు

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 9

దరఖాస్తు హార్డ్ కాపీ పంపాల్సిన చిరునామా: The General Manager - P&A, Madras Fertilizers Limited, Post Bag No - 2, Manali, Chennai- 600068

వెబ్‌సైట్: www.madrasfert.nic.in

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: వీఎల్ఎస్ఐ& ఎంబెడెడ్ హార్డ్‌వేర్ డిజైన్, ఎలక్ట్రానిక్ సిస్టం డిజైన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్

కోర్సు వ్యవధి: 24 వారాలు

అర్హత: బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ

కోర్సు ప్రారంభం: ఆగస్టు 21

వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

ఎన్ఎల్ఎస్ఐయు

బెంగళూరులోని నేషనల్ లా స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్సిటీ దూరవిద్యా విభాగం- కింది కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

కోర్సులు: మాస్టర్ ఆఫ్ బిజినెస్ లాస్ (ఎంబిఎల్), ఏడాది పీజీ డిప్లొమా(హ్యూమన్ రైట్స్ లా/ మెడికల్ లా & ఎథిక్స్/ ఎన్విరాన్‌మెంటల్ లా/ ఇంటలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్ లా/ చైల్డ్ రైట్స్ లా / కన్స్యూమర్ లా & ప్రాక్టీస్/ సైబర్ లా & సైబర్ ఫోరెన్సిక్స్)

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: http://ded.nis.ac.in

రోడ్డు ప్రమాదంలో నాలుగు గొర్రెల మృతి

కొర్లాం (సోంపేట) : మండలంలోని కొర్లాం వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నాలుగు గొర్రెలు మృతి చెందాయి. గొర్రెలు రోడ్డు దాటుతుండగా బొలెరో ఢీకొనడంతో అక్కడికక్కడే మృతిచెందాయని కాపరి సాలి కొండయ్య తెలిపారు.



రోడ్డు పక్కన గొర్రెల కళేబరాలు



దివ్యాంగ చిన్నారికి ఫిజియోథెరపీ అందిస్తున్న దృశ్యం

ఫిజియోథెరపీతో సత్ఫలితాలు

కవిటి: ప్రత్యేక అవసరాల చిన్నారులకు ఫిజియోథెరపీ సేవలు అందిస్తే సత్ఫలితాలను సాధించవచ్చని ఫిజియోథెరపిస్ట్ బి.భార్గవి అన్నారు. గురువారం కవిటిలో దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలకో, వారానికో ఒకసారి థెరపీ చేయడం వలన ప్రయోజనం ఉండదని, నిత్యం సాధన చేయాలని సూచించారు. ఇంటి వద్ద తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని చెప్పారు. నిత్య సాధనతో వైకల్యాన్ని దూరం చేయవచ్చునన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు భోజరాజు పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు



వీధుల్లో ఫాగింగ్ చేస్తున్న దృశ్యం

ఇచ్ఛాపురం: మున్సిపాల్టీలోని 23 వార్డుల్లో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు మున్సిపల్ కమిషనర్ రవిబాబు తెలిపారు. గురువారం ఇచ్ఛాపురం పట్టణంలో ఫాగింగ్ మిషన్‌తో పొగ వేశారు. దీనివల్ల దోమల బెడద తగ్గుతుందని కమిషన్ తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కవిటిలోనే విద్యుత్ కార్యాలయం ఉండాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందిస్తున్న యువజన సంఘ సభ్యులు

రామయ్యపుట్టుగ (కవిటి రూరల్): మండల కేంద్రం నుంచి రాజపురం తరలించిన విద్యుత్ కార్యాలయాన్ని తిరిగి కవిటిలోనే ఏర్పాటు చేయాలని ఉషోదయ యువజన సంఘ సభ్యులు ఎమ్మెల్యే అశోక్‌కు గురువారం వినతిపత్రం గురువారం అందజేశారు. రాజపురంలో కార్యాలయం ఉండడంతో విద్యుత్ సమస్యలు తెలియజేసేందుకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ శేఖర్, ఉషోదయ యువజన సంఘసభ్యులు జయరాం, ఈశ్వర్, లక్ష్మణమూర్తి, రంగారావు, నాగేశ్వరరావు, త్రివిక్రమరావు, ముకుందరావు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించేవరకూ గ్రామాలను వీడొద్దు

కొత్తూరు/హిరమండలం: వంశధార నిర్వాసిత గ్రామాల్లో నష్టపరిహారాన్ని పూర్తిగా చెల్లించేంతవరకు గ్రామాల నుంచి కదలొద్దని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు నిర్వాసితులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన కొత్తూరు మండలం ఇరపాడు, హిరమండలం మండలం పాడలి, దుగ్గుపురం, తుటగాం, గార్లపాడు, చిన్నకొల్లవల స నిర్వాసిత గ్రామాల్లో పర్యటించి నిర్వాసితుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. అర్హులైన అందరికీ యూత్ ప్యాకేజీ మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఇళ్లకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుండా గ్రామాలను ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించడంపై మండిపడ్డారు. నిర్వాసితుల సమస్యలను పూర్తిగా పరిష్కరించకుండా వారిని ఖాళీచేయించే ప్రయత్నాల ను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు.

గో సంరక్షణ కేంద్ర పనులు చేపడతాం

● పశుసంవర్ధకశాఖ ఏడీ కరుణాకరరావు



బీఆర్‌సీపురంలో స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బేసిరామచంద్రాపురం (సోంపేట) : మండలంలోని బేసిరామచంద్రాపురం గ్రామం వద్ద గోసంరక్షణ కేంద్రం పనులను తొందర్లో ప్రారంభిస్తామని పశుసంవర్ధక శాఖ టెక్కలి డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ మంచు కరుణాకరరావు తెలిపారు. ఈ మేరకు గో సంరక్షణ కేంద్రం స్థలాన్ని గురువారం ఆయన సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటికే అన్ని అనుమతులు వచ్చాయని, స్థలం కూడా అప్పగించామని తెలిపారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని చెప్పారు. బారువ గోశాలను సందర్శించి ఆవుల పరిస్థితిపై ఆరా తీశారు. అనంతరం సోంపేట వ్యవసాయ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయనతోపాటు సోంపేట మండల సహాయ సంచాలకులు సీహెచ్ సత్యప్రకాష్, బారువ, మామిడిపల్లి పశువైద్యాధికారులు శ్రీకాంత్, సతీష్‌కుమార్, తదితరులు ఉన్నారు.

ఎంఆర్ టీకాను తప్పనిసరిగా వేయించండి





కవిటి, బెల్లుపడ పాఠశాలల విద్యార్థులకు టీకా వేస్తున్న వైద్య సిబ్బంది

కవిటి: మీజిల్స్ రుబెల్లా(ఎంఆర్) వ్యాక్సిన్‌ను చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని వైద్యుడు సురేష్‌కుమార్‌జెన్నా, సర్పంచ్ పి.శేఖర్ అన్నారు. గురువారం కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 620 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకా వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 9 నెలల చిన్నారుల నుంచి 15 ఏళ్ల పిల్లలకు ఈ టీకాను వేయించాలని, దీనివల్ల తట్టు, రుబెల్లా వ్యాధులు దరి చేరవని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కె.సత్యనారాయణ, ఎ.రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: ఇచ్ఛాపురం అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని నాలుగు పాఠశాలల్లో 528 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకా వేసినట్టు యూహెచ్‌సీ వైద్యుడు రాజశేఖర్ తెలిపారు. గురువారం బెల్లుపడ పాఠశాలలో 122 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. అలాగే, స్థానిక కేజీబీవీ విద్యార్థినులకు, బ్రాహ్మణ వీధిలోని అభ్యుదయ పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్లు వేసినట్టు ఆయన చెప్పారు. మరో 4 పాఠశాలల విద్యార్థులకు వేయాల్సి ఉందన్నారు. ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారించవచ్చని తెలిపారు.

తల్లిపాలలో అధిక పోషకాలు





ర్యాలీ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, కుర్చీలు అందిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు

ఇచ్ఛాపురం: తల్లిపాలలో అధిక పోషకాలు ఉంటాయని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారి కె.నాగమణి తెలిపారు. గురువారం ఐసీడీఎస్ కార్యాలయంలో అంగన్‌వాడీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తల్లిపాల విశిష్టతను బాలింతలకు వివరించాలన్నారు. బిడ్డ జన్మించిన గంటలోపు తల్లిపాలు అందించవచ్చన్నారు. దీనివల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అన్ని గ్రామాల్లో ర్యాలీ చేపట్టి తల్లిపాల ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు మంగమ్మ, జయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రీస్కూల్‌కి 100 కుర్చీల వితరణ

బెల్లుపడలోని అంగన్‌వాడీ ప్రీస్కూల్‌కు 100 కుర్చీలను పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడేసి అంగన్‌వాడీ కేంద్రాలను మెర్జ్ చేసి ఒక స్కూల్‌గా చేయడం మంచిదే అన్నారు. పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు ఉషారాణి, ఈశ్వరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారుల ఫోన్‌నెంబర్లు

తహసీల్దార్:	
ఉమామహేశ్వరరావు	9440971644
ఈవోపీఆర్‌డీ	
డి.సుదర్శనరావు	9490655182
ఎంఈవో	
ధనుంజయ మజ్జి	9849860156
ఏఈ (హౌసింగ్)	
కె.కృష్ణారావు	7093930229
ఏఈ (విద్యుత్‌శాఖ)	
వీర్రాజు	9440812439
ఏవో (వ్యవసాయం)	
పి.నవీన్	8096696702
హెచ్‌వో (ఉద్యానవనశాఖ)	
శంకర్‌దాస్	7995086808
పశు వైద్యాధికారి	
వి.రమణ	7680830777
ఏఈఈ (ఆర్అండ్‌బీ)	
బి.రవికాంత్	9440459129
ఏపీవో (ఎన్ఆర్‌జీఎస్)	
కె.భాస్కరరావు	8790007186
ఏపీఎం (వెలుగు)	
ఎం.చక్రపాణి	8008803898
జేఈ (పంచాయతీరాజ్)	
కె.కృష్ణారావు	9400365869

- కవిటి

వైద్య సమాచారం

కవిటి మండలం బొరివంక పీహెచ్‌సీ పరిధిలోని బి.జి.పుట్టుగ, కుసుంపురం, పాత వరక గ్రామాల్లో శుక్రవారం చందన్న సంచార వైద్య సేవలు అందించనున్నట్టు సంబంధి అధికారులు తెలిపారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేస్తామని, ఈ సేవల ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారులు కోరారు.

గ్యాస్ సమాచారం

● సోంపేట శ్రీ సాయి ఏజెన్సీలో ఈ నెల 4న గ్యాస్ బుకింగ్ చేసుకున్న పట్టణ వినియోగదారులకు 5న, రూరల్ ప్రాంత వినియోగదారులకు 6న గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు తెలిపారు.

● ఇచ్ఛాపురం సిద్ధభైరవి గ్యాస్ ఏజెన్సీ ద్వారా మండలంలోని శాసనాం, అరకభద్ర, టి.బరంపురం, జగన్నాథపురం, అయ్యావారిపేట, లొద్దపుట్టి, మశాఖపురం గ్రామాల్లో శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తామని ఏజెన్సీ ప్రతినిధులు వెంకటేష్, రామకోటి తెలిపారు.

సినిమాలు

సోంపేట
శ్రీనివాస... గౌతమ్‌నంద
శివ...... ఫిదా

ఇచ్ఛాపురం
పూర్ణ .... ఫిదా
శ్రీమణికంఠ... గౌతమ్‌నంద

కవిటి
మహాలక్ష్మి.. గౌతమ్‌నంద
అశోక్..... ఫిదా

‘అన్ని వీధుల్లో సీసీ రోడ్లు నిర్మిస్తాం’

ఇచ్ఛాపురం : మున్సిపాల్టీలోని అన్ని వీధుల్లో సీసీ రోడ్లు నిర్మిస్తామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. గురువారం పదో వార్డు పరిధిలోని పెద్దాకుల వీధిలో లక్ష రూపాయలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. పనులు నాణ్యతగా ఉండడంతో పాటు సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారుడికి సూచించారు. లేదంటే బిల్లులను నిలుపుదల చేస్తామన్నారు. పనులను పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కమిషనర్ రవిబాబు, వార్డు ప్రతినిధి నందికి జాని, తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సూచనలిస్తున్న వ్యవసాయ అధికారులు

జింకు లోపాన్ని నివారించుకోండి

బొనమాలి(కంచిలి): సాగు భూముల్లో జింకు లోపాన్ని రైతులు నివారించుకోవాలని సోంపేట వ్యవసాయ సంచాలకుడు టి.వెంకటేష్ సూచించారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో బోనమాలిలో పంట పొలాలను ఆయన గురువారం పరిశీలించారు. ఎకరాకు 20 కేజీల జింకుని ఇసుకలో కలిపి దమ్ములో వేసుకోవాలన్నారు. రాయితీపై జింకు అందిస్తున్నామని, కావలసిన రైతులు స్థానిక వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి కిరణ్‌వాణి, ఏఈవో డి.శంకరరావు, ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



ర్యాలీ చేస్తున్న మున్సిపల్ ఛైర్‌పర్సన్, అంగన్‌వాడీ కార్యకర్తలు

ఇచ్ఛాపురం : తల్లిపాలను బిడ్డకు పట్టడం శ్రేయస్కరమని, దీనివల్ల పిల్లలు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి అన్నారు. గురువారం బెల్లుపడ సెక్టార్ పరిధిలోని మూడు అంగన్‌వాడీ సెంటర్లను కలిపి ప్రీస్కూల్‌గా ఏర్పాటు చేశారు. అనంతరం తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు జరిపించారు. ఛైర్‌పర్సన్ రాజలక్ష్మి మాట్లాడుతూ, అంగన్‌వాడీ ప్రీస్కూల్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలోనే మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఉషారాణి, ఈశ్వరి తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం బెల్లుపడ వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవిబాబు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

ఇచ్ఛాపురం : మున్సిపల్ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ కమిషనర్ రవిబాబుకు గురువారం మున్సిపల్ ఉపాధ్యాయులు వినతిపత్రం అందజేశారు. ఏపీటీఎఫ్ పిలుపు మేరకు స్థానిక ఉపాధ్యాయ సంఘ నాయకులు మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. పురపాలక పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమం కూడా కొనసాగించాలని కోరారు. ఉపాధ్యాయులను జిల్లా యూనిట్‌గా చేసి పదోన్నతులు, బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేశారు. పీఈటీలు, భాషా పండితుల అప్‌గ్రేడ్ చేయడంతో పాటు ఉమ్మడి సర్వీసు నిబంధనలు వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ధనలక్ష్మి, ప్రేమ్‌కుమార్, నీలాచలం, ధనుంజయరావు, ఉపాధ్యాయులు డి.సూర్యనారాయణ, రాంబాబు, భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్ కు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయులు

ఇసకలపాలెంలో తాగునీటి కష్టాలు

● ఉద్దానం పథకం నుంచి సరఫరా కాని నీరు
● రుషికుద్ద వద్ద దెబ్బతిన్న పైపులైన్లు ● పాడైన ట్యాంక్ పైకప్పు




దిష్టిబొమ్మలా తాగునీటి ట్యాంక్

ఇస్కలపాలెం (సోంపేట): తీరప్రాంతమైన ఇసకలపాలెంలో దాహం కేకలు మిన్నంటాయి. సుమారు వెయ్యిమంది జనాభా ఉన్న ఈ గ్రామాన్ని తాగునీటి సమస్య వేధిస్తోంది. మాణిక్యపురంలోని ఉద్దానం ట్యాంకు నుంచి ఈ గ్రామానికి నెల రోజులుగా నీరందడంలేదు. దీంతో మత్స్యకారులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సముద్రతీర ప్రాంతం కావడంతో బావులు, బోర్లు నుంచి ఉప్పునీరు వస్తుందని, ఆ నీటిని తాగలేకపోతున్నామని వాపోతున్నారు. రుషికుద్ద వద్ద ఉద్దానం పైపులైన్ పాడవడంతో తమ గ్రామానికి నీరు రావడంలేదు చెబుతు న్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఉద్దానం పైపులైన్ బాగు చేసి తాగునీటిని సరఫరా చేయాలని మత్స్యకా రులు కోరుతున్నారు.

శుభ్రతకు నోచుకోని ట్యాంకు

గ్రామంలోని ట్యాంకు పైకప్పు పాడవడంతో ట్యాంకులోకి చెత్తాచెదారం చేరిపోతుంది. అలాగే పక్షులు కూడా లోపలకు వెళ్లి వ్యర్థాలను విడిచిపెడుతుండడంతో నీరు కలుషితమవుతుంది.ఈనీటిని తాగి ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా ట్యాంకుని శుభ్రంచేయాలని కోరుతున్నారు.





ట్యాంక్‌పై రంధ్రం పడిన దృశ్యం(ఇన్‌సెట్లో), ట్యాంక్ లోపల చేరిన చెత్తాచెదారం

నిత్యం పైపులైన్లు దెబ్బతింటున్నాయి..



మా గ్రామానికి వచ్చే ఉద్దానం పైపులైన్లు ఎప్పటికప్పుడే దెబ్బతింటున్నాయి. దీంతో గ్రామంలోని ట్యాంక్ నీరు సరఫరా కావడం లేదు. నెల రోజుల నుంచి తాగునీరు అందడం లేదు. కనీసం సంబంధిత పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా పైపులైన్ బాగుచేయాలి.

-వంక రాజు, ఇస్కలపాలెం

తాగునీటికి ఇబ్బందులే



గత నెలరోజులుగా ఉద్దానం పథకం నుంచి తమ గ్రామంలోని ట్యాంక్‌కి నీరు చేరడం లేదు. పైపులైన్లు పాడడంతో చుక్కనీరు కూడా సరఫరా కావడం లేదు. దీంతో తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. గ్రామంలోని బోర్లు, బావుల నుంచి ఉప్పునీరు వస్తుండడంతో తాగడానికి పనికి రావడం లేదు. ఇప్పటికైనా ఉద్దానం పథకం నుంచి నీటిని అందించేందుకు చర్యలు చేపట్టాలి.

-బి.బాబూరావు, మాజీ సర్పంచ్

రేపు విద్యుత్ అంతరాయం

ఇచ్ఛాపురం : మున్సిపాల్టీలోని ఏఎస్‌పేట, పురుషోత్తపురం, రత్తకన్న, గ్రామాలతో పాటు మండలంలోని బెనుగానిపేట, మండపల్లి, మశాఖపురం, ఈదుపురం, కొఠారి, బూర్జపాడు, కేశుపురం, లొద్దపుట్టి, తులసిగాం, ధర్మపురం గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఏఈ రవిశంకర్ తెలిపారు. 33కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు కరెండ్ ఉండదని, ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఓశాంతి మందిరంలో రక్షా బంధన్ వేడుకలు

కవిటి : స్థానిక ఓంశాంతి మందిరంలో రక్షాబంధన్, కృష్ణాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారీలు వరలక్ష్మి, రమాక్క, కిరణక్క, జయలక్ష్మి మాట్లాడుతూ, దేశ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. నిస్వార్థంగా, కల్లాకపటం లేని ప్రశాంత జీవితం గడపాలని తెలిపారు. అన్నాచెల్లెల బంధానికి ప్రతీక రక్షాబంధన్ అన్నారు. కార్యక్రమంలో కవిటి ఈశ్వరీ, తదితరులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న బ్రహ్మకుమారీలు

భూ సమస్యల పరిష్కారమే లక్ష్యం



రైతులకు పాస్ పుస్తకాలు అందిస్తున్న అధికారులు

ఇచ్ఛాపురం: భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్రసాద్ రౌలో అన్నారు. గురువారం మండలంలోని కొళిగాం, బొడ్డకాళి గ్రామాల్లో రెవెన్యూ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూసమస్యలపై రైతుల నుంచి ఫిర్యాదులు స్వీకరించి వారికి సలహాలు, సూచనలు అందిస్తున్నామన్నారు. అడంగళ్, 1బీ, ఈపాస్ పుస్తకాలు, పట్టాదారు పుస్తకాల్లో తప్పులు పడితే సరిదిద్దుతామన్నారు. అనంతరం పలువురు రైతులకు ఈ పాస్ పుస్తకాలు, అడంగళ్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ తవిటినాయుడు, వీఆర్వోలు పాల్గొన్నారు.

ఆక్రమణల తొలగింపు

ఇచ్ఛాపురం : స్థానిక ప్రభుత్వాసుపత్రి కొత్త గేటు వద్ద అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణాలను మున్సిపల్ అధికారులు గురువారం తొలగించారు. మున్సిపల్ స్థలాలను ఆక్రమిస్తే కేసు లు నమోదు చేస్తామని కమిషనర్ రవిబాబు హెచ్చరించారు.



దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 4, 6


మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): బోధన, రవాణా రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సాంకేతిక కోర్సుల్లో చేరేందుకు చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కీలక సమాచారం అందుకుంటారు.


వృషభరాశి: (ఏప్రిల్21-మే20): రుణప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్ వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఇంటికి అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. కుటుంబ సభ్యుల ఆరోగ్యం కలవరపెడుతుంది.


మిథునరాశి:(మే21-జూన్21): జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు, సంభాషణలు ఉల్లాసం కలిగిస్తాయి. భాగస్వామ్యాలు లాభిస్తాయి. విలువైన డాక్యుమెంట్లు కనిపించకుండా పోయే ప్రమాదం ఉంది.


కర్కాటకరాశి:(జూన్22-జూలై23): అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, సేవల రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఉద్యోగ ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశాలున్నాయి.



సింహరాశి:(జూలై 24-ఆగస్ట్23): విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ఎంతో కాలంగా వాయిదా పడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. ఇంట్లో వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ వ్యవహారాల కారణంగా అ శాంతికి గురవుతారు



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యార్థులకు శుభప్రదం. విలువైన పత్రాలు అందుకుంటారు. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. ప్రియతములతో ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. రవాణా, బోధన రంగాల వారికి కొంత నిరుత్సాహకరంగా ఉంటుంది.


వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. అదనపు ఆదాయం సమకూర్చుకుంటారు. బ్యాంకులు, చిట్‌ఫండ్‌ల రంగాల వారికి నిరుత్సాహకరంగా ఉంటుంది.


ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. కొత్త వ్యూహాలను సమర్థవంతంగా అమలు చేయగలుగుతారు. కళలు, సాహిత్యం, బోధన రంగాల వారికి ప్రోత్సాహకరం. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.


మకరరాశి(డిసెంబర్22-జనవరి21): పైచదువులు, విదేశీ ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రుణాలు మంజూరవుతాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు. గతం గుర్తు చేసుకుంటారు. ఆరోగ్యం మందగించే అవకాశం ఉంది.


కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. వేడుకల్లో బంధుమిత్రులను కలుసుకుంటారు. షాపింగ్‌కు అనుకూలం. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.


మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల ఆరోగ్యం కొంత కలవరపెడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సర్దుపాట్లు!

(మొదటి పేజీ తరువాయి)

దూసుకుపోతుంటే... నైపుణ్యమున్న బోధనా సిబ్బంది, ఇతర సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ కళాశాలల్లో ఈ తరహా సమస్యలు రాజ్యమేలుతున్నాయి. అధికారులు అదిగో... ఇదిగో అంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఇప్పటివరకూ ఉచిత పాఠ్యపుస్తకాలు ముద్రణకు నోచుకోలేదు. ఇంటర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగా ఇవ్వాలని 2015లో నిర్ణయించారు. ఆ ఏడాది మాత్రమే పూర్తిస్థాయిలో ముద్రించారు. ఆ తర్వాత ఒక్క పుస్తకం కూడా జిల్లాకు చేరలేదు.

బోర్డు అధికారుల చొరవతో...

పాఠ్య పుస్తకాలు అందని పరిస్థితిలో విద్యార్థులు తాత్కాలిక సర్దుబాటు చేసుకుంటున్నారు. పాత పుస్తకాలను వాడుకోవాల్సిన అనివార్య పరిస్థితి తలెత్తింది. ఇప్పటికే ఇంటర్ ద్వితీయ సంవత్సరం రిలీవ్ అయిన వారి నుంచి పుస్తకాలు సేకరించి రెండో సవంత్సరానికి వచ్చిన వారికి అందించారు. ద్వితీయ సంవత్సరానికి వచ్చిన వారి నుంచి సేకరించి కొత్తవారికి అందిస్తున్నారు. ఇలా సర్దుబాటు చేసినప్పటికీ పూర్తిగా అందరికీ చాలని పరిస్థితి. కొత్త పుస్తకాలు లేని పరిస్థితుల్లో జిల్లా ఇంటర్ బోర్డు అధికారులు తీసుకున్న చొరవ అభినందనీయమే.

వాస్తవమే.. సర్దుబాటు చేశాం

ఈ ఏడాది ఇంటర్ బోర్డు నుంచి పాఠ్యపుస్తకాలు రాకపోవడం వాస్తవమే. అక్కడ కొన్ని సమస్యలున్నాయి. అయినా జిల్లాలో అన్ని కళాశాలల్లో ఇబ్బంది ఎదురవకుండా సాధ్యమైనంత రీతిలో సర్దుబాటు చేశాం. జిల్లాకు దాదాపు 60 వేల పుస్తకాలు అవసరం. వస్తాయని ఎదురుచూస్తున్నాం.

- బొడ్డేపల్లి మల్లేశ్వరరావు,
వృత్తివిద్యాశాఖాధికారి, శ్రీకాకుళం

కానీ ఇది శాశ్వత పరిష్కారం కానేకాదు. కొత్త పుస్తకాలు అందజేయడంలో బోర్డు వైఫల్యం చెందింది. మిత్రులతో సర్దుబాటు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు పూర్తిగా పుస్తకాలు లేని పరిస్థితుల్లో మిత్రులతో సర్దుబాటు చేసుకుంటున్నారు. తరగతి గదిలో చెప్పిన అంశాలను రాసుకుని ఇంటివద్ద చదువుకుంటున్నారు. ఒక్కోసారి అర్థం కాని పరిస్థితుల్లో ఇబ్బంది పడుతున్నారు. పాఠ్యాంశాలు పూర్తిగా అవగతమవాలంటే పాఠ్య పుస్తకాలు తప్పనిసరి. కానీ పేద విద్యార్థులు బహిరంగ మార్కెట్‌లో కొనుగులు చేసుకోలేరు. పాఠ్యపుస్తకాలు లేకుండా మంచి మార్కులు తెచ్చుకోవడమూ కష్టమే. ఈ ఏడాది పుస్తకాలు రావడం దాదాపు అసాధ్యమని ఇంటర్ బోర్డు వ్యవహారాలపై సంపూర్ణ అవగాహన ఉన్న కొందరు విశ్రాంత అధికారులు చెబుతున్నారు.

దీర్ఘకాలిక సెలవులో కవిటి ఎంపీడీవో

● రాజకీయ ఒత్తిళ్లే కారణం!

● ఆధిపత్య పోరుతో ఉద్యోగుల ఇరకాటం

కవిటి : ఇచ్ఛాపురం నియోజకవర్గం కవిటి మండలంలో నేతల ఆధిపత్య పోరు ఉద్యోగులను ఇరకాటంలో పెడుతోంది. ఇటీవల అధికార పార్టీలో నెలకొన్న వివాదాలు ప్రత్యక్షంగానో... పరోక్షంగానో తమపై ప్రభావం చూపుతున్నాయని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇవి చినికి చినికి గాలివానగా మారి.. కవిటి ఎంపీడీవోఎస్. చిరంజీవిరావు ఏకంగా దీర్ఘకాలిక సెలవుపై వెళ్లేందుకు కారణమయ్యాయి. స్థానిక ఎమ్మెల్యే వర్గానికి... ఎంపీపీ భర్తకు మధ్య విభేదాలు తీవ్రస్థాయికి చేరుకోవడంతో ఉద్యోగుల పరిస్థితి ముందు నుయ్యి.. వెనుక గొయ్యి చందాన తయారయింది. ఎమ్మెల్యే అశోక్, ఎంపీపీ కిరణ్‌కుమారి, ఆమె భర్త జయప్రకాష్ అంతా తెలుగుదేశం పార్టీకి చెందిన వారే. ఎంపీపీ ఎన్నికల నాటి నుంచి సఖ్యతగా మెలిగిన వారే. ఎంపీపీ ఎన్నిక సమయంలో చేసుకున్న జంటిల్‌మెన్ ఒప్పందం ఇప్పుడు వీరిని రెండు వర్గాలుగా విడదీసింది. ప్రస్తుత ఎంపీపీ బి.కిరణ్‌కుమారి, ఉపాధ్యక్షుడు హెచ్. భీమారావుల మధ్య ఎంపీపీ పదవి చెరిసగం కాలం పంచుకోవాలన్నది ఒప్పందం. ఈ మేరకు రెండున్నరేళ్లు పూర్తయ్యాక ప్రస్తుత ఎంపీపీ ఒప్పందాన్ని ఉల్లంఘించారన్నది ఎమ్మెల్యే వర్గీయుల ఆరోపణ. దీంతో ఎమ్మెల్యే, ఎంపీపీ భర్తల మధ్య విభేదాలు పొడసూపాయి. ఫలితంగా కొన్నాళ్ల క్రితం మండల పరిషత్ సాధారణ సమావేశంలో ఇరువర్గాల వారు కుర్చీలతో కొట్టుకునేదాకా పరిస్థితి వెళ్లింది. ఆ తర్వాత ప్రతి చిన్న విషయంలోనూ పంతం నెగ్గించుకునేందుకు ఇరువర్గాల వారూ ప్రయత్నాలు ప్రారంభించారు. ఇది అధికారులపై తీవ్ర ప్రభావం చూపుతోందనే వాదనలు ఉన్నాయి. చిన్నా, చితక ఉద్యోగుల నియామకం, పనుల కేటాయింపు, నిధుల వర్గీకరణ, పింఛన్లు, కొత్తఇళ్ల మంజూరు తదితర ప్రభుత్వ పథకాల అమలు విషయంలో ఆధిపత్యం నిలుపుకునేందుకు ఇరువర్గాల వారూ ఉద్యోగులపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే ఈ వ్యవహారం ముదిరి పాకాన పడి ఎంపీడీవో ఎస్.చిరంజీవిరావుపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. దీంతో ఆయన గురువారం నుంచి దీర్ఘకాలిక సెలవు పెట్టి వెళ్లిపోయారు. ఉపాధి హామీ పథకంలో సైతం ఒత్తిళ్ల ప్రభావం కనిపించింది. గతంలో సస్పెండైన ఫీల్డ్ అసిస్టెంట్లు కోర్టును ఆశ్రయించి నియామక ఉత్తర్వులు తెచ్చుకున్నారు. వీరి పునర్నియామకానికి రాజకీయ ఒత్తిడితోనే జాప్యం జరిగినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంలో ఎంపీడీవోపై తీవ్ర ఒత్తిడి పడిందని, దీంతోనే ఆయన ఈ విషయాన్ని సన్నిహితుల వద్ద ప్రస్తావించారని సమాచారం. వారి సలహా మేరకే దీర్ఘకాలిక సెలవు నిర్ణయం తీసుకున్నారని తెలుస్తోంది. దీనిపై ఎంపీడీవోను వివరణ కోరగా... వ్యక్తిగత కారణాలతో సెలవుపై వెళ్తున్నట్లు తెలిపారు.

వివాహిత ఆత్మహత్య

● అత్త వేధింపులే కారణం?


ఉరి వేసుకుని మృతిచెందిన ఊహారాణి

ఆమదాలవలస: అత్తింటి వేధింపులకు అబల బలయిపోయింది. ఆమదాలవలస పట్టణం 17 వవార్డు పూజారిపేటలో నివాసముంటున్న నక్క ఊహారాణి (26) ఫ్యానుకు ఉరివేసుకుని గురువారం ఆత్మహత్యకు పాల్పడింది. ఆరేళ్ల కిందట కోటబొమ్మాళి మండలం బేగి నర్సాపురం గ్రామాని కి చెందిన ఊహారాణితో వివాహం జరిగింది. భర్త రాజేంద్రరెడ్డి, అత్త వరలక్ష్మీతో కలిసి నివాసముంటున్నారు. అత్త అక్కులపేట పశువైద్యకేంద్రంలో పని చేస్తుండగా, భర్త ప్రైవేటు పాఠశాల బస్సులో విధులు నిర్వహిస్తున్నాడు. అత్తా కోడళ్ల మధ్య తరచూ గొడవలు చోటు చేసుకుండేవి. ఈ మేరకు పోలీసులను కూడా ఆశ్రయించినట్టు స్థానికులు చెబుతున్నారు. గురువారం ఉదయం కూడా ఇదే తరహాలో అత్త, కోడళ్ల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఊహారాణికి ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు జశ్వంత్ ప్రైవేటు పాఠశాలలో చదువుతున్నాడు. అతడికి చివరిసారిగా గోరుముద్దలు తినిపించి, చిన్న కుమారుడు మోక్షిత్‌ను నిద్రలోకి పంపి తాను శాశ్వత నిద్రలోకి జారుకుంది. సాయంత్రం విధుల నుంచి తిరిగి వచ్చి కుటుంబ సభ్యులకు ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతిచెందిన ఊహారాణి కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఈ సంఘటనపై మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వాసు దేవరావు తెలిపారు.

షరతులకు అంగీకరిస్తే.... సర్వేకు సరే

● రైతులకు హామీ ఇవ్వలేని అధికారులు

కొమ్ము వలస(ఎల్ఎన్‌పేట): వంశధార పేజ్-2 ప్రాజెక్టుకు అనుసంధానంగా హైలెవెల్ కెనాల్‌కు సంబంధించిన భూములకు సర్వే చేసేందుకు వచ్చిన అధికారులను కొమ్ము వలస, గొట్టిపల్లి గ్రామాల రైతులు ఆర్.సింహాచలం, రెడ్డి లక్ష్మణరావు, పి.ధర్మారావు, ఎస్.అప్పలనాయుడు, పి.అప్పలనాయుడుతో పాటు మరికొంత మంది అడ్డుకున్నారు. వంశధార ఈఈ ఎంఎ సీతారామనాయుడు, ఎస్‌బీసీ గోవర్దనరావులతో పాటు మరికొంత అధికారులకు కొన్ని షరతులు తెలియజేశారు. గురువారం గ్రామానికి వచ్చిన ఇంజినీరింగ్ అధికారులు హైలెవల్ కెనాల్‌లో భూములు పడిన రైతులతో సర్వే చేసేందుకు మాట్లాడారు. భూములకు సంబంధించి గతంలో ఇచ్చిన నష్టపరిహారం కంటే అధికంగా ఇవ్వాలని, జనవరి వరకు భూముల్లో ఎలాంటి యంత్రాలతో పనిచేయకుండా వేసిన పంటలు చేతికందే వరకు కెనాల్‌కు సంబంధించిన పనులు చేయరాదని రాతపూర్వకంగా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో అధికారులు ఆ రైతులకు కచ్చితమైన హామీని ఇచ్చేందుకు వెనుకాడారు. కొంతమంది గ్రామస్థాయి నాయకులు ప్రభుత్వవిప్ కూన రవికుమార్ తో ఫోన్‌లో మాట్లాడి రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ఉండేలా అధికారులు సర్వే చేసేందుకు ముందుకు రావాలని చెప్పారు. సుమారు గంట సమయం రైతులతో అధికారులు సంప్రదింపులు జరిపినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో అధికారులు వెనుదిరిగారు. వీరితోపాటు డీఈ ఎ.మురళీమోహన్, ఎస్‌డీసీ కృష్ణవేణి, జేఈలు జగదీష్, ఎస్.దిలీప్ పాల్గొన్నారు.

ఆగడాలకు చెక్!

● జన్మభూమి కమిటీలు రద్దు


● సక్రమంగా పనిచేయడం లేదని సర్కారు నిర్ణయం

● జిల్లాలో 1300 కమిటీలపై వేటు

టెక్కలి : 'జన్మభూమి కమిటీ'ల పేరుతో రాజకీయాలు..పైరవీలు చేస్తున్న వారికి ప్రభుత్వం షాకిచ్చింది. ఈ సభ్యుల పనితీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో కమిటీలను రద్దుచేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారు. ఫలితంగా పంచాయతీ, మండల, మున్సిపాల్టీ, డివిజన్, జిల్లాస్థాయిలో సుమారు 8,782 మంది జన్మభూమి కమిటీ సభ్యులు పదవికి దూరమవుతున్నారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తరువాత జీవోనెం.135/సెప్టెంబరు 2014న జన్మభూమి కమిటీలను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీ, మండల, జిల్లాస్థాయిల్లో ఏడుగురు సభ్యులు చొప్పున జన్మభూమి కమిటీలను నియమించారు. వీరికి ప్రభుత్వం పెద్దఎత్తున అధికారాలను కట్టబెట్టింది. ఆ అధికారాలు ఉపయోగించుకొని జన్మభూమి కమిటీ సభ్యులు పలుచోట్ల అక్రమాలకు పాల్పడటంతో వీటి తీరుపై పెద్దఎత్తున విమర్శలు చెలరేగాయి. ఒక దశలో రాష్ట్ర ప్రభుత్వం జన్మభూమి కమిటీ సభ్యులకు గౌరవవేతనాలు ఇచ్చేందుకు కూడా సిద్ధపడింది. ఈ తరుణంలో కొన్నిచోట్ల పూర్తిగా ఇవి పనిచేయకపోగా... మరికొన్ని చోట్ల సభ్యులు బరితెగించి అడ్డగోలు నిర్ణయాలు తీసుకున్నారు. క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందించేందుకు ఉద్దేశిచిన కమిటీలకు ప్రాధాన్యం కల్పిస్తే... నియమాలను అనేకచోట్ల తుంగలోకి తొక్కారు. పింఛన్ల మంజూరు మొదలుకొని నీరు-చెట్టు పనులు , గృహ లబ్ధిదారుల ఎంపిక, దీపం కనెక్షన్లు, రుణాల మంజూరుకు ఎంపిక.. ఇలా ఏ పని చేయాలన్నా జన్మభూమి కమిటీ సభ్యులదే కీలకపాత్ర కావడంతో వీరికి ప్రాధాన్యత పెరిగిపోయింది. ఫలితంగా జన్మభూమి కమిటీలు చెప్పిందే వేదం.. చేసిందే పని తరహాగా పరిస్థితి మారిపోయింది. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోయింది. అనేకచోట్ల అర్హులు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. కమిటీల సభ్యులు కర్రపెత్తనం చెలాయిస్తుండటంతో విపక్షాలు స్వరం పెంచాయి. అయినా 35 నెలలు కమిటీలు తమ హవా కొనసాగించాయి. దీంతో ఇక ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి తేల్చివేయడంతో ఒక్కసారిగా కమిటీలన్నీ రద్దయ్యాయి. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

టంగ్ ట్విస్టర్స్

1.There those thousand thinkers were thinking how did the other three thieves go through.
2. Rory the warrior and Roger the worrier were reared wrongly in a rural brewery.
3.Green glass globes glow greenly.



సూక్తి

నీ సందేహం తీర్చడానికి ఎవరూ లేనప్పుడు నీ అనుభవమే నీకు మార్గదర్శి

చుక్కలు కలపండి



గోల్ఫ్ సాధించాడు

హరియాణాలోని పానిపట్‌కు సమీపంలో 'ఇస్రానా' గ్రామం ఉంటుంది. ఆ గ్రామంలో అడుగుపెడితే.. యువకులంతా కుస్తీపట్లలో మునిగిపోయి ఉంటారు. కానీ ఓ కుర్రాడు మాత్రం గోల్ఫ్ స్టిక్ పట్టుకుని పచ్చిక మైదానంలో సాధన చేస్తుంటాడు. అతడి పేరే 'శుభమ్ జగ్లాన్'. చిన్న గ్రామంలో పుట్టిన ఆ కుర్రాడు, ప్రపంచ గోల్ఫ్ వేదికలపై సత్తా చాటుతున్నాడు. గోల్ఫ్ క్రీడలో దూసుకెళ్తున్న శుభమ్ ఇప్పటికే 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.





పానిపట్‌లోని ఇస్రానాలో ఎక్కువమంది రెజ్లింగ్ సాధన చేస్తుంటారు. శుభమ్ జగ్లాన్ కుటుంబ సభ్యుల్లో కూడా రెజ్లింగ్‌లో పట్టు సాధించిన వారున్నారు. కానీ శుభమ్ మనసు మాత్రం మట్టికోర్టు దాటి.. పచ్చిక మైదానం వైపు ఆలోచించింది. గోల్ఫ్ ఆటపై మక్కువ పెంచుకున్నాడు. సరిగ్గా అదే సమయంలో కపూర్‌సింగ్ అనే ఓ ఎన్‌ఆర్‌ఐ 'ఇస్రానా'లో గోల్ఫ్ అకాడమీని ప్రారంభించాడు. ఐదేళ్ల వయసులో గోల్ఫ్‌ను సాధన చేయడం ప్రారంభించాడు శుభమ్. రోజు రోజుకూ ఆటలో రాటుదేలుతూ జాతీయ, అంతర్జాతీయ గోల్ఫ్ టోర్నీల్లో సత్తా చాటాడు. ఇప్పటి వరకు దాదాపు 100కు పైగా టోర్నీల్లో విజేతగా నిలిచాడు.

"ఓ రోజు మా తాతయ్య మా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన గోల్ఫ్ అకాడమీకి నన్ను తీసుకు వెళ్లాడు. అకాడమీ యజమాని కపూర్‌సింగ్‌తో నన్ను చేర్చుకోమని చెప్పాడు. అందరిలా నేను కూడా రెజ్లర్‌లా కాకుండా, మరేదైనా సాధించాలనే ఉద్దేశంతోనే ఆయన నన్ను గోల్ఫ్ అకాడమీలో చేర్చాడు. కానీ రెండు నెలల్లోనే ఆ అకాడమీని మూసివేశారు. గోల్ఫ్‌లో నా ప్రతిభను గమనించిన కపూర్ సార్, ఊరి నుంచి తిరిగి వెళ్తూ మా నాన్నతో నన్ను ప్రోత్సహించమని చెప్పారు. దాంతో మా ఇంటి వెనుక ఉన్న కొద్ది స్థలాన్ని నాన్న బాగు చేసి, గోల్ఫ్ మైదానంలా తీర్చిదిద్దారు. ఓ కంప్యూటర్ కొనిచ్చి, యూట్యూబ్‌లో వీడియోలు చూస్తూ, గోల్ఫ్ ఆటను నేర్చుకోమన్నారు. వారాంతాల్లో కర్నాల్ గోల్ఫ్ కోర్సుల వద్దకు నన్ను తీసుకెళ్లేవారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన 'ఢిల్లీ గోల్ఫ్ క్లబ్'కు ఓ రోజు ప్రత్యేకించి నన్ను తీసుకు వెళ్లారు నాన్న. దాని వ్యవస్థాపకుడు అమిత్ లుత్రాను కలిసి, నా గురించి వివరించారు. నా ఆటతీరును పరిశీలించిన ఆయన నన్ను వాళ్ల క్లబ్‌లో చేర్చుకున్నారు. అదే నా జీవితంలో మలుపు తీసుకు వచ్చింది. అంతే కాదు నాన్న నన్ను ఢిల్లీలోని 'లక్ష్మణ్ పబ్లిక్ స్కూల్లో' చేర్పించాడు.నా మకాం ఢిల్లీకి మారింది. ఉదయం స్కూల్లో పాఠాలు, సాయంత్రం గోల్ఫ్ క్లబ్‌లో సాధన. కొన్ని సంవత్సరాలుగా ఇదే నా జీవితం. నేను సాధించిన విజయాలు నాన్న కష్టాన్ని మరిపించాయి. అవి నాన్నను ఎంతో సంతోషపెట్టాయి'

- శుభమ్ జగ్లాన్

నవ్వుల్ నవ్వుల్

తల్లి : రవీ! తమ్ముడు ఎందుకు ఏడుస్తున్నాడు రా?
రవి : నేనే కొట్టానమ్మా!
తల్లి : ఎందుకు రా వెధవా!
రవి : నేనేం అడిగినా వాడు జవాబు చెప్పడం లేదు అమ్మా!
తల్లి : తమ్ముడికి ఇంకా మాటలు రాలేదు కదరా!
రవి : మరి ఆ మాట చెప్పొచ్చు కదమ్మా!
తల్లి : !!!!!!!!!!!!!!!!



మీకుతెలుసా?


'బీవర్' అనే జంతువు దంతాలు ఎప్పటికీ పెరుగుతూనే ఉంటాయి.



రంగులు నింపండి




బొమ్మ గీయండి



ఔనా!

- మనిషి తన జీవిత కాలంలో సుమారు 25 సంవత్సరాలు నిద్రకు కేటాయిస్తాడు.
- అందులో ఆరు సంవత్సరాలు కలలకే సరిపోతాయి. రోజుకు మూడు నుంచి ఏడు కలలొస్తాయట.
- నిద్ర లేచిన నిమిషం లోపే దాదాపు 90 శాతం కలలను మరిచిపోతాం.





శుభమ్ విజేతగా నిలిచిన ప్రధాన టోర్నీలు

ఎట్టకేలకు ముగించారు..


హాజరైన ఉపాధ్యాయులు

● ఉపాధ్యాయ బదిలీల కౌన్సెలింగ్‌కు తెర ● సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు: డీఈవో ● ఐటీడీఏ పరిధిలో బదిలీలు వాయిదా


ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న డీఈవో తదితరులు

(శ్రీకాకుళం సిటీ) : జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ గురువారంతో ముగిసింది. అదిగో.. ఇదిగో అంటూ సుదీర్ఘ కాలం సాగదీసిన ఈ ప్రక్రియను ఎట్టకేలకు పూర్తిచేశారు. ఉపాధ్యాయుల పెర్ఫార్మెన్స్ పాయింట్ల పేరిట ఉపాధ్యాయుల సమయం ఎంతో వృథాకావ డం, ఇతరత్రా కారణాలవల్ల బదిలీలు సుదీర్ఘంగా కొనసాగాయి. వెబ్‌కౌన్సెలింగ్ బదులుగా మాన్యువల్ కౌన్సెలింగ్ నిర్వహించాలని ఉపాధ్యాయులు డిమాండ్ చేయడంతో మాన్యువల్ లాంటి ఆన్‌లైన్ కౌన్సెలింగ్ విద్యాశాఖ చేపట్టింది. జూలై 22న ప్రారంభమైన కౌన్సెలింగ్ 31 నాటికి పూర్తికావాల్సి ఉండగా సాంకేతిక సమస్యలు, ఇతరత్రా సమస్యలు ఎదురుకావడంతో మరో నాలుగు రోజులు అదనంగా గడిచింది.

● ప్రధానోపాధ్యాయులతో ప్రారంభమైన బదిలీలు గురువారం సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులతో విజయవంతంగా నిర్వహించారు. ముందుగానే హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, తదితర బదిలీలు పూర్తికాగా గత నాలుగురోజులుగా సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులకు కౌన్సెలింగ్ చేపట్టారు. వీరి సంఖ్య ఎక్కువకావడంతో జిల్లావిద్యాశాఖ భారీగా కసరత్తు చేయాల్సి వచ్చింది. గురువారం రాత్రివరకు కొనసాగిన ఎస్జీటీల కౌన్సెలింగ్‌లో మొత్తం 3293 మంది బదిలీ అయ్యారు. వీరిలో చాలావరకు తమకు అనుకూలమైన ప్రదేశం లభించకపోవడంతో పనిచేసిన చోటే విధుల్లో కొనసాగేందుకు నిర్ణయించుకున్నారు.

● అందరి సహకారంతో పూర్తి

జిల్లా విద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ ఎన్ని సమస్యలు ఎదురైనా అందరి సహకారంతో బదిలీల ప్రక్రియ పూర్తిచేయగలిగామని పేర్కొన్నారు. ప్రారంభంలో కొంత తడబాటు, అయోమయం ఉన్నా సాంకేతిక నిపుణులసాయంతో వేగం పుంజుకుందన్నారు. బదిలీ సమయంలో పరిశీలకుడితోపాటు ముగ్గురు ఉపవిద్యాధికారులు, ఇతర విద్యాశాఖ సిబ్బంది రేయింబవళ్లు శ్రమించి కౌన్సెలింగ్‌లో భాగస్వాములయ్యారన్నారు. అలాగే ఉపాధ్యాయ సంఘాల సహకారం మరువలేనిదన్నారు. కలెక్టర్ ధనుంజయరెడ్డి సూచనలతో, జిల్లా యంత్రాంగం సహకారంతో ఈ భారీ ప్రక్రియ నిర్వహించామని వివరించారు.

● ఐటీడీఏ పరిధిలో బదిలీలు వాయిదా

సాధారణ ఉపాధ్యాయుల బదిలీల ప్రక్రియ పూర్తికాగా సీతంపేట ఐటీడీఏ పరిధిలో ఉన్న ప్రభుత్వ, మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్‌ను మొత్తం 54 మంది ఉపాధ్యాయులకు శుక్రవారం బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు జిల్లావిద్యాశాఖ నిర్ణయించింది. కానీ ఐటీడీఏ పీవో శివశంకర్ అందుబాటులో లేకపోవడంతో ఎప్పుడు నిర్వహిస్తారనేది డీఈవో తెలియజేస్తారు. కాగా పెండింగ్‌లో ఉన్న గ్రేడ్ -2 భాషాపండితుల పదోన్నతులు, బదిలీలప్రక్రియ మాత్రం ఈ నెల 5న యధావిధిగా జరగనుంది.


జాబితాలకోసం ఆరాటం


పిలుపుకోసం ఎదురుచూపులు..

425 గ్రామాల్లో పండ్ల తోటల పెంపకం

● డీఆర్‌డీఏ పీడీ కిషోర్‌కుమార్

సాయికాలనీ(పలాస): జిల్లాలో 425 గ్రామాలను ఎంపిక చేసి అందులో పండ్ల తోటల పెంపకానికి శ్రీకారం చుడుతున్నామని డీఆర్‌డీఏ ప్రాజెక్టు అధికారి జీసీ కిషోర్ కుమార్ అన్నారు. గురువారం సాయంత్రం సాయికాలనీ స్త్రీనిధి భవనంలో ఆయన వెలుగు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 5111 ఎకరాలను పండ్ల తోటలకు ఎంపిక చేశామని, పండ్ల తోటల పెంపకంలో జిల్లా రాష్ట్రంలో 7వ స్థానంలో నిలిచిందన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటేందుకు 868 కిలోమీటర్లు లక్ష్యం కాగా ఇప్పటి వరకూ 218 కిలోమీటర్లలో మొక్కలు నాటామన్నారు. జిల్లాలో కవి టి, వజ్రపుకొత్తూరు, వంగర, వీరఘట్టం మం డలాల్లో 11


మాట్లాడుతున్న పీడీ జీసీ కిషోర్‌కుమార్

59 రైతు ఉత్పత్తి సంఘాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి సంఘానికి రూ.10వేల చొప్పున బ్యాంకు ఖాతాలో జమ చేశామని, పశుగ్రాసం పెంపకానికి 310 ఎకరాలు రైతుల వద్ద లీజుకు తీసుకున్నామన్నారు. ప్రజల జీవన ప్రమాణం పెంపొందించడమే లక్ష్యంగా తమ శాఖ పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ ఆర్‌వి.రమణ, ఏపీఎం జాంభవతి, సిబ్బంది పాల్గొన్నారు.

5, 6 తేదీల్లో శాప్ అకాడమీలో ఎంపికలు

శ్రీకాకుళం సిటీ: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్(శాప్) అకాడమీలో రాష్ట్రస్థాయి ఎంపికలు ఈనెల ఐదు, ఆరో తేదీల్లో తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి బడి శ్రీనివాసకుమార్ గురువారం తెలిపారు. బాలికల విభాగంలో అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, జూడో, వెయిట్‌లిఫ్టింగ్ విభాగాల్లో ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. జిల్లా నుంచి ఎంపికైన ఆసక్తిగల బాలికలు ఈనెల 5న ఉదయం 8 గంటల్లోగా కాకినాడలోని నాగమల్లితోట జంక్షన్ వద్ద డీఎస్ఏ స్టేడియం వద్దకు చేరుకోవాలని కోరారు. వయస్సు ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డ్, టీసీ/మార్కులమెమో, స్పోర్ట్స్ అఛీవ్‌మెంట్ సర్టిఫికెట్లతో 15-18 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు ఈ ఎంపికల్లో పాల్గొనాలని పేర్కొన్నారు.

ఘనంగా ఆదిత్యుని కల్యాణం

అరసవల్లి: ప్రత్యక్ష దైవం ఆరోగ్యప్రదాత శ్రీసూర్యనారాయణ స్వామివారికి ఘనంగా కల్యాణం జరిగింది. గురువారం ఉదయం 8గంటలకు ఆలయం అనివెట్టి మండపంలో కల్యాణం ప్రారంభమైంది. ముందుగా స్వామివారి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కల్యాణ సేవ ప్రారంభమైంది. వేద మంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ ఉషా, ఛాయా, పద్మిని దేవేరీతలో వైభంగా కల్యాణం నిర్వహించారు. శ్రావణ శుద్ధ ఏకాదశి సందర్భంగా ఆలయ అర్చకులు ఇప్పిలి రంజీత్ శర్మ కల్యాణం నిర్వహించారు. ఈ సేవలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.

ఐటీడీఏ పాలక మండలి సమావేశం వాయిదా

శ్రీకాకుళం సిటీ: సీతంపేట సమగ్ర గిరిజన అభివృదిసంస్థ(ఐటీడీఏ) పాలక మండలి సమావేశం వాయిదా వేసినట్లు పీవో ఎల్.శివశంకర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుండడంతో సమావేశం మరో సారి నిర్వహిస్తామని పేర్కొన్నారు.

డీఎస్‌డీవో బదిలీ నిలుపుదల

శ్రీకాకుళం సిటీ: జిల్లా క్రీడల అభివృద్ధి అధికారిగా(డీఎస్‌డీవో) బాధ్యతలు నిర్వహిస్తున్న బి.శ్రీనివాస్‌కుమార్ బదిలీ నిలుపుదల చేశారు. ఈ మేరకు రాష్ట్ర క్రీడా పాధికార సంస్థ (శాప్) ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ నుంచి గురువారం ఉత్తర్వులు వెలువడ్డాయని శ్రీనివాస్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీనివాస్‌కుమార్‌కు కర్నూలు బదిలీ అయిన సంగతి విదితమే.

మురళీకృష్ణకు అరుదైన గౌరవం

● యువ శాస్త్రవేత్తగా ఎంపిక
● మగ్గూరు యువకుడి ఘనత

వంగర: కృషి ఉంటే మనుషులు రుషులవుతారని, ఏదైనా సాధించేందుకు కష్టాలు అడ్డు కావని నిరూపించాడు ఆ యువకుడు. పుట్టింది, పెరిగింది చిన్నపల్లెటూరే. చదివింది ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల్లోనే అయితే ఎక్కడ చదివితేనేమి, ఏమి సాధించాడనేది నిరూపించాడు వంగర మండలం మగ్గూరుకు చెందిన బొడ్డు మురళీకృష్ణ. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన 2016 ఆంధ్రప్రదేశ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో యువ శాస్త్రవేత్తగా ఎంపికైౌరా అనిపించాడు. మిగిలిన యువతీ, యువకులకు స్ఫూర్తిగా నిలిచాడు. ఎజ్జీ సైన్సు ఆఫ్ పాజిటివ్ సొల్యూషన్స్ టు ప్రాక్టినల్ ఆర్డర్ బౌండరీ వ్యాల్యూ ప్రోబ్లమ్స్ అనే అంశంపై పరిశోధనలు చేస్తూ పురస్కారానికి ఎంపికయ్యాడు. ఈయనకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నవంబర్ 7 న అమరావతిలో పురస్కారం అందజేస్తారని ఆయన తెలిపారు. ఇప్పటికే ఆంధ్రాయూనివర్సిటీ ఉపకులపతి 84 వ స్నాతకోత్సవంలో ఇటీవల పట్టాను అందించి ఘనంగా సత్కరించారు. కృష్ణ 20 వరకు అంతర్జాతీయ పరిశోధనలకు పలు ప్రశంసలు అందుకున్నాడు. మురళీకృష్ణ పనిచేస్తున్న మహారాజ కళాశాలలో సైతం కృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. సన్మాన సత్కారాలు అందించారు. కృష్ణ పదోతరగతి వరకు ఎంఎస్ఆర్‌పురం పాఠశాల, ఇంటర్మీడియట్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేయగా, తల్లిదండ్రులు గౌరమ్మ, త్రినాధలు కటిక పేదరికంతో కుటుంబ పోషణకు విశాఖ వలస వెళ్లి అక్కడ స్థిరపడ్డారు. అక్కడ కూలినాలి చేస్తూ కృష్ణను చదివించినట్లు ఆయన తెలిపాడు. తల్లిదండ్రుల కష్టాలను చూసిన మురళీకృష్ణ ఏదైనా సాధించాలనే తపనతో కష్టించి ఈ స్థితికి చేరినట్లు ఆయన తెలిపారు. ఈయనకు డాక్టరేట్ పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.


మురళీకృష్ణను సత్కరిస్తున్న ఏయూ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

టెక్కలిటౌన్: మండల పరిధి బొరిగిపేట గ్రామానికి చెందిన సంపతిరావు కాంతారావు గురువారం ద్విచక్రవాహనంపై టెక్కలి వచ్చి తిరిగి గ్రామానికి వెళ్తుండగా రామకృష్ణాపురం బ్రిడ్జి వద్ద అదుపు తప్పడంతో ప్రమాదానికి గురయ్యారు. గాయపడిన కాంతారావును 108 వాహనంలో టెక్కలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యుడు శ్రీనివాస్ ప్రథమ చికిత్స అందించారు. తలకు బలమైన గాయం కావడంతో శ్రీకాకుళం రిఫర్ చేశారు. దీనిపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

భూ సమస్యల పరిష్కారానికే 'రైతు సేవలో'

● జేసీ చక్రధర్‌బాబు


శివరాంపురంలో గ్రామసభ నిర్వహిస్తున్న జేసీ చక్రధర్‌బాబు

శివరాంపురం(నందిగాం): రెవెన్యూపరంగా రైతులకు ఎదురవుతున్న ఇబ్బందుల్ని సరిచేయడానికే రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టంకక్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు చెప్పారు. గురువారం శివరాంపురం, బడబంద, దిమ్మిడిజోల, అన్నాపురం, కైజోల, మదనాపురం గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. శివరాంపురంలో జేసీ మాట్లాడుతూ రైతులకు అందిస్తున్న అడంగల్, 1బీలను పరిశీలించి వాటిలో తప్పులు ఉంటే దరఖాస్తు చేసుకుంటే సకాలంలో సరిచేసేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి రైతు వినియోగించుకొని తమ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ఎస్.వి.నాగేశ్వరరావు, ఉప తహసీల్దార్ వి.లక్ష్మీనారాయణ, ఆర్ఐలు కామేశ్వరరావు, జగన్‌మోహనరావు, సర్వేయర్ జోగారావు, వ్యవసాయ శాఖ సిబ్బంది, వీఆర్‌వోలు పాల్గొన్నారు.

'స్టూడెంట్ స్పెషల్ బస్సు సౌకర్యం కల్పించండి'



బస్సు సౌకర్యం కల్పించాలని ధర్నా చేస్తున్న విద్యార్థులు

టెక్కలి: కళాశాల సమయాల్లో ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఆర్టీసీ గ్యారేజ్ వద్ద విద్యార్థులు ధర్నా నిర్వహించారు. టెక్కలి-తెంబూరు మార్గంలో స్టూడెంట్ స్పెషల్ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కళాశాల సమయానికి బస్సులు లేక సుమారు 500 మంది విద్యార్థులు ఈ రూట్లో బస్సుపాస్‌లు ఉన్నప్పటికీ ఇబ్బందులు పడుతున్నామన్నారు. బస్సులు ఖాళీలేకపోవడంతో కింద వేలాడుతూ ప్రమాదకరమైన ప్రయాణం చేయాల్సి వస్తోందని తెలిపారు. టెక్కలి-తెంబూరు మార్గంలో స్టూడెంట్ స్పెషల్ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ ధర్నాలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎన్.సుధీర్, పి.సోమేస్, కె.దేవేందర్, జయరాం, జీవన్ తదితరులు ఉన్నారు. అనంతరం టెక్కలి డిపో మేనేజర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు.

'నవరత్నాలను ప్రజల్లోకి తీసుకువెళ్లండి'


మాట్లాడుతున్న తిలక్

నందిగాం: వైసీసీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించిన నవరత్నాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆ పార్టీ టెక్కలి నియోజకవర్గ సమన్వయకర్త పేడాడ తిలక్ కార్యకర్తలకు సూచించారు. గురువారం ఆయన నందిగాం మండల కన్వీనర్ బొమ్మాళి లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. 60 రోజుల పాటు రూపొందించిన నవరత్నాల కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకువెళ్లి వచ్చే సాధారణ ఎన్నికల నాటికి రాష్ట్రంలో వైసీపీ పాలన వచ్చేలా పాటుపడాలన్నారు. సమావేశంలో ఎంపీపీ యర్ర విశ్వశాంతి, జడ్పీటీసీ సభ్యుడు కె.బాలకృష్ణారావు, ఎంపీటీసీలు వై.చక్రవర్తి, ఎన్.శ్రీరామమూర్తి, బి.మధు, పుష్పా సత్యం, సర్పంచ్ సీహెచ్.జోగారావు, నాయకులు కె.తాతయ్య, ఎం.గోపాలక్రిష్ణ, టి.దేవ్, కె.నారాయణమూర్తి, ఎం.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

'విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించాలి'

హిరమండలం: విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయలు కృషి చేయాలని ఆర్‌వీఎం ఐఈడీ కో-ఆర్డినేటర్ సంజీవరావు అన్నారు. గురువారం ఆయన స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులు, విద్యార్థినుల హాజరును పరిశీలించారు. విద్యార్థినులకు పలు ప్రశ్నలు వేసి వారి సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థినులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఏఎంవో జె.జయకృష్ణ, ప్రత్యేకాధికారి కాంతమ్మ ఉన్నారు.


ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న సంజీవరావు

ప్రైవేట్ స్కూల్ బస్సులపై పర్యవేక్షణ ఏదీ?

సంతబొమ్మాళి: ప్రైవేట్ పాఠశాలలకు విద్యార్థులను తీసుకువెళ్లే స్కూల్ బస్సులపై సరైన పర్యవేక్షణ లేకే తరచూ ఆ బస్సులు ప్రమాదాలకు గురవుతున్నాయి. మితిమీరిన వేగంతో ప్రయాణించడం ప్రమాదానికి కారణంగా కనిపిస్తోంది. విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్లడానికి ఉదయం, సాయంత్రం రెండు, మూడు ట్రిప్పులు వేయాల్సి ఉన్నప్పటికీ అందుకు విరుద్ధంగా విద్యార్థులను కుక్కేసి తిప్పుతున్నారు. సంతబొమ్మాళి మండలంలోని విద్యార్థులు పిన్నింటిపేట, ప్రియాగ్రహారం, నరసన్నపేట, యర్నాగులపేట, కోటబొమ్మాళి, బోరుభద్రలో ప్రైవేట్ స్కూళ్లకు ప్రైవేట్ బస్సులతో పాటు ఆటోల్లో వెళుతుంటారు. అయితే బస్సుల్లో సిటింగ్ కంటే ఎక్కువగా విద్యార్థులను తీసుకువెళుతున్నారు. బుధవారం రాత్రి మండలంలోని మలగాంలో కోటబొమ్మాళి విక్టరీ కాలేజ్ బస్సు ప్రమాదం జరిగిన సంఘటన దీనికి నిదర్శనంగా నిలుస్తోంది. ఆ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థులు ఇంటర్మీడియట్ స్థాయి వారు కావడంతో స్థానికుల సహాయంతో బయటపడగలిగారు. చాలా బస్సులు ప్రైమరీ స్థాయి విద్యార్థులను తరలిస్తూ అతివేగంతో వెళుతుంటాయి. ఈ బస్సులు అతివేగంగా ప్రయాణిస్తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి. స్కూల్ బస్సులపై ఇటు రవాణా శాఖ గానీ, ఇటు పోలీస్ శాఖ గానీ దృష్టి పెట్టకపోవడంతో డ్రైవర్లు ఇష్టారాజ్యంగా బస్సులు నడుపుతున్నారు. సంవత్సరంలో ఒకసారైనా ఈ బస్సులను రవాణా శాఖ అధికారులు తనిఖీ చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.


ప్రమాదానికి గురైన బస్సు

అధికలోడుతో ప్రయాణిస్తే సీజ్ చేస్తాం

ప్రైవేట్ స్కూళ్ల బస్సులు సిటింగ్ ఆధారంగానే విద్యార్థులను తరలించాలి. అలాగే నిర్ణీత వేగంతో ప్రయాణించాలి. నిబంధనలు పాటించని బస్సులపై దాడులు చేసి సీజ్ చేస్తాం.

- ఎ.వి.రమణ, ఎంవీఐ, టెక్కలి

లింగాలవలస పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈవో

లింగాలవలస(టెక్కలి): ఎంఈవో బి.అప్పలస్వామి గురువారం టెక్కలి మండలం లింగాలవలస జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తట్టు, రుబెల్లా టీకా కార్యక్రమాన్ని పరిశీలించారు. విద్యార్థులతో విద్యాబోధన, ఇతర అంశాలపై మాట్లాడారు. పాఠశాల రికార్డులను, మౌలిక సదుపాయాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం అనూరాధ, పీఈటీ నారాయణరావు, ఏఎన్‌ఎం సుమతి, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలకు ప్లేట్లు పంపిణీ

కోటబొమ్మాళి: మండలంలో పాఠశాలలకు ప్రభుత్వం మంజూరుచేసిన భోజన ప్లేట్లను ఎంఈవో టి.నారాయణరావు గురువారం ఎంఆర్‌సీ కార్యాలయంలో ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి విద్యార్థులు ఇళ్ల నుంచి ప్లేట్లు తెచ్చుకునే అవసరముండదని, స్టీలుప్లేట్లు ప్రభుత్వమే సమకూర్చిందని తెలిపారు. ఈ సందర్భంగా పలు పుస్తకాలు, ప్లేట్లు స్థానిక బీసీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చిట్టిబాబుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకుడు ఎల్.కరుణాకర్ పాల్గొన్నారు.

'రైతు సేవలో... సద్వినియోగం చేసుకోండి'

పెద్దకొల్లివలస(ఎల్.ఎన్.పేట): రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న రైతు సేవలో రెవెన్యూ శాఖను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ కె.అప్పారావు అన్నారు. గురువారం పెద్దకొల్లివలస, చింతలబడవంజల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామాలకు అధికారులు వచ్చినప్పుడు లిఖితపూర్వకంగా సమస్యలను తెలియజేస్తే సత్వరం పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో డీటీ జి.వి.నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

పీవో తీరుతో అంగన్‌వాడీ కార్యకర్తల మనస్తాపం

టెక్కలిటౌన్: టెక్కలి ఐసీడీఎస్ పీవో జామి భవాని తీరుపై అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ ఆడిటోరియంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల సమావేశం ఇందుకు వేదికైంది. ఈ కార్యక్రమానికి మండల ప్రత్యేకాహ్వానితుడు మట్ట పురుషోత్తం, మండల ఉపాధ్యక్షుడు హనుమంతు రామకృష్ణ, ఎంపీటీసీ మామిడి రాము హాజరయ్యారు. అయితే సమావేశంలో కార్యకర్తలే ఉంటున్నారని అతిథులు అనడంతో ఒక్కొక్క అంగన్‌వాడీ కేంద్రం నుంచి ఐదుగురు చొప్పున బాలింతలు, గర్భిణులను పీవో చెప్పడంతో సూపర్‌వైజర్లు ఈ విషయాన్ని కార్యకర్తలకు చెప్పారు. అయితే దూరభారం కావడం, ప్రస్తుతం వ్యవసాయ పనులు సాగుతుండడంతో బాలింతలు, గర్భిణులు ఇళ్లకే పరిమితమై సమావేశానికి రాలేదు. విషయం తెలుసుకున్న పీవో కార్యకర్తల్ని బయటే ఉండిపోవాలని మౌఖికంగా ఆదేశించారు. దీంతో వారు బయటే ఉండిపోయారు. తల్లులను తీసుకురాలేని కారణాలను కార్యకర్తలు సంబంధిత సూపర్‌వైజర్లకు తెలియజేసినప్పటికీ పీవో వైఖరిలో మార్పు రాకపోవడంపై కార్యకర్తలు అసహనానికి గురయ్యారు. ఈ క్రమంలో అంగన్‌వాడీ హెల్పర్స్, వర్కర్స్ యూనియన్ ప్రతినిధి పీవోను కలిసేందుకు వెళ్లినప్పటికీ కార్యకర్తలు సమస్యలు చెప్పుకోలేని పరిస్థితి ఎదురైంది. ఈ విషయాన్ని పీవో వద్ద ప్రస్తావించగా అటువంటిది ఏమీలేదని సమాధానమిస్తూనే సమావేశ మందిరం శుభ్రం చేస్తున్న కారణంగా బయట ఉంచామని తెలిపారు. సూపర్‌వైజర్ గోవిందరాజులమ్మను వివరణ కోరగా కార్యకర్తలను సమావేశానికి బాలింతలను తీసుకురమ్మని కోరామని, కానీ వారు తీసుకురాకపోవడంతో కొంత ఇబ్బందిరక పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పారు. సీఐటీయూ నాయకుడు ఎన్.షణ్ముఖరావు మాట్లాడుతూ అధికార పార్టీ నేతల మెప్పు కోసం పీవో తీసుకుంటున్న నిర్ణయాలు బాధాకరమన్నారు. పీవో విధి నిర్వహణలో అత్మపరిశీలన చేసుకొని కార్యకర్తలకు ఆదేశాలు జారీచేస్తే మంచిదని ఆయన సూచిస్తూ కార్యకర్తల మీద పనిభారాన్ని పెంచడం తగదని అన్నారు.

'వ్యాధులను అరికట్టేందుకే వ్యాక్సినేషన్'

యంబరాం(ఎల్.ఎన్.పేట): పిల్లలకు అంటు వ్యాధులు సోకకుండా చూసేందుకు వ్యాక్సిన్ వేయించాలని జడ్పీటీసీ సభ్యురాలు వెలమల సుగుణ అన్నారు. గురువారం ఆమె యంబరాంలోని ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించి మాట్లాడారు. ఈ వ్యాక్సిన్‌తో తట్టు, రుబెల్లా వ్యాధులు సోకవని, పిల్లలు శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలందరికీ వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వి.గోవిందరావు, వైద్యాధికారి రెడ్డి హేమలత, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థులకు వ్యాక్సిన్ వేయిస్తున్న సుగుణ

టెక్కలిలో సినిమాలు

సుదర్శన్	: గౌతమ్‌నందా
భవాని	: ఫిదా

కోటబొమ్మాళిలో..

శివకృష్ణ	: నిన్నుకోరి
అనుపమ	: గౌతమ్‌నందా

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్

చిన్నతూలుగు (గార) : గార ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.యుగంధర్ ఆధ్వర్యంలో గురువారంవిద్యార్థులకు ఎంఆర్ వాక్సిన్ వేశారు. గార శాంతినికేతన్, చిన్నతూలుగు విశ్వజ్యోతి కాన్వెంట్, గార కుమ్మరిపేట ప్రాథమిక పాఠశాలలకు చెందిన 983 మంది విద్యార్థులకు వాక్సిన్ వేసినట్టు డాక్టర్ యుగంధర్ తెలిపారు. తల్లిదండ్రులు బాధ్యతగా వ్యాక్సిన్ వేయించాలన్నారు.


వ్యాక్సిన్ వేస్తున్న సిబ్బంది


ఇటుక బట్టీలను పరిశీలిస్తున్న న్యాయమూర్తి

బ్యాంకు ద్వారా లావాదేవీలు నిర్వహించండి

శ్రీకాకుళం రూరల్ : నగదు లావాదేవీలు బ్యాంక్ ద్వారా జరగాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలదేవి అన్నారు. ఆమె గురువారం రాగోలు సమీపంలో ఇటుక బట్టీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇటుక బట్టీల యజమానులతో మాట్లాడారు. ఇటుక బట్టీల యజమాని మాట్లాడుతూ వర్షాకాలం కావడంతో పనులు నిలుపదల చేశామని... కార్మికులు పనులకు హాజరు కావడంలేదన్నారు. వారికి వేతనాలను ఇప్పటికే అడ్వాన్స్ రూపంలో చెల్లించడం జరిగిందని తెలిపారు. నగదు లావాదేవీలను బ్యాంక్ ద్వారాగా నిర్వహించాలని... నగదు రూపంలో ఎటువంటి లావాదేవీలు చేపట్టవద్దని ఆమె ఆదేశించారు.

శ్రీకాకుళం రైతుబజార్ ధరలు

కూరగాయలు	ధర(కిలో) రూ...
టమోటా	రూ. 46
వంకాయలు	రూ. 33
బెండకాయలు	రూ. 32
పచ్చిమిర్చి	రూ. 55-62
బీరకాయలు	రూ. 26
కాలీఫ్లవర్	రూ. 35
క్యాబేజీ	రూ. 16
క్యారెట్	రూ. 26
దొండకాయలు	రూ. 30
పచ్చిబఠాని	రూ. 32
ఉల్లి	రూ. 20
బీన్స్	రూ. 45
గోరుచిక్కుడు	రూ. 34
బంగాళదుంప	రూ. 12
అరటికాయ(జత)	రూ. 18
చామదుంప	రావడం లేదు
ఎర్రదుంపలు	రూ. 25
నూల్‌కోల్ దుంప	రూ.20
బీట్‌రూట్	రూ. 29
కీర	రూ. 25
ఫ్రెంచ్‌బీన్స్	రూ. 40
కాకరకాయలు	రూ. 28
అల్లం	రూ. 50
గోల్కొండచిక్కుల్లు	రూ. 34-42
స్వీట్‌పొటాటో	రూ. 16
వెల్లుల్లి	రూ. 55
క్యాప్సీకం	రూ. 50


పాఠశాల ముఖ ద్వారం వద్ద..

బాలికోన్నత పాఠశాలలో..

ప్రమాద ఘంటికలు..!

● శిథిలావస్థలో భవనాలు ● ఆందోళన నడుమ విద్యార్థులు, ఉపాధ్యాయులు

(శ్రీకాకుళం సిటీ)

శ్రీకాకుళం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రస్తుతం ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ జరుగుతోంది. గత 15రోజులుగా కనీసం రోజుకు వెయ్యిమందికిపైగా ఈ పాఠశాలకు వస్తున్నారు. అలాగే ఈ పాఠశాలలో సుమారు 400మంది బాలికలు చదువుతున్నారు. కానీ ఈ పాఠశాల పరిస్థితి అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో ఉంది. కూలిపోవడానికి సిద్ధంగా ఉంది. ఇటీవలకాలంలో కురిసిన వర్షాలకు మరింత నానిపోయి పెచ్చులూడుతున్నాయి. కౌన్సెలింగ్‌కు వచ్చిన ఉపాధ్యాయులు, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు భయాందోళన నడుమ గడుపుతున్నారు. ప్రమాదకరంగా మారిన ప్రాంతాల్లో తరగతులు, ఇతర అధికారిక కార్యక్రమాలు నిర్వహించకుండా అప్రమత్తం కావాల్సిఉంది.


పెచ్చులూడుతున్న శ్లాబు

వ్యాక్సిన్‌తో వ్యాధులను తరిమికొడదాం

డీఎంహెచ్‌వో తిరుపతిరావు

శ్రీకాకుళం సిటీ: చిన్నారుల ఆరోగ్యానికి భంగం కలిగించే మీజిల్స్, రుబెల్లా వ్యాధులను ఒకే వ్యాక్సిన్‌తో తరిమికొడదామని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డా. సనపల తిరుపతిరావు పిలుపునిచ్చారు. తట్టు, రుబెల్లాపై గీతాశ్రీకాంత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నగరంలోని ఠాగూర్ పబ్లిక్‌స్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహనా సదస్సు ఏర్పాటుచేశారు. డీఎంహెచ్‌వో మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత తల్లిదండ్రులపై ఉందని, ప్రతి బిడ్డకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసేలా సహకరించాలన్నారు. ప్రారంభించిన మొదటి రోజునే 80వేలమంది పిల్లలకు జిల్లావ్యాప్తంగా వ్యాక్సిన్ వేయడం ప్రజాచైతన్యానికి నిదర్శనమన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. బగాది జగన్నాధరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 8వ తేదీలోగా ఎంఆర్ వ్యాక్సిన్‌లు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చిన్నారులకు వేస్తామన్నారు. పాఠశాలలకు నిర్దేశించిన తేదీల్లో పిల్లలకు టీకాలు వేసేలా తల్లిదండ్రులు చొరవచూపాలన్నారు. ఫౌండేషన్ అధ్యక్షురాలు యార్లగడ్డ గీతాశ్రీకాంత్ మాట్లాడుతూ చిన్నారులకు రోగనిరోధకశక్తి టీకాలద్వారా పెరుగుతుందని, తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందన్నారు. రోటరీ సెంట్రల్ అధ్యక్షుడు నటుకుల మోహన్‌మాట్లాడుతూ టీకాలతో అనేకవ్యాధులు రూపుమాపవచ్చునన్నారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులు ఎంఆర్ వ్యాక్సిన్‌పై లేవనెత్తిన సందేహాలను డీఎంహెచ్‌వో నివృత్తి చేశారు. ఈ సదస్సులో పాఠశాల ప్రిన్సిపాల్ బెహరా శ్రీదేవి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు సత్యనారాయణ, శ్రీధర్, జగన్నాధరావు, తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో తిరుపతిరావు



కేంద్ర పథకాలపై బీజేపీ విస్తృత ప్రచారం

పాతశ్రీకాకుళం : నగరంలో బీజేపీ బలోపేతానికి అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు ఆ పార్టీ నగర అధ్యక్షుడు చల్లా వెంకటేశ్వరరావు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇంటింటికీ తీసుకెళ్లేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు ఆయన చెప్పారు. కేంద్రం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజలకు వివరించేందుకుగాను బీజేపీ కార్యవర్గ సభ్యులు నగరంలో విస్తృతంగా పర్యటిస్తున్నట్టు చెప్పారు. అందులో భాగంగా గురువారం బీజేపీ నేతలు ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నగరంలో బీజేపీ రోజురోజుకు బలోపేతమవుతుందన్నారు. అన్నివర్గాల ప్రజలు పార్టీని ఆదరిస్తున్నారని తెలిపారు. నగరపాలక సంస్థ ఎన్నికలు బీజేపీ సిద్ధంగా ఉందన్నారు. ఇప్పటికే నగర కార్యవర్గ ఎంపిక పూర్తయ్యిందన్నారు. పార్టీ అనుబంధ సంఘాలు చురుగ్గా పని చేస్తున్నాయని చెప్పారు.


ప్రచారం చేస్తున్న బీజేపీ నేతలు

శివారు ప్రాంతాల్లో అండర్ డ్రైనేజీ

ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

పాత్రునివలస (శ్రీకాకుళం రూరల్) : నగరానికి ఆనుకొని ఉన్న చాపురం, పాత్రునివలస, కిల్లిపాలెం, ఖాజీపేట పంచాయతీల్లో అండర్ డ్రైనేజీ వ్యవస్థకు అనుమతులు లభించినట్టు ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి తెలిపారు. గురువారం పాత్రునివలస పంచాయతీలో ఉపాధి హామీ నిధులు, పంచాయతీ నిధులు రూ. 20లక్షలతో ఫ్రెండ్స్ కాలనీ, ఆర్‌కె నగర్, మేజర్ కాలనీల్లో సీసీరోడ్ల పనులకు ఎమ్మెల్యే లక్ష్మీదేవి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర శివారులోని పంచాయతీల్లో సీసీ రహదారుల నిర్మాణం దాదాపు పూర్తయ్యిందన్నారు. ఈ నేపథ్యంలో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుపై దృష్టిసారించినట్టు తెలిపారు. అందులో భాగంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి అనుమతులు కోరామన్నారు. వాటికి అనుమతులు లభించాయని... త్వరలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. శ్రీకాకుళం నగరంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తున్నట్టు తెలిపారు. ప్రభుత్వం నుంచి పెద్దఎత్తున నిధులు మంజూరు చేయిస్తున్నట్టు చెప్పారు. సమస్యలుంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలన్నారు. టీడీపీ ప్రభుత్వం అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మూకళ్ల శ్రీనివాసరావు, గ్రామసర్పంచ్ పి.అప్పలనాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి ఎం.రామకృష్ణ, పి.గురునాద్, రామరాజు, అశోక్, చిన్నారావు తదితరులు ఉన్నారు.


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మీదేవి

నగరపాలక సంస్థ అధికారుల ఫోన్ నంబర్లు

పీవీ శోభ ఐఏఎస్ - కమిషనర్ -	9849905787
నూకేశ్వరరావు - సహాయ కమిషనర్ -	9849908099
డి.భాస్కరరావు- ప్రజారోగ్య అధికారి -	9849906972
జి.వెంకటేశ్వరరావు - ఇంజనీర్ -	9000902338
దేవకుమార్ - సహాయ సిటీ ప్లానర్ -	9949996081
కిశోర్‌కుమార్- ప్రణాళిక అధికారి -	8897626999
జగన్మోహనరావు-మెప్మా అధికారి -	9701385743
అప్పలస్వామి - పట్టణ సర్వేయర్ -	9849906967
డి.గణేష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్ -	8919228847
ప్రకాష్- శానిటరీ ఇన్‌స్పెక్టర్ -	9849908966

‘మొక్కలు సంరక్షించే చర్యలు చేపట్టండి’

వంగర: మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించే చర్యలపై అందరూ దృష్టిపెట్టాలని డీఆర్‌డీఏ ఏపీడీ పీకేఎస్ మూర్తి సూచించారు. సంగాంలో గురువారం ఐకేపీ, ఉపాధి హామీ సం యుక్తంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ము ఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం మొక్కలు పెంచడానికి ప్రత్యేక నిధులు కేటాయించిందని వాటిని సక్రమంగా వినియోగిం్చాలని సిబ్బందికి సూచించారు. అనంతరం సంగాంలో జరుగుతున్న పింఛన్ల పంపిణీ తీరు పరిశీలించారు. పింఛన్ల పంపిణీలో లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా అందజేయాలన్నారు. ఆయన వెంట ఏపీఎం రజనీ, ఏపీవో సంగంనాయుడు, ఐకేపీ సిబ్బంది, కార్యదర్శులు ఉన్నారు.

శిక్షణ కేంద్రానికి ‘పొగిరి’ అనుకూలం



సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర కో-ఆర్డినేటర్ శ్రీనివాసాచార్యులు

పొగిరి(రాజాంరూరల్): జిల్లాలో పొగిరి చెత్త సంపద కేంద్రం శిక్షణ కేంద్రానికి అనుకూలంగా ఉంటుందని రాష్ట్ర కో-ఆర్డినేటర్ శ్రీనివాసాచార్యులు అన్నారు. పొగిరి చెత్త సంపద కేంద్రాన్ని గురువారం ఆయన పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ కేంద్రాన్ని శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. సర్పంచ్ జడ్డు విష్ణు సహకారంతో చెత్త సంపద కేంద్రంగా నిర్మించిన ఈ కేంద్రం శిక్షణకే అనువుగా ఉండడం అదృష్టమన్నారు. మండల పరిషత్ అధికారులు కృషి మేరకు శిక్షణ కేంద్రంలో చెత్తసంపద తయారు చేసే కేంద్రంతో పాటు చుట్టూ మొక్కల పెంపకం, చెత్తసంపద కేంద్రానికి రహదారి నిర్మాణం, ఆవులు, కుక్కలు మరణిస్తే వాటిని పాతిపెట్టేందుకు ఈకేంద్రంలోనే పూడ్చేలా చర్యలు తీసుకునేందుకు అనువుగా ఏర్పాటు చేయడం వంటి చర్యలను రాష్ట్ర బృందాలు పలు పర్యాయాలు పర్యటించి పంచాయతీరాజ్ కమిషనర్‌కు నివేదించిన విషయాన్ని గుర్తుచేశారు. జిల్లాలోనే శిక్షణ కేంద్రంగా పొగిరి చెత్త సంపద కేంద్రాన్ని ఉపయోగించేందుకు అన్ని సౌకర్యాలు ఉన్నాయని ఇచ్చిన నివేదిక మేరకు కమిషనర్ ఆదేశాల మేరకు తను స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. ఈనెల 8 నుంచి ఈ కేంద్రంలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. శిక్షణా కేంద్రానికి రిసోర్సు పర్సన్‌లను కూడా ప్రభుత్వం నియమిస్తుందన్నారు.

చెత్తసంపద కేంద్రాలలో సేంద్రియ ఎరువు తయారీ విధానం, దానికి అవసరమైన ప రికరాల కొనుగోలు తదితర అంశాలపై శిక్షణలో అ వగాహన కల్పించడం జరుగుతుందన్నారు. విడత ల వారీగా శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపడతామన్నారు. పరిశీలనలో ఆయనతోపాటు జిల్లా కో-ఆర్డినేటర్ కె.హేమసుందరరావు, ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్డీ బి.కుమారస్వామి ఉన్నారు.

యథావిధిగా మద్యం విక్రయాలు



మద్యం షాపు ఎదుట మహిళల ధర్నా (ఫైల్‌ఫొటో)

రాజాం అర్బన్: స్థానిక పోలీసుక్వార్టర్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన మద్యం షాపులో యథావిధిగానే విక్రయాలు జరుగుతున్నాయి. మద్యం దుకాణం జనావాసాల మధ్యలో ఉండడం, ట్రాఫిక్ సమస్యలు ఎదుర వుతున్న నేపథ్యంలో మహిళలు గతనెల 23 న షాపు ఎదుట ధర్నా నిర్వహించిన విష యం తెలిసిందే. అంతకు ముందు ఎక్సైజ్‌శా ఖ సీఐకి ఫిర్యాదు కూడా చేశారు. అయినా.. అధికారులుఈ షాపు నిర్వహణ విషయంలో చర్యలు తీసుకోకపోవడంతో యథావిధిగానే షాపులో మద్యం విక్రయాలు చేపడుతున్నా రు. అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించు కోని తీరుపై మహిళలు మండిపడుతున్నారు. మద్యం విక్రయదారులకు అధికారులు వత్తాసు పలుకుతూ.. నిబంధనలను గాలికి వదిలేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. ఇకనైనా మద్యం షాపు తరలించక పోతే.. మళ్లీ ఆందోళన చేస్తామని హెచ్చ రించారు. సంబంధిత మంత్రికి కూడా ఫిర్యాదు చేసేందుకు నిర్ణయించామని వారంటున్నారు.

‘సంకోచించొద్దు.. సమస్యలు చెప్పండి..’

వాసుదేవపట్నం(సంతకవిటి): మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా సంకోచించవద్దు. సమస్యలు తెలియజేస్తే.. వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని కస్తూర్బా విద్యాలయంలోని విద్యార్థినులకు ఆర్వీఎం సీఎంవో శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. ఈమేరకు గురువారం వాసుదేవపట్నంలోని కస్తూర్బా విద్యాలయాన్ని ఆయన ఐఈడీ అసిస్టెంట్‌తో కలిసి సందర్శించారు. తొలుత విద్యాలయంలో రికార్డులను పరిశీలించారు. అనంతరం తరగతి గదులలు వంట గదులను ఆసాంతం చూశారు. వంటలను రుచి చూశారు. తర్వాత ఆయన పదోతరగతి విద్యార్థినులతో మాట్లాడారు. ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. తరగతి గదులు, రాత్రివేళల్లో పడుకునేందుకు సరిపడని వసతి, ప్రధానరహదారి పక్కనే ఉన్న విద్యాలయం రక్షణ గోడ మూడేళ్లకిందట కూలిన విషయం, అభద్రతాభావానికి గురవుతున్న తీరు తదితర అంశాలను ఆయనకు ఏకరువు పెట్టారు. ఇందుకు స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు.

మెలకువలతో కూడిన విద్య అవసరం..

వంగర: నూతన విద్యావిధానంలో భాగంగా విద్యార్థులకు మెలకువలతో కూడిన విద్యనందించాలి. తద్వారా మంచి ఫలితాలు సాధించే దిశగా కృషిచేయాలని ఐఈడీ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ కె.శ్రీనివాసరావు సూచించారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుత రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో కాసేపు మాట్లాడడారు. ఉపాధ్యాయ బోధనా సిబ్బంది బోధన తీరుపై ఆరా తీశారు. మానసిక వికలాంగులతో మాట్లాడి వారిలో ఆత్మస్థైర్యం కల్పించారు. ఉన్నత విద్యను అభ్యసించడానికి అంగవైకల్యం అడ్డురాదని పలు ఉదాహరణలతో గుర్తుచేశారు. భోజనశాలకు వెళ్లి విద్యార్థినులకు అందిస్తున్న మెనూపై ఆరా తీశారు. ఆయన వెంట ఎంఈవో దుర్గారావు, ఐఈడీ ఉపాధ్యాయులు లక్ష్మునాయుడు, సంగోజి తదితరులు ఉన్నారు.




సంతకవిటి: రికార్డులు పరిశీలిస్తున్న శ్రీనివాసరావు... వంగర: వంటల పరిశీలనలో ఐఈడీ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్

166వ రోజుకు చేరిన రిలే దీక్షలు



రిలే దీక్షలు చేస్తున్న దృశ్యం

వాల్తేరు(సంతకవిటి): వాల్తేరు, ఇసుకలపేట గ్రామాల మధ్య నాగావళి నదిపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ చేపట్టిన రిలే దీక్షలు గురువారం 166వ రోజుకు చేరుకున్నాయి. వంతెన సాధనకోసం 166 రోజుల కిందట చేపట్టిన ప్రజా ఉద్యమాన్ని రిలే దీక్షల ద్వారా స్థానికులు కొనసాగిస్తున్నారు. ఖరీఫ్ పనులు అయిన మరుక్షణమే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు వంతెన పోరాట సాధన కమిటీ కన్వీనర్ నారాయణరావుస్వామి తెలిపారు. ఇప్పటికే ఉద్యమాన్ని కొత్త పంథాలో నిర్వహించాల్సి ఉన్నప్పటికీ సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర రవాణాశాఖా మంత్రి అచ్చెన్నాయుడు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరుచేయాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు లేఖ రాసిన విషయం గుర్తుచేశారు. ముఖ్యమంత్రి నిర్ణయం వంతెన నిర్మాణానికి అనుకూలంగా లేకపోతే.. వచ్చేనెలలో వాల్తేరు నుంచి అమరావతి వరకు పాదయాత్ర చేపట్టి.. రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు.

ప్రతి రైతుకూ ఇ-పాస్‌పుస్తకం



వినతులు స్వీకరిస్తున్న డీటీ

గరికిపాడు(సంతకవిటి): మ్యూటేషన్‌కు దరఖాస్తు చేసుకునే రైతులకు ఇ-పాస్‌పుస్తకాలు కూడా నెలరోజుల వ్యవధిలో అందజేస్తామని డిప్యూటీ తహసీల్దారు యూకే గౌడ్ అన్నారు. గరికిపాడు, కేఎస్‌పేట, సంతకవిటి గ్రామాలలో గురువారం నిర్వహించిన రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేఎస్‌పేటలో ఆదర్శ రెవెన్యూగ్రామంగా ఎంపికచేసుకుని భూములను ఎంజాయ్‌మెంట్ చేసి రైతులందకి ఇ-పాస్‌పుస్తకాలను ఇచ్చేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. మొదటి విడతగా వచ్చిన 75 ఇ-పాస్‌పుస్తకాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. రైతులు తమ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి తక్షణమే పరిష్కరిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. వారి భూములను అడంగల్, 1బీ, కంప్యూటర్‌లో నిక్షిప్త పరిచి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈమేరకు గరికిపాడు పంచాయతీలో 20 వినతులు, సంతకవిటిలో 10 భూ సమస్యలపై వినతులు అందినట్లు వివరించారు. కార్యక్రమంళో ఆదర్శరైతు నెల్లి తవిటినాయుడు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు వై .అప్పలస్వామి, గట్టి భాను, గట్టి తిరుమలరావు, గుర్రాల జగన్మోహనరావు, వీఆర్వో పట్టాభి, రైతులు పాల్గొన్నారు.

రేగిడి: రైతు సమస్యల కోసం ఏర్పాటు చేసిన రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో వచ్చిన అర్జీలు దరఖాస్తు చేసుకున్న రైతుకు జవాబుదారీతనం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రత్యేకాధికారి అబ్దుల్ రహీం సూచించారు. ఈమేరకు గురువారం గుళ్లపాడు, వండానపేట, కొండలమామిడివలస, చాటాయవలస గ్రామాల్లో జరిగిన రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. తహసీల్దారు బి సూరమ్మ మాట్లాడుతూ.. నాలుగు గ్రామాల నుంచి 121 పలు సమస్యల కోసం దరఖాస్తులు రైతులు చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐలు ప్రసాదరావు, రవికుమార్ పాల్గొన్నారు.

వంగర: రైతు సమస్యల పరిష్కారానికే రెవెన్యూసదస్సులు నిర్వహిస్తున్నట్లు డీటీ గోవిందరావు తెలిపారు. ఈమేరకు గురువారం కొట్టిశ, కొప్పరలలో రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రైతులకు వారి భూముల వివరాలు తెలిపే పత్రాలను పంపిణీచేశారు. రికార్డులలో తేడాలను ఉంటే గుర్తించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుచేసిన వారంరోజులలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఇ-పాస్‌పుస్తకాల కోసం రైతులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినా ఎవరూ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ప్రతి రైతు భూ సంబంధిత రికార్డులు స్పష్టంగా నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈయన వెంట ఆర్‌ఐ రామారావు, వీఆర్వోలు, వీఆర్‌ఏలు ఉన్నారు.

రైతులకు శతశాతం రాయితీతో జింక్ సరఫరా

టెక్కలి: రైతులకు శతశాతం రాయితీతో జింక్ సరఫరా చేయనున్నట్లు మండల వ్యవసాయాధికారి పూజారి సత్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన టెక్కలిలో విలేఖరులతో మాట్లాడుతూ జింక్ కావాల్సిన రైతులకు వారి ఆధార్‌కార్డు ఆధారంగా జింక్ సరఫరా చేస్తామని చెప్పారు. ప్రస్తుతం పది మెట్రిక్ టన్నుల జింక్ సిద్ధంగా ఉందన్నారు. 1001, స్వర్ణ, 1075 తదితర రకాలు సాగుచేస్తున్న రైతులు వారి భూసార పరీక్షలతో సంబంధం లేకుండా ప్రతి ఎకరాకు 20 కేజీల చొప్పున జింక్ సల్ఫేట్‌ను ఆఖరి దమ్ములో వేయాలని సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

'రైతు సేవలోకు' 15 అర్జీలు



రావివలసలో గ్రామసభ నిర్వహిస్తున్న అధికారులు

రావివలస(టెక్కలి): రైతు సమస్యల పరిష్కారానికే రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ ఆర్.అప్పల రాజు చెప్పారు. గురువారం ఆయన రావివలసలో రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహించారు. ఈ సందర్భంగా 355 మంది రైతులకు 1బీ పంపిణీచేసి 15 మంది నుంచి అర్జీలు స్వీకరించారు. 1బీల్లో తప్పులు ఉంటే సరిదిద్దుకునే అవకాశం రెవెన్యూ శాఖ కల్పించిందని, రైతులు దీన్ని సద్వినియోగపర్చుకోవాలని తహసీల్దార్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బడే జగదీష్, ఎంపీటీసీ సభ్యుడు నర్తు కృష్ణారావు, దేవాదాయ శాఖ ఈవో జి.గురునాథరావు, ఆర్ఐలు బి.వి.రమణ, రామారావు, వీఆర్‌వో కోటి, తదితరులు పాల్గొన్నారు.

'భూ సమస్యలు పరిష్కరించుకోండి'



కొల్లిపాడులో 1బీ అందిస్తున్న తహసీల్దార్

కొల్లిపాడు(సంతబొమ్మాళి): రైతు సేవలో దరఖాస్తు చేసుకుని రైతులు తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని తహశీల్దార్ బి.రామారావు అన్నారు. కొల్లిపాడులో గురువారం గ్రామసభ నిర్వహించి మాట్లాడారు. రైతులు 1బీ, అడంగల్, పాసుపుస్తకాల్లో సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా పరిష్కరించుకోవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లక్ష్మీనారాయణ, వీఆర్‌వోలు భాస్కరరావు, వెంకటరమణలు పాల్గొన్నారు.

'అర్హులకే పీఎంఏవై ఇళ్లు'



కొత్తపేటలో గ్రామసభ నిర్వహిస్తున్న ఎంపీడీవో రేణుక

కొత్త పేట(కోటబొమ్మాళి): ఇల్లు, ఇంటి స్థలం లేని నిరుపేదలకే పీఎంఏవై ఇళ్లకు ఎంపికచేస్తున్నట్లు ఎంపీడీవో ఎం.రేణుక చెప్పారు. గురువారం ఆమె కొత్తపేట పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. గతంలో సిబ్బంది సర్వే చేసి ఇచ్చిన నివేదికలను పరిశీలిస్తున్నామని, తుది జాబితాను ఈనెల 10వ తేదీకి ఉన్నతాధికారులకు అందజేస్తామని తెలిపారు. ఆమె తాటిపర్తి, మాసాహెబ్‌పేట, నారాయణవలస పంచాయతీలకు సంబంధించి జాబితాల సర్వే నిర్వహించారు. కొత్తపేటలో నిర్వహించిన గ్రామసభలో సర్పంచ్ జీరు నారాయణరావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవరావు, ఆర్.లక్ష్మణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు కొత్తపల్లిలో ఓపెన్‌హౌస్

కోటబొమ్మాళి: ఈనెల 5న కొత్తపల్లి గ్రామంలో అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో ఓపెన్ హౌస్ నిర్వహిస్తున్నామని చైల్డ్‌లైన్ ప్రతినిధి ఎం.గన్నప్పడు తెలిపారు.

తల్లిపాలే పిల్లలకు అమృతతుల్యం

● జేసీ చక్రధర్‌బాబు

నందిగాం: కలుషితం లేని తల్లిపాలే బిడ్డకు అమృత తుల్యమని జాయింట్ కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర్‌బాబు అన్నారు. గురువారం ఆయన నందిగాంలో కాశీబుగ్గ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ స్థాయిలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో మాట్లాడారు. మూఢనమ్మకాలను వీడేలా ప్రజల్లో చైతన్యం నింపి పుట్టిన బిడ్డకు తల్లిపాలు అందించేలా చేయాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రంలో కనీస జ్ఞానాన్ని అందిస్తే ఇటు చిన్నారులు, అటు బాలింతలు ఆరోగ్యపరంగా అభివృద్ధి సాధిస్తారని చెప్పారు. పిల్లలకు డబ్బాపాలు అందిస్తే అవి శరీరానికే హాని అని, దీన్ని ప్రతి తల్లి గుర్తెరిగేలా చూడాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు గ్యాస్ పొయ్యిలు సరఫరా చేసినందున వాటిని వినియోగించి ఆరోగ్యకరమైన వంటను గర్భిణులు, పిల్లలకు పెట్టాలన్నారు. ప్రతి పిల్లాడికీ టీకాలు సకాలంలో వేసేలా చూసే బాధ్యత అంగన్‌వాడీలదేనని తెలిపారు. ఆరోగ్య బాలల పోటీలు నిర్వహించి పిల్లలకు బహుమతులు అందజేశారు.



ఆరోగ్య బాలల పోటీల్లో విజేతలకు బహుమతులు అందిస్తున్న జేసీ చక్రధర్‌బాబు

ఐసీడీఎస్ పీవో రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో ఎం.వెంకటేశ్వరరావు, నందిగాం ఎంపీడీవో పి.రాంబాబు, నందిగాం, వజ్రపుకొత్తూరు, పలాస మండలాల సూపర్‌వైజర్లు రామలక్ష్మి, విస్సమ్మ, బేగం, రంగమ్మ, సత్యప్రియ, సుజాత, మూడు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

'చోరీలపై అప్రమత్తంగా ఉండండి'

కొత్త పేట(కోటబొమ్మాళి): చోరీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక పోలీసులు కోరారు. ఈ విషయమై వారు గురువారం కోటబొమ్మాళి, కొత్తపేట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఒంటరిగా ఉన్న ఇళ్లల్లో డబ్బులు, బంగారం దాచకుండా బ్యాంకు లాకర్లలో ఉంచుకోవాలని, ఎవరైనా ఇంటికి తాళం వేసి ఊరు వెళితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. తాము అదనంగా నైట్‌బీట్‌ను పెంచుతామని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పందంగా కనిపించినా, ఎవరైనా సంచరించినా తమకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రచారం చేస్తున్న హెచ్‌సీ నీలయ్య →



మంచం పట్టిన రోగులకే మీ ఇంటికి మీ రేషన్



కొత్తపేటలో వృద్ధులకు రేషన్ అందజేస్తున్న సర్పంచ్ నారాయణరావు

కొత్త పేట(కోటబొమ్మాళి): మంచం పట్టిన రోగులు, వేలిముద్రలు సరిగా పడని వారి కోసమే ప్రభుత్వం మీ ఇంటికి మీ రేషన్ ప్రవేశపెట్టిందని కొత్తపేట సర్పంచ్ జీరు నారాయణరావు చెప్పారు. గురువారం కొత్తపేటలో ఎనిమిది మంది వృద్ధుల ఇళ్లకు వెళ్లి సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద, బడుగు వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎంతో పాటుపడుతోందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలను వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ డి.వి.వి.ఎన్. రాజు, రేషన్ డీలర్ రాము తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు శ్రావణ శోభ

టెక్కలి: వరలక్ష్మీ వ్రతం సందర్భంగా గురువారం టెక్కలి మార్కెట్ కిటకిటలాడింది. శ్రావణమాసంలో రెండో శుక్రవారం వరలక్ష్మి వ్రతం చేస్తారు. దీనికి అవసరమైన పూజా సామగ్రి కొనుగోలు చేయడానికి మహిళలు తరలిరావడంతో మార్కెట్ శ్రావణ శోభన సంతరించుకుంది. అయితే పండ్లు, పూల ధరలు ఆకాశాన్నంటాయి. డజను అరటి పళ్లు రూ.60, కొబ్బరికాయ ఒకటి రూ.20 ధర పలికింది. అన్ని పండ్ల ధరలు భారీగా పెరిగాయి. అయినప్పటికీ ప్రజలు వీటిని కొనడానికి వెనుకాడ లేదు.

'తట్టు, రుబెల్లాను దరిచేరనీయొద్దు'

నిమ్మాడ(కోటబొమ్మాళి): కొత్తగా ప్రబలుతున్న వ్యాధుల్లో తట్టు, రుబెల్లా ఉన్నాయని, వీటిని పిల్లల దరిచేరనీయొద్దని స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్ అన్నారు. ఇటువంటి వ్యాధులను నిర్మూలించడానికే ప్రభుత్వం ముందుచూపుతో విలువైన వ్యాక్సిన్ ఉచితంగా వేయిస్తోందని చెప్పారు. అందరం కలిసి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని అన్నా. గురువారం ఆయన నిమ్మాడలో తొమ్మిది నెలల నుంచి 15 సంవత్సరాలలోపు పిల్లలకు తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేయించారు. ఈ కార్యక్రమంలో తిలారు పీహెచ్‌సీ వైద్యాధికారి పి.హరికిరణ్, ఎంపీటీసీ సభ్యుడు కె.అచ్చెన్నాయుడు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



నిమ్మాడలో వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

ఆంధ్రజ్యోతి
5
శ్రీకాకుళం సిటీ
శుక్రవారం 4 ఆగస్టు 2017
పాతశ్రీకాకుళం ● బలగ ● శ్రీకాకుళం టౌన్ ● ఏడురోడ్ల జంక్షన్

మహిళా కళాశాలలో విద్యార్థినులకు బృందచర్చలు

శ్రీకాకుళం సిటీ: శ్రీకాకుళం ప్రభుత్వ మహిళా కళాశాల ప్రాంగణంలో గురువారం ఉద్యోగాల భర్తీకి సంబంధించి బృంద చర్చలు నిర్వహించారు. గతనెల 28న జరిగిన విశాఖకు చెందిన రిలీఫ్ సాఫ్ట్ సొల్యూషన్స్ నిర్వహించిన రాత పరీక్షల్లో 10 మంది విద్యార్థినులు ఎంపికయ్యారు. దీంతో గురువారం వారికి బృందచర్చ పరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.శ్రీరాములు, వైస్ ప్రిన్సిపాల్ ఎంఆర్ జ్యోతిఫ్రెడరిక్, జెకేసీ సమన్వయకర్త పి.శంకరనారాయణ, ఐక్యూఏసీ సమన్వయకర్త డా. జి.శంకరనారాయణరావు, కెరీర్ కౌన్సెలింగ్ సమన్వయకర్త కె వీఎస్ ప్రసాద్, ఇంగ్లిష్ అధ్యాపకుడు పి.సుధాకర్ విద్యార్థినులకు తగు సూచనలిచ్చారు.


ధర్నా నిర్వహిస్తున్న మున్సిపల్ ఉపాధ్యాయులు

మున్సిపల్ ఉపాధ్యాయులపై...

వివక్ష తగదు

ఫ్యాప్టో ఆధ్వర్యంలో నిరసన

శ్రీకాకుళం సిటీ: జిల్లాలోని మున్సిపల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య డిమాండ్ చేసింది. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చౌదరి రవీంద్ర ఈ ధర్నా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీష్‌లు రెండూ కొనసాగించాలని...పాఠశాలలు తెరిచి 40రోజులు అయినా తెలుగు మీడియం పాఠ్యపుస్తకాలు సరఫరా చేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పట్టణాల్లో పెరిగిన జనాభా ప్రాతిపదికన పట్టణ శివారు ప్రాంతాల్లో నూతన పాఠశాలలను ప్రారంభించాలని... ఉపాధ్యాయులకు జీపీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. పదోన్నతులను పాతపద్ధతిలో చేపట్టాలన్నారు. మున్సిపల్ సర్వీస్‌రూల్స్ తప్పులను సవరణచేసి అమలుచేయాలని... జీవో నెంబర్ 40 ప్రకారం ప్రధానోపాధ్యాయులకు అధికారాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ పాఠశాలల్లో నూతన భవనాలు నిర్మించి, పచ్చదనం, మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని కోరారు. దీనికి కొనసాగింపుగా ఆగస్ట్ 17 నుంచి గుంటూరులోని మున్సిపల్ డైరెక్టరేట్ కార్యాలయంవద్ద ధర్నాకు ఉపాధ్యాయులు పెద్దఎత్తున హాజరుకావాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి మోహనరావు పిలుపునిచ్చారు. ధర్నాలో ఏపీటీఎఫ్ నాయకులు కె.గోవిందరావు, ఎస్.శంకరరావు, యూటీఎఫ్ నాయకులు మెండ చంద్రశేఖర్, సూర్యప్రకాష్, ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘ నాయకులు కె.రాంగోపాల్, పన్నీర్ రాజు, ఎస్ఎల్‌టీఏ నాయకులు టి.రామారావు, ఎస్ఎస్ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

తపాలా శాఖలో పొదుపు సురక్షితం

డేఅండ్‌నైట్ జంక్షన్: తపాలా శాఖలో పొదుపు సురక్షితమని.. దీర్ఘకాలిక లాభాలు పొందవచ్చునని పోస్టల్ లైఫ్ గ్రూప్‌లీడర్ వైవీ అచ్యుత్‌కుమార్ అన్నారు. జిల్లావ్యాప్తంగా ఇటీవల తపాలా శాఖ డైరెక్ట్ ఏజెంట్లను నియమించింది. వారికి నగరంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో శిక్షణనిస్తున్నారు. అచ్యుత్‌కుమార్ పలు అంశాలపై వారికి అవగాహన కల్పించారు. 131 సంవత్సరాలుగా తపాలా శాఖ మెరుగైన సేవలందిస్తోందని చెప్పారు. మరింత బలోపేతం చేసే ఉద్దేశ్యంతో డైరెక్ట్ ఏజెంట్ల నియామకం చేపట్టినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో తపాలాబీమా సేవలు విస్తరిస్తున్నామని.. మొదటివిడతగా 22మందిని ఎంపికచేసి శిక్షణ ఇచ్చామని... గ్రామీణ ప్రాంతాల వారికి ఉపాధి కల్పించే ఉద్దేశ్యంతో మరింతమందిని ఎంపికచేస్తామని తెలిపారు. పోస్టల్ లైఫ్‌లో పొదుపు చేసేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు, ప్రభుత్వ సహాయం పొందిన సంస్థ ఉద్యోగులు, జాతీయ బ్యాంక్ కార్పొరేషన్ ఉద్యోగులు అర్హులని.... రూరల్ పోస్టల్ లైఫ్‌కు గ్రామీణప్రాంతాల్లో నివసించే ప్రజలంతా అర్హులన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.


ఏజెంట్లకు శిక్షణనిస్తున్న అచ్యుత్‌కుమార్

రైతుబజార్ కిటకిట..!

శ్రావణ శుక్రవారం కావడంతో ఎగబడిన వినియోగదారులు
ఒక్కరోజే 3 వేల మంది సందర్శన
భారీగా పెరిగిన విక్రయాలు

రైతుబజార్ (శ్రీకాకుళం లీగల్)

నగరంలోని రైతుబజార్ గురువారం వినియోగదారులతో కిటకిటలాడింది. శ్రావణమాసంలో వచ్చే రెండో శుక్రవారం మహిళలు ఎంతో శుభప్రదంగా భావిస్తారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో రైతుబజార్‌లో పూజాసామగ్రిని కొనుగోలు చేశారు. కొబ్బరికాయలు, వివిధరకాల పండ్లు, మామిడాకులు, పువ్వులు తదితర పూజాసామగ్రి అమ్మకాలు భారీగా జరిగాయి. సాధారణ రోజుల కంటే గురువారం అధికంగా 525 క్వింటాళ్ళ కూరగాయలు విక్రయం జరిగినట్టు రైతుబజారు అధికారులు తెలిపారు. ఒక్కరోజే సుమారు 3 వేల మంది పైగా వినియోగదారులు రైతుబజార్‌ను సందర్శించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. కేవలం కూరగాయలు మాత్రమే కాకుండా.. వ్రతానికి కావల్సిన సామగ్రిని కూడా రైతులు అమ్మకాలు చేశారు. వినియోగదారుల రాకపోకలతో ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురయ్యాయి. ధరలు అందుబాటులో ఉండడంతో నగరవాసులు ఆసక్తి కనబరిచినట్టు రైతుబజార్ ఈవో దొంతకుర్తి లక్ష్మణరావు తెలిపారు.


పూలు కొనుగోలు చేస్తున్న ప్రజలు


ప్రజలతో కిటకిటలాడుతున్న రైతుబజార్

● గత ఏడాదితో పోలిస్తే ధర అధికమే

గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది ధరలు అమాంతం పెరిగాయి. కొబ్బరికాయలు, పండ్ల ధరలు చుక్కలనంటాయి. బత్తాయిలు, అరటి పండ్లు, పువ్వుల ధరలు పెరగడంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఇబ్బందిపడ్డారు. సాధారణ రోజుల్లో బత్తాయి ధర కిలో.40 ఉండగా..ప్రస్తుతం రూ.80కు చేరుకుంది. ఆపిల్, దానిమ్మ ధర రెట్టింపయ్యాయి. చామంతి, గులాబీ పువ్వులు 100 గ్రాములు రూ. 100 పలికాయి. గతంలో బంతిపువ్వులు కిలో రూ. 120గా ఉంటే... ఈ ఏడాది రూ. 400కు పెరిగింది.

అంగన్‌వాడీలకు మద్దతుగా ఐక్య ఉద్యమం

● ఉద్యోగ, కార్మిక సంఘాల తీర్మానం

శ్రీకాకుళం సిటీ: అంగన్‌వాడీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్యఉద్యమాలు చేపడతామని ప్రజా, ఉద్యోగ, కార్మిక సంఘాలు తీర్మానించాయి. గురువారం నగరంలోని ఎన్జీవో హోంలో అంగన్‌వాడీ కార్మికులకు మద్దతుగా జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు హనుమంతు సాయిరాం మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల విలీనం, పంచాయతీలకు కేంద్రాల నిర్వాహణ అప్పగించడం సరికాదన్నారు. దీంతో ఈ పథకం లక్ష్యాలు నీరుగారే ప్రమాదముందన్నారు. గత 40ఏళ్లగా ఈ పథకాన్ని తన భుజస్కందాలపై మోస్తు న్న కార్మికుల అభిప్రాయాన్ని తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం, అధికారులపై ఉందన్నారు. ప్రశ్నించే కార్యకర్తలను వేధించడం.. మెమోలివ్వడం తగదన్నారు. సీఐటీ యూ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ చిరుద్యోగులైన అంగన్‌వాడీలపై చిన్నచూపు తగదన్నారు. ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని.... దీనిని ప్రతిఘటిస్తామన్నారు. అంగన్‌వాడీ కా ర్యకర్తల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎన్.హిమప్ర భ తెలంగాణా మాదిరిగా వేతనాలు పెంచమంటే.. పనిభారం పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శ్రామి క మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కె.నాగమణి మాట్లాడుతూ అన్ని సంఘాలను సమీకరించి అంగన్‌వాడీలకు అండగా నిలుస్తామన్నారు.సమావేశంలో వివిధ సంఘాల నేతలు టి.అనారి, ఎన్.బలరాం, టి.తిరుపతిరావు, అ ల్లు సత్యనారాయణ,బి.లక్ష్మి, డి.గణేష్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సాయిరాం


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎంఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన

శ్రీకాకుళం సిటీ: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ శ్రీకాకుళం జిల్లా శాఖ ద్వారా పెప్పంగి జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల, రామకృష్ణాపురం మండలపరిషత్ ప్రాథమిక పాఠశాలలో తట్టు, రుబెల్లా వ్యాక్సిన్‌పై గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. రెడ్‌క్రాస్‌చైర్మన్ పి.జగన్మోహనరావు,కార్యదర్శి బి.మల్లేశ్వరరావు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీహెచ్ జగన్నాథరావు, చిరంజీవి పాల్గొన్నారు.

శివానీ డిగ్రీ కాలేజీలో మెగా జాబ్‌మేళా

శ్రీకాకుళం సిటీ: నగరంలోని శివానీ డిగ్రీ కళాశాలలో గురువారం జాబ్‌మేళా నిర్వహించారు. ప్రముఖ ఆన్‌లైన్ సంస్థ అమెజాన్ సంస్థలో ఉద్యోగాలకు ఆ కంపెనీ సీనియర్ మేనేజర్లు కులదీప్, వీరభద్రరావు మౌఖిక పరీక్షలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి నిరుద్యోగ యువత తరలివచ్చారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటలవరకు ఈ పరీక్షలు జరిగాయి. మొత్తం 284 మంది హాజరు కాగా.. 120మంది ఎంపికయ్యారు. వీరిని నిర్వాహకులు అభినందిస్తూ అభ్యర్థులకు కొద్దిరోజుల్లో ఫోన్‌ద్వారా ఉద్యోగంలో చేరేందుకు పిలుపువస్తుందని చెప్పారు. హైదరాబాద్‌లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని... రూ.10 వేల నుంచి రూ.13 వేలు వరకూ వేతనం ఉంటుందని ప్రిన్సిపాల్ జి.అప్పలనాయుడు తెలిపారు.


నియామకపత్రాలు అందజేస్తున్న దృశ్యం



రాజాం మార్కెట్‌కు శ్రావణశోభ

రాజాం అర్బన్: రాజాం మార్కెట్ శ్రావణశోభ సంతరించుకుంది. శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ పూజ నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం మహిళలతో మార్కెట్ పోటెత్తింది. పండ్లు, పువ్వులు, చీరలు, బంగారం దుకాణాల్లో రద్దీ నెలకొంది. రేగిడి, వంగర, సంతకవిటి, జి.సిగడాం తదితర మండలాలకు చెందిన ప్రజలు సైతం రాజాం చేరడంతో రాజాం పట్టణం కళకళలాడింది.

చురుగ్గా ఎంఆర్ వ్యాక్సినేషన్



సంతకవిటి: బిల్లాణిలో చిన్నారికి వ్యాక్సిన్ వేస్తున్న ఏఎన్ఎం..



రాజాం రూరల్: పొగిరిలో వ్యాక్సిన్ వేస్తూ..



వంగర: మరువాడలో విద్యార్థినికి ఎంఆర్ వ్యాక్సినేషన్

మండాకురిటి(సంతకవిటి): మీజిల్స్, రూబెల్లా (ఎంఆర్) వ్యాక్సిన్ వేసే కార్యక్రమం మండలంలో వైద్యఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉరుగ్గా సాగుతోంది. ఆమేరకు గురువారం మండాకురిటి, పోతురాజుపేట, మిర్తివలస, జీఎస్‌పురం, బిల్లాణి, గరికిపాడు, తాలాడ, వాసుదేవపట్నం తదితర గ్రామాల్లోని పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సినేషన్ చేశారు. సంతకవిటి పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ గట్టి భార్గవి, మండాకురిటి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ భార్గవ్ ఆధ్వర్యంలో రెండు బృందాలు ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం చేపట్టారు. గురువారం రెండు పీహెచ్‌సీల పరిధిలో 1800 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేసినట్లు వైద్యాధికారులు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

● ***రాజాంరూరల్‌లో.....***

పొగిరి, బొద్దాం పీహెచ్‌సీల పరిధిలో ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. పొగిరి వైద్యాధికారులు రామచైతన్య, విద్యాసాగర్‌రావు, బొద్దాం వైద్యాధికారి బి సునీతల పర్యవేక్షణలో పలు పాఠశాలల్లో విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. పొగిరి పీహెచ్‌సీ పరిధిలో 12 బృందాలతో ఎనిమిది పాఠశాలల్లో 1562 మందికి, బొద్దాం పీహెచ్‌సీల పరిధిలో 10 బృందాలతో పది పాఠశాలల్లో 1460 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సినేషన్ చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది రవిచంద్రపాడే, ఆచారి, ఈశ్వరరావు, పాఠశాలల ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

● ***వంగరలో.....***

మండలంలోని అన్ని గ్రామాలలో తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ పూర్తిస్థాయిలో వేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వైద్యాధికారి డాక్టర్ అనిల్ తెలిపారు. ఈమేరకు గురువారం మండలంలోని పది పాఠశాలల్లో ఒకేసారి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని చేపట్టారు. 1663 మంది విద్యార్థులకు వ్యాక్సిన్ వేసినట్లు వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో భాస్కర్, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు, ఆశాకార్యకర్తలు, పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

● ***రేగిడిలో....***

తట్టు, రూబెల్లా వ్యాక్సిన్ వేగవంతం చేయాలని వైద్యాధికారి డాక్టర్ పి.పవన్‌కుమార్ సూచించారు. ఈమేరకు గురువారం సంకిలి ప్రాథమిక, ఉన్నత తదితర పాఠశాలల్లో రూబెల్లా వ్యాక్సినేషన్ తీరు పరిశీలించారు. సంకిలి ఉన్నత పాఠశాలల్లో సర్పంచ్ రాయపురెడ్డి కృష్ణారావు, ఎంపీటీసీ సభ్యుడు మజ్జి సంధ్యాశ్రీనివాసరావు వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలో రేగిడి ఆరోగ్య కేంద్రానికి సంబంధించి 7486 మందికి గాను 2300 మందికి, బూరాడ పీహెచ్‌సీకి సంబంధించి 8312 మందికి గాను 1800 మందికి వ్యాక్సిన్ వేసినట్లు వైద్యసిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్‌వీ లక్ష్మీనారాయణ, హెల్త్ అసిస్టెంట్ శేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ జనార్దన, రుంకు శ్రీనివాసరావు, ఏఎన్ఎంలు నాగమణి, స్వాతి, రమణమ్మ, అంగన్వాడీకార్యకర్తలు టి.సుజాత, ఇందిర, శాంతిప్రియ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

● ***వీరఘట్టంలో..***

వీరఘట్టం, బిటివాడ పీహెచ్‌సీల పరిధిలో 1904 మంది విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. కార్యక్రమంలో స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ఆర్.సూర్యకుమారి మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్లలోపు చిన్నారులందరికి ఈ టీకాలు వేయించాలన్నారు. ఈ టీకాలపై గ్రామస్థాయిలో వైద్య సిబ్బందితో పాటు అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి బిల్లుల చెల్లింపునకు చర్యలు

వెంకటేశ్వరరావు, ఎంపీడీవో

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ



మండలంలోని 20 పంచాయతీల పరిధిలో వెయ్యిమంది వరకు ఉపాధి వేతనదారుల వేతనాలు ఖాతాలకు జమ కావడం లేదని ఫిర్యాదుల నేపథ్యంలో పోస్టల్ ద్వారా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీవో బి.వెంకటేశ్వరరావు అన్నారు. ఉపాధి పథకం అమలు, మండలంలో అభివృద్ధి కార్యక్రమాలపై 'ఆంధ్రజ్యోతి'తో ఆయన ముఖాముఖి అయ్యారు. ఆవివరాలివే..

ప్రశ్న: ఉపాధి బిల్లుల చెల్లింపుల్లో జాప్యం ఎందుకు జరుగుతోంది?

జవాబు: మూడు నెలల నుంచి చెల్లింపులు జరగడం లేదు. ఆధార్ అనుసంధానం కాకపోవడంతో వారి ఖాతాలకు బిల్లులు జమ కావడం లేదు.

ప్రశ్న:ఎల్ఈడీ బల్బులు ఎన్ని పంచాయతీలలో ఏర్పాటు చేశారు? రెండో విడత ఎన్ని పంచాయతీలలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు?

జవాబు: కేంద్ర పౌరవిమానయాన శాఖామంత్రి అశోక్‌గజపతిరాజు నిధులతో మండలంలో ఇంతవరకు 18 పంచాయతీలలో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటు చేయడం జరిగింది. రెండో విడతలో కంచరాం, అంతకాపల్లి గ్రామాల్లో బల్బుల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాం.

ప్రశ్న: పొగిరి చెత్త సంపద కేంద్రాన్ని శిక్షణ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నారా?

జ: పొగిరి చెత్త సంపద కేంద్రాన్ని జిల్లాలోనే శిక్షణ కేంద్రంగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ కేంద్రాన్ని సర్పంచ్ జడ్డు విష్ణు సహకారంతో అన్నిరంగాలలో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. శిక్షణా కేంద్రానికి అనువుగా భవన నిర్మాణాలు ఏర్పాటు చేసేలా నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటాం.

-రాజాం రూరల్

గ్యాస్ సమాచారం

లక్ష్మీ గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఉన్న వినియోగదారులు ఈనెల 3 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తామని నిర్వాహకుడు సాయి ప్రశాంత్‌కుమార్ తెలిపారు. ఏవైనా గ్యాస్ సమస్యలుంటే 08941- 251016, 251160, 94905 96519 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

సినిమాలు

రాజాం

అప్సర (ఎ.సి)- ఫిదా
సీతారామా (ఎ.సి)- గౌతమ్‌నంద
సీతారామా (మినీ)- వాసుకి

'గిరిజన భూ సమస్యలు పరిష్కరించండి'



గ్రామసభలో వినతులు అందజేస్తున్న దృశ్యం

భామిని: గిరిజనులు సాగు చేసిన భూములకు, రికార్డులకు ఎటువంటి పొంతన లేకుండా పోతోందని సర్పంచ్ నిమ్మల మాస అన్నారు. పలుమార్లు కార్యాలయాల చుట్టూ తిరిగి మీసేవలో మ్యూటేషన్ చేసినప్పటికి కూడా సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. గ్రామసభల్లోనైనా గిరిజన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ బి.సత్యంను గురువారం ఆమె కోరారు. ఈమేరకు గురువారం పాలవలస, భామిని గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రెవెన్యూ వెబ్‌సైట్‌లో ఉన్న మేరకు అన్ని సరిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. భూ సమస్యలు ఉంటే.. వినతిపత్రాల్లో పూర్తి వివరాలను ఆధార్‌కార్డు, ఫోన్ నెంబర్లు తదితర వాటిని నమోదు చేయాలన్నారు. మూలగూడకు చెందిన బిడ్డిక లక్కాయి జిరాయితీ భూములు, డీ పట్టా భూములు ఉన్నప్పటికి కంప్యూటర్ అడంగల్‌కు, 1బీకి ఎటువంటి పొంతన లేకుండా పోతుందని ఫిర్యాదు చేసింది. కార్యక్రమంలో ఆర్ఐలు వెంకటరావు, ఎస్.రాంబాబు, వీఆర్‌వోలు బాలరాజు, భారతమ్మ పాల్గొన్నారు.

230మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు

భామిని: పెద్దదిమిలి జడ్పీ ఉన్నత పాఠశాలలో కొత్తూరు సీహెచ్ఎన్‌సీ ఆప్తాలమిక్ అసిస్టెంట్ ఇప్పిలి జానకిరామయ్య విద్యార్థులకు గురువారం 230 మంది విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించారు. వీరిలో దృష్టిలోపంతో బాధపడుతున్న 16 మందికి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ద్వారా ఉచితంగా కళ్లద్దాలు అందించే చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం రాఘవదాస్, ఉపాధ్యాయులు నారాయణరావు, ఆనందరావు, శిరీష తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహిస్తున్న ఆప్తాలమిక్

'చలో ఢిల్లీ' విజయవంతం చేయండి



గోడపత్రిక ఆవిష్కరణలో సత్యారావు తదితరులు

రాజయ్యపేట(రాజాం అర్బన్): వ్యవసాయ కార్మికులు సమస్యలు పరిష్కారం కోరుతూ 9 న నిర్వహించనున్న చలో పార్లమెంట్ (ఢిల్లీ) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఎ.సత్యారావు పిలుపునిచ్చారు. రాజయ్యపేటలో గురువారం వ్యవసాయ కార్మికులతో కలిసి ఆయన చలో ఢిల్లీ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధి హామీ చట్టాన్ని దేశవ్యాప్తంగా పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆ చట్టానికి సంబంధించి బడ్జెట్‌లో రూ. 65వేల కోట్లు కేటాయించాలని కోరారు. ప్రతి కుటుంబానికి 200 రోజులు పనిరోజులు కల్పించాలని, కనీస వేతనం అమలు చేయాలన్నారు. ప్రజాపంపిణీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలని, ప్రతి కుటుంబానికి 35 కిలోల బియ్యాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సమస్యలను పార్లమెంట్ దృష్టికి తీసుకువెళ్లాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కాకర్ల చిన్నతల్లి, ఎ.అప్పలరాజు, పి.లక్ష్మి, కేశవ, సూర్యనారాయణ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

50 మందికి కళ్లద్దాల పంపిణీ

ఎల్.ఎన్.పేట: శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో ఆపరేషన్లు చేయించిన 50 మందికి గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో క్యాంప్ కో-ఆర్డినేటర్ బి.ధన్వంత్ ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేత్ర వైద్య శిబిరంలో ఎంపిక చేసిన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.వెంకటరమణ, ఎం.సూర్యనారాయణ, రాష్ట్ర దివ్యాంగుల సంఘం కార్యవర్గ సభ్యుడు ఎం.కె.మిశ్రో, ఎస్.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

పరిహారం చెల్లించేవరకూ గ్రామాలను వీడొద్దు

● సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు



కొత్తూరు: ఇరపాడులో నిర్వాసితులతో మాట్లాడుతున్న మధు

కొత్తూరు/హిరమండలం: వంశధార నిర్వాసిత గ్రామాల్లో నష్టపరిహారాన్ని పూర్తిగా చెల్లించేంతవరకు గ్రామాల నుంచి కదలొద్దని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు నిర్వాసితులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన కొత్తూరు మండలం ఇరపాడు, హిరమండలం మండలం పాడలి, దుగ్గుపురం, తుటగాం, గార్లపాడు, చిన్నకొల్లవలస నిర్వాసిత గ్రామాల్లో పర్యటించి నిర్వాసితుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. అర్హులైన అందరికి యూత్ ప్యాకేజీ మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఇళ్లకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుండా గ్రామాలను ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించడంపై మండిపడ్డారు. నిర్వాసితుల సమస్యలను పూర్తిగా పరిష్కరించకుండా వారిని ఖాళీ చేయించే ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేసేందుకు తమ పార్టీ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. సమస్యల పరిష్కారానికి అధికార పార్టీ నాయకులు తమ పదవులకు రాజీనామా చేసి నిర్వాసితుల పక్షాన నిలవాలన్నారు. నిర్వాసితుల సమస్యలపై పోరాడుతున్న తమను అరెస్టు చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు ఎన్నో కేసుల్లో ఇరుక్కున్నప్పటికీ వారిని ఎందుకు అరెస్టు చేయలేదని ప్రశ్నించారు. ఆయన వెంట బవిరి కృష్ణమూర్తి, గంగరాపు సింహాచలం, కోరాడ నారాయణరావు తదితరులు ఉన్నారు.

'విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేది టీచర్లే'



హెచ్ఎంతో మాట్లాడుతున్న ఎంఈవో

కొమ్మువలస(ఎల్.ఎన్.పేట): విద్యార్థులకు దశ, దిశ నిర్దేశించి వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని మండల విద్యాశాఖాధికారి ఎన్.శ్రీనివాసరావు అన్నారు. గురువారం ఆయన కొమ్మువలస ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాల విద్యార్థుల వివరాలు, రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. హెచ్ఎంగా బాధ్యతలు స్వీకరించిన పి.కృష్ణారావుతో మాట్లాడారు. నైతిక విలువలతో కూడిన విద్యను అందించి పిల్లలకు మార్గదర్శకులుగా నిలవాలని కోరారు. ఆయన వెంట సీఆర్పీలు అచ్చుతరావు, జి.శ్రీధర్, ఐఈడీ ఉపాధ్యాయుడు ఎస్.సురేష్ ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారానికి 22 దరఖాస్తులు



సమస్యలు తెలుసుకుంటున్న తహసీల్దార్

హిరమండలం: మండలంలో మామిడిజోల, తాలపాడు, గొడియాపాడుల్లో గురువారం తహసీల్దార్ ఎం.కాళీప్రసాదరావు రైతు సేవలో రెవెన్యూ శాఖ నిర్వహించి భూ సమస్యలపై 22 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు గౌరీశంకర్, నీలిమ, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి తహసీల్దార్‌గా చలమయ్య

పాతపట్నం: పాతపట్నం ఇన్‌చార్జి తహసీల్దార్‌గా మెళియాపుట్టి తహసీల్దార్ జె.చలమయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకాలం ఇక్కడ పనిచేసిన తహసీల్దార్ అట్టాడ సుధాప్రకాశ్ ఇటీవల పదవీ విరమణ చేయడంతో చలమయ్యకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉన్నతాధికారు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన బాధ్యతలు స్వీకరించారు.

'కార్యకర్తలను ఆదుకుంటోంది టీడీపీయే'



బీమా చెక్కు అందజేస్తున్న దృశ్యం

చొంపాపురం(మెళియాపుట్టి): తెలుగుదేశం కార్యకర్తను ఆర్థికంగా ఆదుకుంటున్నామని ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు అనపాన రాజశేఖరరెడ్డి అన్నారు. మండల పరిధి చొంపాపురం గ్రామానికి చెందిన తిరుమారెడ్డి చిరంజీవి ప్రమాదంలో మృతిచెందగా ఆయనకు టీడీపీ క్రియాశీలక సభ్యత్వం ఉండడంతో రూ.2 లక్షల బీమా చెక్కును ఆయన భార్య భానుమతికి అందజేశారు. ఈ సందర్భంగా అనపాన మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీ ఇటువంటి పథకాలను ప్రవేశపెట్టలేదన్నారు. భానుమతి మాట్లాడుతూ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, పాతపట్నం ఎమ్మెల్యే కలమట వెంకటరమణమూర్తికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పిలి కృష్ణారావు, విష్ణుప్రసాద్‌పండా, గోపి, కదంబాల పైడిరాజు, వట్టికూళ్ల చక్రి తదితరులు పాల్గొన్నారు.

'అనుమతులు లేని పాఠశాలపై చర్యలు'

కొత్తూరు: ప్రభుత్వ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహించే ప్రైవేటు పాఠశాలలపై చట్టపరమైన చర్యలకు సిఫారసు చేస్తామని మండల విద్యాశాఖాధికారి ఎ.త్రినాథరావు చెప్పారు. గురువారం ఆయన స్థానిక ఎంఆర్‌సీలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్య ప్రతినిధులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. గుర్తింపు లేని పాఠశాలలను నిర్వహిస్తే సంబంధిత యాజమాన్యంపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనుమతులు లేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్చుకుని వారి భవిష్యత్‌ను నాశనం చేయవద్దనిని సూచించారు. మండలంలో కొత్తూరు, మెట్టూరు గ్రామాల్లో అనుమతులు లేకుండా కొన్ని పాఠశాలలను నిర్వహిస్తున్నట్టు తమ దృష్టికి వచ్చిందని, వీటిపై చర్యలు తప్పవని తెలిపారు. గుర్తింపు లేని యాజమాన్యాలు వెంటనే ప్రభుత్వ అనుమతికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో త్రినాథరావు

'ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం'



విద్యార్థికి వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

పాతపట్నం: ఒకే టీకాతో రెండు వ్యాధులను దూరం చేయవచ్చునని ఎంపీడీపీ బి.చిన్నమ్ముడు అన్నారు. గురువారం స్థానిక రవీంద్రభారతి, సాయి గాయత్రి, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, అమరజ్యోతిపాఠశాలల్లో గంగువాడ, బైదలాపురం పీహెచ్‌సీల సారథ్యంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈసందర్భంగా బైదలాపురం వైద్యాధికారి దినేష్ మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్‌తో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చెప్పారు. మీజిల్స్, రుబెల్లా వ్యాక్సిన్ 9 నెలల నుంచి 15 ఏళ్లలోపు వారికి వేయాలన్నారు. బైదలాపురం పీహెచ్‌సీ పరిధిలోని 5 పాఠశాలల్లో 1715 మందిలో ఇప్పటికే 1684 మందికి టీకాలు వేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గంగువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి సదాశివ, ఎస్ఐ ఎం.హరికృష్ణ, ఉపకారాగార సూపరింటెండెంట్ చిన్నారావు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'వారబంద పద్ధతిలో సాగునీటి సరఫరా'

హిరమండలం: వారబంద పద్ధతిలో కాలువల ద్వారా సాగునీరు అందిస్తామని వ్యవసాయ శాఖ కొత్తూరు డివిజన్ ఏడీ జి.వి.విజయ్‌కుమార్ చెప్పారు. గురువారం ఆయన చొర్లంగి రెవెన్యూ పరిధిలో నిర్వహిస్తున్న ఈ క్రాప్ నమోదును పరిశీలించిన అనంతరం విలేఖర్లతో మాట్లాడారు. కొత్తూరు, భామిని, హిరమండలం, ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి మండలాల్లో 25 వేల హెక్టార్ల సాగు భూమి ఉండగా ఇప్పటివరకు 6500 హెక్టార్లలో ఈ క్రాప్ నమోదు చేసినట్లు తెలిపారు. ఈ ఖరీఫ్‌లో డివిజన్‌కు 6 వేల టన్నుల ఎరువులు అవసరమని గుర్తించామని, 17 దుకాణాల్లో బయోమెట్రిక్ విధానంలో ఎరువులు విక్రయించనున్నట్లు చెప్పారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

మెళియాపుట్టి: స్థానిక ఎస్సీ వీధి సమీపంలో ఉన్న పురాతన ఖాదీ బాండార్ భవనం గురువారం ఒక్కసారిగా కూలింది. ఆ సమయంలో అక్కడకు సమీపంలో ఇద్దరు చిన్నారులు ఉన్నారు. పెద్దపెద్ద శబ్దాలు రావడంతో వారు పరుగెత్తడంతో పెద్ద ప్రమాదమే తప్పింది.

కూలిన ఖాదీ బాండార్ భవనం



సమాచారమ్

నేడు మహాలక్ష్మికి కుంకుమ పూజలు

మెళియాపుట్టి: స్థానిక భాగ్యనగర్‌లో టీటీడీ దేవస్థానం ఆధ్వర్యంలో శుక్రవారం మహాలక్ష్మికి కుంకుమ పూజలు నిర్వహించనున్నట్లు టీటీడీ జిల్లా కన్వీనర్ లలితకుమారి తెలిపారు. ఇందులో పాల్గొదలచిన దంపతులు ఉదయాన్నే సంప్రదించాలని సూచించారు.

9న సాక్షర భారత్ కో-ఆర్డినేటర్ ఎంపిక

ఎల్.ఎన్.పేట: మండల సాక్షర భారత్ కో-ఆర్డినేటర్ ఎంపిక ఈ నెల 9వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు చేయనున్నట్లు ఎంపీడీవో సిహెచ్.మోహన్‌ప్రసాద్ తెలిపారు. ఈ పోస్టుకు 17 దరఖాస్తులు వచ్చాయని, ఎంపీపీ అధ్యక్షతన ఉన్న కమిటీ ఎంపికచేస్తుందన్నారు.

కార్పొరేషన్ రుణాలకు వచ్చే నెల ఇంటర్వ్యూలు

ఎల్.ఎన్.పేట: మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు కార్పొరేషన్ రుణాలకు అభ్యర్థుల ఎంపిక వచ్చే నెల 11న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సిహెచ్.మోహనప్రసాద్ తెలిపారు. ఇప్పటివరకూ అందిన దరఖాస్తులను ఈ నెల 15 వరకూ పరిశీలిస్తామని, 16 నుంచి 31 వరకూ బ్యాంకు అధికారులతో డాక్యుమెంటేషన్ చేస్తారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ ముగిసిన తర్వాత వచ్చే నెల 11న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని, అభ్యర్థులు ఆరోజు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని సూచించారు. బీసీలకు 62, ఎస్సీలకు 17, న్యాయీబ్రాహ్మణలకు 2 యూనిట్లు కేటాయించగా, ఎస్టీలకు టార్గెట్ లేదని తెలిపారు.

పాతపట్నంలో సినిమాలు

ఉమామహల్: నక్షత్రం

హిరమండలంలో..

వరలక్ష్మి : నక్షత్రం

కొత్తూరులో..

గౌరీశంకర : ఫిదా

ఉమాశంకర: గౌతమ్‌నంద

నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన

అజ్జరాం(ఎచ్చెర్ల): మండలం అజ్జరాం గ్రామంలో గురువారం నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శంకర్ ఫౌండేషన్ (విశాఖపట్నం), స్థానిక షిరిడీసాయి సేవా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ శిబిరంలో సుమారు 200 మంది పాల్గొన్నారు. డాక్టర్ భాను వీరికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 55 మందికి కేటరాక్ట్ ఆపరేషన్లకు ఎంపిక చేశారు. డీసీఎంఎస్ ఉపాధ్యాక్షుడు బోర సాయిరాం, సర్పంచ్ బోర శ్రీనివాసరావు పాల్గొన్నారు.


కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్ భాను


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

తల్లిపాలతోనే బిడ్డకు ఆరోగ్యం

కొంగరాం(ఎచ్చెర్ల): తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని సర్పంచ్ నక్క లక్ష్మణరావు అన్నారు. మండలం కొంగరాం పంచాయతీ ఏజీఎన్‌పేటలో పంచాయతీ కార్యదర్శి రజని ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి తల్లి పాలు బిడ్డకు శ్రేష్ఠమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుండ భారతి, ఉపసర్పంచ్ దువ్వు సన్యాసిరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు వి.రాజేశ్వరి, ఉషారాణి, విజయలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్‌తో వ్యాధులు దూరం

రణస్థలం : ఎంఆర్ వ్యాక్సిన్‌తో అంటు వ్యాధులను నివారించవచ్చని, తొమ్మిది నెలలు దాటిన ప్రతి చిన్నారికీ ఈ వ్యాక్సిన్ తప్పక వేయించాలని ఎఫ్‌పీఎం ప్రొఫెసర్ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలోని సూర్యస్కూల్, శాంతినికేతన్, కొచ్చెర్ల హైస్కూల్‌తో వివిధ పాఠశాలల్లోని 1745 మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను గురువారం వేశారు. ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ ఈ వ్యాక్సిన్ చిన్నారులకు చాలా ఉపయోగమని, తట్టు వంటి వ్యాధుల నుంచి దూరం కావచ్చునన్నారు. వీటి ధర రూ.4500 ఉంటుందని, ప్రభుత్వం ఉచితంగా వేస్తోందన్నారు. తల్లిదండ్రులు బాధ్యత తీసుకొని పిల్లలకు ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాకేష్, ఉపాధ్యాయులతో పాటు ఏఎన్ఎం స్వర్ణలత పాల్గొన్నారు.

ఐటీఐ పరీక్షలు ప్రారంభం

ఎచ్చెర్ల: ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐలో గురువారం ఐటీఐ రెండేళ్ళ, ఏడాది కోర్సులకు సంబంధించిన పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ కేంద్రంలో ఎచ్చెర్ల, రాజాం ప్రభుత్వ ఐటీఐ, గణేష్, గాయత్రీ, శ్రీ సాయి, కోట దుర్గా ఐటీఐలకు చెందిన విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. రెండేళ్ల కోర్సుకు సంబంధించి 689 మందికి 634 మంది, ఏడాది కోర్సుకు 125 మందికి 111 మంది పరీక్ష రాశారు. చీఫ్ సూపరింటెండెంట్‌గా బి.కృష్ణకేశవరావు వ్యవహరిస్తున్నారు. ఆర్‌డీడీ గురునాదేశ్వరరావు పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు.

అణు విద్యుత్ భూముల పరిశీలన

కొవ్వాడ (రణస్థలం/ఎచ్చెర్ల) : మండలం కొవ్వాడ గ్రామాన్ని విజయవాడకు చెందిన ఆర్ఆర్ జేడీ సీహెచ్.నర్సింగరావు గురువారం సదర్శించారు. ఈ సందర్భంగా అణువిద్యుత్ కేంద్రానికి సంబంధించిన భూములను ఆయన పరిశీలించారు. అణు ప్లాంట్‌కు ఎంత భూమి సేకరిస్తున్నారని స్థానిక రెవెన్యూ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం అణువిద్యుత్ కేంద్రానికి సంబంధించిన మ్యాప్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం ఎచ్చెర్ల మండలం ధర్మవరంలో కొవ్వాడ అణుపార్క్ నిర్వాసితులకు ప్రతిపాదించిన స్థలాన్ని సీహెచ్.నర్సింగరావు గురువారం పరిశీలించారు. ఈయనతో పాటు ఆర్డీవో బి.దయానిధి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సీతారామారావు, తహసీల్దార్లు కే.శ్రీరాములు, కిమిడి రామ్మోహనరావు, వీఆర్వో కళ్లేపల్లి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


అణువిద్యుత్ కేంద్రం మ్యాప్ పరిశీలిస్తున్న దృశ్యం

వేధిస్తున్న సిబ్బంది కొరత

- శివారు భూములకు సాగునీరు అందని పరిస్థితి
- ఖరీఫ్ కష్టమంటున్న రైతులు
- ఇదీ కింతలి సెక్షన్ ఇరిగేషన్ దుస్థితి


నారాయణపురం కుడి కాలువ

ఎచ్చెర్ల: అత్యంత ప్రాధాన్యం ఉన్న శాఖల్లో ఇరిగేషన్ ఒకటి. రైతులతో ప్రత్యక్ష సంబంధం ఉన్న ఈ శాఖకు ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యం ఇస్తుంటాయి. పంటలు సమృద్ధిగా పండాలంటే ఈ శాఖ సహకారం ఎంతో అవసరం. విచిత్ర మేమిటంటే ఎచ్చెర్ల, పొందూరు, సంతకవిటి మండలంలో సుమారు 18వేల ఎకరాలకు సాగునీరందించే నారాయణపురం ప్రాజెక్ట్‌కు రెగ్యులర్ సిబ్బంది లేరు. దీంతో ఏటా ఖరీఫ్ సీజన్లో రైతులకు ఇబ్బందులు తప్పడంలేదు. పంటలు బాగా పండాలంటే సాగునీటి ప్రాజెక్ట్‌ల నిర్వహణకు సిబ్బంది అవసరం. మూడు మండలాల్లో కలిపి ఈ కుడికాలువ 50.5 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. ఈ కాలువ ద్వారా సాగునీటిని అందించేందుకు సిబ్బంది లేకపోవడంతో రైతులకు ఇక్కట్లు తప్పడం లేదు. అయితే రైతులే ముందుకొచ్చి సాగునీటిని సరఫరా చేసుకున్నప్పటికీ హెడ్ నుంచి టైలాండ్‌కు నీరు సరఫరా చేసేటప్పుడు తలకుమించిన భారమవుతోంది. ఇక్కడ ఒక సెక్షన్ ఆఫీసర్ (ఏఈ), ముగ్గురు ఇరిగేషన్ అసిస్టెంట్లు, ముగ్గురు వర్క్ ఇన్‌స్పెక్టర్లు, 9 మంది లస్కర్లు విధులు నిర్వహించాల్సి ఉంది. రెగ్యులర్ సిబ్బంది ఒక్కరూ కూడా లేకపోవడంతో సాగునీటి నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో ఖరీఫ్ సాగు కష్టంగా మారింది. రాజాం సెక్షన్ ఏఈ డీవీ రమణ కింతలి సెక్షన్‌కు ఇన్‌ఛార్జిగా విధులు నిర్వహిస్తున్నారు. గత ఏడాది డీఈఈ కేవీ క్రాంతికుమార్, నీటి సంఘం ప్రతినిధులు, ప్రాజెక్ట్ కమిటీ ప్రతినిధుల చొరవతో శివారు గ్రామాలకు సాగునీరు అందించగలిగారు. ఈ ఏడాది ఆ పరిస్థితి కనిపించడం లేదు.

నిర్మాణానికి నోచుకోని సెక్షన్ ఆఫీస్

కుశాలపురంలోని కింతలి సెక్షన్ ఇరిగేషన్ కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ భవనాన్ని పూర్తిగా తొలగించి వాటి స్థానంలో నూతన భవన నిర్మాణానికి రూ. 9.8లక్షల నిధులు మంజూరు చేశారు. ఈ భవనం పక్క నుంచి 13 అడుగుల రోడ్డు కావాలని స్థానిక రైతులు కోరడంతో భవన నిర్మాణానికి ఆటంకం ఏర్పడింది. అధికారులు, ప్రజాప్రతినిధులు అటుగా చర్యలు తీసుకోకపోవడంతో ఇక్కడి సిబ్బంది జిల్లా కేంద్రంలోని సబ్‌డివిజన్ కార్యాలయంలోనే విధులు నిర్వహించాల్సి వస్తోంది.

రెగ్యులర్ సిబ్బంది లేరు..



కింతలి సెక్షన్‌లో సిబ్బంది కొరత వేధిస్తోంది. దీంతో రైతులకు ఇబ్బందిగా ఉంది. ఏటా సాగనీటి కష్టాలు తప్పడం లేదు. రైతుల ఇబ్బందుల దృష్ట్యా సిబ్బందిని నియమించాలి.

- బగ్గు శ్రీరాములు, మాజీ ఎంపీటీసీ, కొంగరాం

లస్కర్లను నియమించాలి



మండలంలోని శివారు గ్రామాలకు సాగునీరు అందించడంలో ఏటా ఇబ్బందులు తప్పడం లేదు. దీనికి ప్రధాన కారణం లస్కర్లు లేకపోవడమే. ప్రస్తుత ఖరీఫ్‌లో సాగునీరు సక్రమంగా అందించేందుకు లస్కర్లను తాత్కాలిక పద్ధతిలోనైనా నియమించాలి.

- అల్లు సూర్యనారాయణ, రామజోగిపేట

సిగ్నల్స్ లేక.. పింఛన్లు అందక..

- పండుటాకుల అవస్థలు

ఎచ్చెర్ల: సామాజిక పింఛన్ల పంపిణీకి సిగ్నల సమస్య వేధిస్తోంది. దీంతో ట్యాబ్స్ సరిగా పనిచేయకపోవడంతో పంచాయతీ కార్యదర్శులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వృద్ధులు, వింతవులు, వికలాంగులు పింఛన్ల కోసం గంటల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. మండలంలో గత మూడు నెలలుగా సిగ్నల్స్ ఫ్రీక్వెన్సీ సరిగా లేకపోవడంతో ఈ సమస్యలు తలెత్తున్నాయని లబ్ధిదారులు చెబుతున్నారు. ప్రతి నెల 7వ తేదీలోగా పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉంది. మండలంలో సుమారు 8 వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. ఎచ్చెర్ల గ్రామానికి సంబంధించి 320 పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉండగా, గురువారం నాటికి 140 మందికి అందజేశారు. కనీసం 50 శాతం కూడా పూర్తికాలేదు.


పింఛన్ కోసం నిరీక్షిస్తున్న లబ్ధిదారులు

రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయం

- ఆర్డీవో దయానిధి

బొంతలకోడూరు(ఎచ్చెర్ల): రైతు శ్రేయస్సే ప్రభుత్వ ధ్యేయమని, వారి సమస్యల పరిష్కారానికే రైతుసేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆర్డీవో బలివాడ దయానిధి అన్నారు. మండలం బొంతలకోడూరులో గురువారం నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా వరకు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నామన్నారు. ప్రతి గురు, శుక్రవారాల్లో రెవెన్యూ గ్రామాల వారీగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని, భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. రెవెన్యూ సమస్యలు పరిష్కారం కోరుతూ 15 దరఖాస్తులు వచ్చాయని ఆర్డీవో తెలిపారు. ఈ సందర్భంగా పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కిమిడి రామ్మోహనరావు, రెవెన్యూ పరిశీలకులు కూన వైకుంఠరావు, సర్పంచ్ పంచిరెడ్డి రూప, ఎంపీటీసీ మాడుగుల సత్యానందం, మాజీ సర్పంచ్ మాడుగుల వీరభద్రస్వామి, వీఆర్వోలు బస్వా రాధాకృష్ణ, గుంట పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు. నందిగాంలో డిప్యూటీ తహసీల్దార్ బలివాడ శ్రీహరిబాబు నేతృత్వంలో రైతు సేవలో రెవెన్యూశాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు.


పట్టాదారు పాసు పుస్తకాన్ని అందజేస్తున్న ఆర్డీవో

మరుగుదొడ్ల సర్వే చేపట్టండి

రణస్థలం : మండలంలో ఇంతవరకు మరుగుదొడ్లు నిర్మించని వారి వివరాలను త్వరితగతిన సేకరించాలని ఇన్‌చార్జి ఎంపీడీవో యూ.కుమార్‌పట్నాయిక్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఆయన కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్న ఆలోచన ప్రభుత్వానికి ఉందని, మరుగుదొడ్లులేని పాఠశాలలను గుర్తించి, వివరాలు సేకరించాలన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శులు పాల్గొన్నారు.

మార్కెట్‌కు శ్రావణ శోభ

రణస్థలం : మండలంలోని ప్రధాన మార్కెట్ కొనుగోలుదారులతో గురువారం కిటకిటలాడింది. నేడు శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం చేసేందుకు అధిక సంఖ్యలో మహిళలు పూలు దుకాణాలు, బంగారం షాపుల వద్ద బారులు తీరారు. రూ.10కి విక్రయించాల్సిన పువ్వులు రూ.70లకు విక్రయిస్తున్నారు. భక్తుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వ్యాపారస్తులు అధకంగా సొమ్ముచేసుకున్నారు.


కిటకిటలాడుతున్న మార్కెట్

'అన్న అమృత హస్తం' పక్కాగా అమలు చేయండి

ఆమదాలవలస రూరల్: అన్న అమృత హస్తం పథకాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పక్కాగా అమల చేయాలని ఐసీడీఎస్ పీడీ కె.లీలావతి కార్యకర్తలకు సూచించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విలీనం చేసి అంగన్ వాడీ కేంద్రాలు విధిగా తెరవాలని సూచించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా వసతులతో పాటు పౌష్టికాహారం అందించే కేంద్రాలుగా అంగన్‌వాడీ కేంద్రాలు రూపుదిద్దుకున్నాయని అన్నారు. గర్భిణులకు, బాలింతలకు కేంద్రాల్లోనే భోజనం అందించాలన్నారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ పీవో భారతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తీపిలేని బతుకు


చెరకు పంట

- చెరకుకు మద్దతు ధర కరువు
- కటింగ్ ఆర్డర్లు లేక ఎండిపోతున్న పంట
- దిగుబడిపై ప్రభావం..
- పట్టించుకోని ప్రభుత్వం
- ఆందోళనలో రైతులు

సరుబుజ్జిలి: పండించిన పంటలకు ప్రభుత్వం తగినంత గిట్టుబాటు ధర ప్రకటించక పోవడంతో రైతులు నష్టాలు చవిచూస్తున్నారు. చెరకు రైతులు పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఫ్యాక్టరీల యజమాన్యాలు ఆశించిన స్థాయిలో మద్దతు ధర చెల్లించకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఆమదాలవలస నియెజకవర్గంలో సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు, ఆమదాలవలస, ఆమదాలవలస రూరల్ ప్రాంతాల్లోని 17 గ్రామాల్లో 1,060 ఎకరాల్లో చెరుకు సాగు చేస్తున్నారు. సరుబుజ్జిలి మండలంలో తెలికిపెంట, పాతపాడు, అగ్రహారం, శాస్త్రులపేట, యరగాం, పెద్దసవళాపురం, బూర్జ మండలంలోని గుత్తావల్లి, లాబాం, వావాం, ఖండ్యాం, పొందూరు మండలంలోని ధర్మపురం, పిల్లలవలస, దళ్లవలస, బురిడికంచరాం, ఆమదాలవలస రూరల్ మండలంలోని ఎన్‌టీవాడ, కొరగాం, కొత్తవలస తదితర ప్రాంతాల్లో ఈ ఏడాది చెరకు సాగుచేస్తున్నారు. సరుబుజ్జిలి మండలంలోని ఐదు గ్రామాల్లో 200 ఎకరాలు, బూర్జ నాలుగు గ్రామాల్లో 250 ఎకరాలు, పొందూరు నాలుగు గ్రామాల్లో 300 ఎకరాలు, ఆమదాలవలస మూడు గ్రామాల్లో 260 ఎకరాల విస్తీర్ణంలో చెరకు పండిస్తున్నారు.

ఇష్టారాజ్యంగా యాజమాన్యాలు..

చెరకు రైతులకు మద్దతు ధర అందించడంలో ఫ్యాక్టరీ యాజమాన్యాలపై ప్రభుత్వం ఒత్తిడి తీసుకురాకపోవడంతో వారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. యాజమాన్యాలు తాము ప్రకటించిన ధరలకే చెరకును కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారు. చెరకు పంటలకు సకాలంలో కటింగ్ ఆర్డర్లు రాక నెలలు తరబడి పొలంలో ఉండి పోవడంతో పంట ఎండిపోతుంది. గతంలో టన్ను చెరకు ధర రూ.3000 వరకు ఉండేది. ప్రస్తుతం ప్రభుత్వం దృష్టి సారించక పోవడంతో టన్ను చెరకుకు రూ.2100 నుంచి రూ.2500 మాత్రమే చెల్లిస్తున్నారు.

తగ్గిన సాగు..



చెరకు సాగుకు రైతులెవరూ ముందుకు రావడం లేదు. ఎకరా పొలంలో చెరకు సాగు చేస్తే రూ.30వేలు ఖర్చు కాగా రూ.25వేలు మాత్రమే లాభం వస్తుంది. గతంలో 5వేల ఎకరాల్లో చెరకు సాగు చేసేవారు. ప్రస్తుతం వందల ఎకరాల్లో మాత్రమే సాగు చేస్తున్నారు.

\- రావాడ రవి, రైతు, యరగాం

నష్టాలు అధికం..



టన్నుకు రూ.2,400 వరకు ధర చెల్లిస్తే ఎకరాకు రూ.15 వేలు మిగలడం కష్టంగా ఉంది. 10 నెలల పాటు పంట కోసం బాధలు పడాల్సి వస్తోంది. ప్రభుత్వం మద్దతు ధర విషయంలో ప్రదర్శిస్తున్న మొండి వైఖరిపై రైతులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

\- బద్రి రామారావు, రైతు, పెద్ద సవళాపురం

వ్యాధుల నుంచి మరింత రక్షణకే ఎంఆర్ వ్యాక్సిన్

- జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో చింతాడ కృష్ణమోహన్

ఆమదాలవలస రూరల్: చిన్నారుల్లో తరుచు వచ్చే రుబెల్లా, తట్టు వ్యాధుల నుంచి మరింత రక్షణ కల్పించేందుకు ఎంఆర్ వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని జిల్లా ఉపవైద్యాధికారి చింతాడ కృష్ణమోహన్ అన్నారు. పట్టణంలో గేటు పాఠశాల, పూజారిపేట ఆదిత్య పాఠశాలలో చిన్నారులకు గురువారం టీకా మందులు వేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 5.85 లక్షల మంది పిల్లలకు టీకా మందు వేసేందుకు గుర్తించామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత, కమిషనర్ బొడ్డేపల్లి రాము, పట్టణ అధికార ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్, డాక్టర్ బేబి రాణి, ఈవోలు ఎం.బోగి రావు, జి.జగన్నాథం, హెచ్‌ఎం రమణమ్మ పాల్గొన్నారు.

పొందూరు: మండలంలో చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసే కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది. తాడివలస, కింతలి పీహెచ్‌సీ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. తాడివలస పీహెచ్‌సీ పరిధిలో మండల కేంద్రంలో మానసవేణి కాన్వెంట్‌లో వైద్యులు ఆకాశం రాము ఆధ్వర్యంలో సిబ్బంది వ్యాక్సిన్లు వేశారు. కింతలి పీహెచ్‌సీ పరిధిలో డాక్టర్ కిషోర్ ఆధ్వర్యంలో తోలాపి పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మానసవేణి డైరెక్టర్ కుమార్, తోలాపి హెచ్‌ఎం భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బూర్జ: బూర్జ, గుత్తావిల్లి పీహెచ్‌సీల పరిధిలో ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలను ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఇప్పటి వరకు బూర్జ పీహెచ్‌సీ పరిధిలో 89 శాతం, గుత్తావిల్లి పీహెచ్‌సీ పరిధిలో 85 శాతం ఎంఆర్ టీకాలు వేసినట్టు వైద్యాధికారులు చిరంజీవి, ప్రసన్నకుమార్ భట్లు తెలిపారు.

రొట్టవలస (సరుబుజ్జిలి): ఎంఆర్ వ్యాక్సిన్ వేయడం ద్వారా విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యవంతులవుతారని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ కమిటీ సభ్యులు చైర్మన్ కిల్లి సిద్దార్ధ అన్నారు. మండలంలోగల రొట్టవలస జిల్లా పరిషత్ హైస్కూల్‌లో పీహెచ్‌సీ వైద్యులు డా.ఎస్‌వీ రాజేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమాన్ని చైర్మన్ ప్రారంభించారు. రొట్టవలస, కొత్తకోట, గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు టీవీ రమణ, సర్పంచ్ ప్రతినిధి ఎం.రమణ, హెచ్‌ఎం ఎన్.కృష్ణ, సీహెచ్‌వో ఎస్ పద్మ, ఏఎన్‌ఎం ఎల్ సరోజిని, ధనలక్ష్మి పాల్గొన్నారు.


డిప్యూటీ డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

రైతు సమస్యల పరిష్కారానికి చర్యలు

సరుబుజ్జిలి: గ్రామాల్లో అపరిష్కృతంగా ఉన్న రైతు సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహసీల్దారు ప్రభాకర్ జేమ్స్ అన్నారు. సరుబుజ్జిలి, విజయరాంపురం గ్రామాల్లో గురువారం నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామసభల్లో తహసీల్దారు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వచ్చిన దరఖాస్తుల్లో చిన్న చిన్న వాటిని తక్షణమే పరిష్కరిస్తామని, దీర్ఘకాలిక సమస్యలపై వచ్చిన వినతులను అధికారులకు పంపిస్తామని తెలిపారు.

పూర్తిస్థాయిలో సాగునీరు అందించండి

ఆమదాలవలస రూరల్: ఎత్తిపోతల పథకం ద్వారా ఖరీఫ్ పంటకు పూర్తిస్థాయిలో సాగునీరు అందించాలని జడ్పీటీసీ మాజీ సభ్యురాలు బొడ్డేపల్లి మాధురీ మురళి ఇరిగేషన్ అధికారులకు సూచించారు. అక్కులపేట ఎత్తిపోతల పథకాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎత్తిపోతలు ద్వారా సాగునీరు అందించే పిల్ల కాలువల్లో ఎటువంటి అడ్డులు లేకుండా చూడాలని అన్నారు. ఎత్తిపోతలు ద్వారా అదనంగా మరో 3 ఎకరాలకు సాగునీరు అందించే సామర్థ్యం ఉందని వాటికి అనుగుణంగా నీటి విడుదలకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఖరీఫ్‌నకు ఎటువంటి ఆటంకాలు లేకుండా సాగునీరు అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ జేఈ ప్రేమ్‌కుమార్, ఈఈ అప్పలనాయుడు, బొడ్డేపల్లి చినబాబు, బొడ్డేపల్లి మల్లేశ్వరరావు, గురుగుబెల్లి రమణమూర్తి, బొడ్డేపల్లి రామారావు, పేడాడ చంద్రరావు పాల్గొన్నారు.


ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభిస్తున్న జడ్పీటీసీ మాజీ సభ్యురాలు మాధురీ మురళి

ఘనంగా తల్లి పాల వారోత్సవాలు

పొందూరు: తల్లిపాలు బిడ్డలకు సర్వ రోగ నివారిణిగా పని చేస్తాయని సీడీపీవో ఆర్.రాధా మాధవి అన్నారు. మండల కేంద్రంలో ప్రాజెక్ట్ స్థాయిలో గురువారం నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల్లో పాల్గొని మాట్లాడారు. తల్లిపాల ప్రాముఖ్యతను అంగన్‌వాడీ సిబ్బంది గ్రామాల్లో తెలియజెప్పాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సీడీపీవో రాధామాధవి

రైతుల భూ సమస్యలు పరిష్కరించండి

పొందూరు: రైతుల భూ సమస్యలను పరిష్కరించాలని టీడీపీ మండల అధ్యక్షుడు సీహెచ్ రామ్మోహన్, ఎంపీటీసీ సభ్యుడు కె.సాయికుమార్ అన్నారు. రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. రైతులు ప్రధానంగా ఎదుర్కొంటున్న భూ రికార్డుల సమస్యను పరిష్కరిస్తే రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ ఈశ్వరరావు, ఈవో మోహన్‌బాబు, వీఆర్వో జనక చక్రవర్తి, గ్రామస్థులు పాల్గొన్నారు.


సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

బూర్జ: రైతు సేవలో రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ బాబ్జీరావు తెలిపారు. లాభాం, పెద్దపేట, అయ్యవారిపేట గ్రామాల్లో రైతు సేవలో రెవెన్యూ గ్రామ సభలను గురువారం నిర్వహించి మాట్లాడారు. రైతుల భూములకు సంబంధించిన 1బీలు, సర్వే నెంబర్లు తారుమారు, అడంగల్‌లో సమస్యలుంటే ఈసమావేశాల ద్వారా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు వెంకటరమణ, సర్వేయర్ ప్రభాకరరావు, రైతులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలను నిరోధించండి

పొందూరు: పాన్‌పరాక్, గుట్కాతో పాటు యువతను పక్కదారిన పట్టిస్తున్న మత్తు పదార్థాలపై ప్రభుత్వం పూర్తిగా నిరోధించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక యంగ్‌స్టార్స్ యూత్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీలో పలువురు వక్తలు మాట్లాడుతూ బెల్టు షాపులను అరికట్టేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు రాంబాబు, వెంకటరావు, ప్రతినిధులు శాంతారాం, అక్కలనాయుడు తదితరులు పాల్గొన్నారు.


ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఎట్టకేలకు అమ్మవారి చెట్టు తొలగింపు

ఆమదాలవలస: పట్టణం పరిధి మెట్టక్కివలస 10వ వార్డులో ఉన్న అమ్మవారి చెట్టును పురపాలక సంఘ అధికారులు గురువారం ఎట్టకేలకు తొలగించారు. రొడ్డు విస్తరణ పనుల్లో భాగంగా చెట్టును తొలగించేందుకు పురపాలక సంఘ అధికారులు సిద్ధం కాగా స్థానికులు వ్యతిరేకిస్తూ వచ్చారు. దీంతో రొడ్డు పనులు కొన్నాళ్ళు నిలిచిపోయాయి. దీనిపై ఇటీవల పురపాలక సమావేశంలో కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు చొరవ చూపి స్థానిక ప్రజలను ఒప్పించి మరో చోట అమ్మ వారి గుడి ఏర్పాటుకు చర్యలు తీసుకుని తొలగింపు చేపట్టారు.


చెట్టును తొలగిస్తున్న దృశ్యం

కె.కె.రాజపురంలో ఫైవ్ స్టాప్ బస్సుల నిలుపుదల..

కె.కె.రాజపురం (బూర్జ): మండలం కె.కె.రాజపురం గ్రామ జంక్షన్ వద్ద పాలకొండ - శ్రీకాకుళం ఆర్టీసీ ఫైవ్‌స్టాప్ బస్సులను నిలుపుదల చేసేందుకు ఆర్టీసీ అధికారులు అనుమతులు మంజూరు చేశారు. ఈనెల 4వ తేదీ నుంచి ఫైవ్ స్టాప్ సర్వీస్‌లు ఈ జంక్షన్ నిలుపుదల చేస్తారని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈసర్వీస్‌లు ఈజంక్షన్‌లో నిలుపుదల చేయడంతో సుమారు 15 గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని ఆర్టీసీ డీఎం ధీరజ్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి
13
శ్రీకాకుళం
శుక్రవారం 4 ఆగస్టు 2017
• శ్రీకాకుళం రూరల్ • గార

టీడీపీకి కార్యకర్తలే మూల స్తంభాలు

వమరవెల్లి(గార) : టీడీపీకి కార్యకర్తలే మూలస్తంభాలని మండల ఇన్‌చార్జి అరవల పెద్దబాబు తెలిపారు. వమరవెల్లిలో గురువారం టీడీపీ బూత్ కమిటీలను వేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్.భవానీరాధాకృష్ణారెడ్డి, పెద్దబాబు మాట్లాడుతూ టీడీపీలో పనిచేసే నాయకులకు, కార్యకర్తలకు పెద్దపీట వేస్తారన్నారు. అంకితభావంతో పనిచేసేవారికి గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ సంస్థాగతంగా మరింత బలోపేతం కావాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎల్.రాధాకృష్ణారెడ్డి, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఏపీఎస్ ఆర్టీసీ సర్వీసు వేళలు



శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలకు వెళ్లే ఆర్టీసీ సర్వీసుల వివవరాలు సమగ్రంగా మీకోసం

శ్రీకాకుళం నుంచి విజయవాడ వైపు...

బస్సు నంబర్	సమయం	బస్సు	ఊరు
2971	ఉ.5.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
2955	ఉ.6.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
3090	ఉ.7.15	అల్ట్రాడీలక్స్	విజయవాడ
3079	ఉ.8.15	అల్ట్రాడీలక్స్	విజయవాడ
3048	ఉ.11.45	అల్ట్రాడీలక్స్	విజయవాడ
2974	సా.4.00	సూపర్‌లగ్జరీ	హైదరాబాద్
3088	రా.9.15	అల్ట్రాడీలక్స్	విజయవాడ
3074	రా.9.30	సూపర్‌లగ్జరీ	విజయవాడ
3055	రా.7.30	అల్ట్రాడీలక్స్	విజయవాడ
2924	రా.7.00	సూపర్‌లగ్జరీ	ఒంగోలు
2983	రా.8.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ
3050	రా.8.30	సూపర్‌లగ్జరీ	విజయవాడ
2969	రా.9.00	సూపర్‌లగ్జరీ	విజయవాడ

రాజమండ్రి వైపు వెళ్లే సర్వీసులు

27068	ఉ.8.15	మెట్రో ఏసీ	రాజమండ్రి
2806	ఉ.8.45	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3105	ఉ.9.45	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3094	ఉ.10.40	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
27070	ఉ.11.45	మెట్రో ఏసీ	రాజమండ్రి
3092	మ.12.30	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3107	రా.10.30	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
27074	సా.4.45	మెట్రో ఏసీ	రాజమండ్రి
3098	రా.10.30	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
2808	రా.10.00	ఆల్ట్రాడీలక్స్	రాజమండ్రి
3077	సా.6.39	ఆల్ట్రాడీలక్స్	భద్రాచలం
36542	సా.4.00	డీలక్స్	భద్రాచలం

కాకినాడ వైపు వెళ్లే సర్వీసులు

3083	ఉ.7.00	ఆల్ట్రాడీలక్స్	రావులపాలెం
3103	ఉ.9.00	ఆల్ట్రాడీలక్స్	అమలాపురం
3085	ఉ.10.15	ఆల్ట్రాడీలక్స్	రావులపాలెం
27082	ఉ.10.55	మెట్రోఏసీ	కాకినాడ
2862	రా.8.15	ఆల్ట్రాడీలక్స్	ఆర్‌సీపీఎం
3096	రా.9.45	ఆల్ట్రాడీలక్స్	అమలాపురం
3109	రా.10.30	ఆల్ట్రాడీలక్స్	అమలాపురం
2808	రా.11.00	ఆల్ట్రాడీలక్స్	ఆర్‌సీపీఎం

రాజధాని ప్రాంతాలకు వెళ్లే సర్వీసులు

3355	సా.4.00	అమరావతి ఏసీ	హైదరాబాద్
3363	సా.6.30	గరుడప్లస్ ఏసీ	హైదరాబాద్
2930	రా.7.30	ఇంద్ర ఏసీ	గుంటూరు

విచారణ కేంద్రం : 08942-223188
ప్రజా సంబంధాల అధికారి : 8341092999
డిప్యూటీ సీటీఎం : 9959225605

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికే...

రైతుసేవలో రెవెన్యూ శాఖ గ్రామసభల్లో అధికారుల వ్యాఖ్య





మోపసుబందరులో వినతులు స్వీకరిస్తున్న దృశ్యం...శ్రీకూర్మంలో గ్రామసభ

కల్లేపల్లి(శ్రీకాకుళం రూరల్) : రైతులు రెవెన్యూ పరమైన సమస్యల పరిష్కారానికిగాను నిర్వహిస్తున్న 'రైతుసేవలో రెవెన్యూ శాఖ'ను సద్వినియోగం చేసుకోవాలని ఉప తహసీల్దారు పూజారి రాంబాబు సూచించారు. గురువారం మండలంలోని కల్లేపల్లి, మోపసుబందర్‌లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ రికార్డులు ఆన్‌లైన్ చేసినట్టు చెప్పారు. రైతులకు ప్రభుత్వ పరమైన సంక్షేమ పథకాలు, పంట రుణాలు తదితర వాటికి ఆన్‌లైన్ రికార్డులు అవసరమౌతున్నాయని చెప్పారు. అయితే సాంకేతిక కారణాలు వల్ల పూర్తిస్థాయిలో రెవెన్యూ రికార్డులు ఆన్‌లైన్‌లో లభించడంలేదని....వాటిని గ్రామస్థాయిలోనే పరిష్కరించాలనే ఉద్దేశంతోనే ఈ గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. అనంతరం రైతుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ చంద్రమౌళి, వీఆర్వో చంద్రశేఖర్, సర్పంచ్ దుంగ అసిరన్న,సర్వేయర్ బి.రామగణపతి, రైతులు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

శ్రీకూర్మం(గార) : శ్రీకూర్మంలో గురువారం 'రైతు సేవలో రెవెన్యూ శాఖ' గ్రామసభ నిర్వహించారు. తహసీల్దారు సింహాచలం మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కరించేందుకు నిర్వహిస్తున్న ఈ గ్రామసభలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పలు గ్రామాల నుండి వచ్చిన రైతులు తమ భూముల సమస్యలను పరిష్కారించాలంటూ అధికారులకు వినతిపత్రాలు అందించారు. సమావేశంలో సర్పంచ్ బరాటం రామశేషు, అరసవెల్లి డిస్టిబ్యూటరీ కమిటీ చైర్మన్ వీఎస్ గిరి, ఎంపీటీసీ సభ్యులు కోరాడ వెంకటరావు, జన్మభూమి కమిటీ సభ్యులు గోర సురేష్, పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ మైగాపు ప్రభాకరరావు, ఆర్ఐలు రామకృష్ణ, సుజాత, పంచాయతీ కార్యనిర్వాహణాధికారి కెవీ జగన్నాథరావు, వీఆర్వోలు , రైతులు పాల్గొన్నారు.

గృహ లబ్ధిదారుల గుర్తింపునకు గ్రామసభలు



దరఖాస్తు చేసుకుంటున్న ప్రజలు

కె.మత్స్యలేశం(గార) : కె.మత్స్యలేశం(పోర్టు కళింగపట్నం), కళింగపట్నం గ్రామాల్లో గురువారం ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద లబ్ధిదారుల ఎంపిక కోసం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణశాఖ ఏఈ ఎ.శంకరరావు మాట్లాడుతూ గతంలో నిర్వహించిన ప్రజాసాధికారత సర్వేలో మండలంలో 4,319 మందిని గృహాలు మంజూరు కోసం గుర్తించారని... ఈ జాబితా ప్రకారంగా ప్రస్తుతం ఈనెల 15వ తేదీ వరకూ గ్రామసభలు నిర్వహించనున్నామని చెప్పారు. ఈ జాబితా ఆధారంగా అర్హులు, అనర్హులను గుర్తిస్తామని...అర్హులైన వారి జాబితాను ఆన్‌లైన్ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచ్‌లు మైలిపిల్లి లక్ష్మీజనార్దనరావు, పొట్నూరు కృష్ణమూర్తి, గృహ నిర్మాణశాఖ వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు డి.శ్రీనివాస్, వై.చిన్నారావు, బి.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ తప్పనిసరి



వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

గొర్లెవానిపేట(గార) : వమరవెల్లి సమీపంలో గల ఆంధ్రప్రదేశ్ బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఎంఆర్ వాక్సిన్ వేశారు. కళింగపట్నం పీహెచ్‌సీ వైద్యులు జి.వెంకటరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గురుకులంలో చదువుతున్న 5వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివే బాలికలకు ఎంఆర్ వాక్సిన్‌ను వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరావు మాట్లాడుతూ ఎంఆర్ వాక్సిన్‌ను చిన్నారులకు తప్పనిసరిగా వేయించాలని కోరారు. కార్యక్రమంలో గురుకులం ప్రిన్సిపాల్ ఎం.మోహనరావు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పరిహారం చెల్లించే వరకూ గ్రామాలను వీడొద్దు

కొత్తూరు/హిరమండలం: వంశధార నిర్వాసిత గ్రామాల్లో నష్టపరిహారాన్ని పూర్తిగా చెల్లించేంతవరకు గ్రామాల నుంచి కదలొద్దని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు నిర్వాసితులకు పిలుపునిచ్చారు. గురువారం ఆయన కొత్తూరు మండలం ఇరపాడు, హిరమండలం మండలం పాడలి, దుగ్గుపురం, తుటగాం, గార్లపాడు, చిన్నకొల్లవల సనిర్వాసిత గ్రామాల్లో పర్యటించి నిర్వాసితుల సమస్యలను అడిగితెలుసుకున్నారు. అర్హులైన అందరికి యూత్ ప్యాకేజీ మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఇళ్ల కు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించకుండా గ్రామాలను ఖాళీ చేయాలని అధికారులు ఆదేశించడంపై మండిపడ్డారు.

రాయితీపై రైతులకు జింక్ సరఫరా



రైతులకు జింక్ అందిస్తున్న దృశ్యం

గార : వ్యవసాయానికి ప్రభుత్వం అన్నివిధాలా చేయూతనిస్తోంద...రాయితీపై అందిస్తున్న ఎరువులు, విత్తనాలను పొందాలని మండల వ్యవసాయ శాఖ అధికారి పైల నవీన్ సూచించారు. గురువారం కార్యాలయంలో రైతులకు రాయితీపై జింక్‌ను అందించారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రైతులకు ఖరీఫ్ సాగుకు సంబంధించి విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉంచినట్టు తెలిపారు. భూసార పరీక్షలు ఆధా రంగా జింక్ లోపం ఉన్న రైతులందరికీ ఉచితంగా.... ఎంటీయూ-1001, ఎంటీయూ-1075 వరి రకాలు వేసిన రైతులకు కూడా ఉచితంగా జింక్‌ను అందిస్తున్నట్టు చెప్పారు. మండలానికి ప్రస్తుతం 30 టన్నుల జింక్ సల్ఫేట్‌ను పంపించారని... ఎకరానికి 20 కిలోల వంతున రైతులకు అందజేయనున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు జె.ఎరుకునాయుడు, జి.శ్రీధర్, ఎంపీఈఓలు, రైతులు పాల్గొన్నారు.

గార మండల అధికారుల ఫోన్ నంబర్లు

ఎ.సింహాచలం	తహసీల్దారు	8499886055
పక్కి కాంతారావు	ఎంపీడీవో	8790007906
బి.గణేష్	సబ్ ఇన్‌స్పెక్టర్	9440795821
పైల నవీన్	వ్యవసాయాధికారి	8886612700
రామ్మోహనరావు	ఈవోపీఆర్డీ	8978914770
జి.శ్రీధర్	వెలుగు ఏపీఎం	8008803885
సీహెచ్ నారాయణరావు	ఏపీవో	8790007882
ఎం.భాస్కరరావు	ఎంఈవో	9502599890
ఫణీంద్రకుమార్	ట్రాన్స్‌కో ఏఈ	9440812431
శంకరరావు	హౌసింగ్ ఏఈ	7093930244
పి.గోవిందరావు	మండల ఇంజనీర్	9441478870
సీహెచ్ గోవిందరావు	ఆర్అండ్‌బీ ఏఈ	9440416921
కె.నారాయణమూర్తి	పశు వైద్యాధికారి	9985109363
డాక్టర్ పి.జగదీష్	ఆయుష్ వైద్యులు	9493764553

మినీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించండి

నరసన్నపేట: మినీ అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలని సంఘ జిల్లా గౌరవ అధ్యక్షురాలు ఎం.జయలక్ష్మి కోరారు. స్థానిక పీవో కార్యాల యంలో గురువారం సమ్మె నోటీసులు అందజేశారు. అంగన్‌వాడీల సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారించేందుకు ఈనెల7న చేపట్టే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలన్నారు. సంఘ నాయకులు దమయంతి, గోవిందమ్మ, గౌరి పాల్గొన్నారు.



సమ్మె నోటీసులు అందిస్తున్న దృశ్యం

రైతు సంక్షేమానికే ప్రభుత్వం పెద్దపీట



మాట్లాడుతున్న తహసీల్దార్ రామారావు

నరసన్నపేట: ప్రభుత్వ అందజేసే వివిధ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జల్లేపల్లి రామారావు అన్నారు. బొరిగివలస గ్రామంలో గురువారం రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం నిర్వహించారు. రైతులు తమ రికార్డులను క్రమబద్ధీకరించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల సర్వేరు పంగ వెంకట రమణ, జడ్పీటీసీ ప్రతినిధి చింతు పాపారావు, సర్పంచ్ ప్రతినిధులు పోన్నాన తవిటిరాజు, బగ్గు రమణయ్య, ఏవో శ్రీనివాసరావు,హౌసింగ్ ఏఈ మురళీ క్రిష్ణ, ఆర్ఐలు వెంకునాయుడు , కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

సారవకోట: రైతుల భూ సమస్యలు పరిష్కారానికి రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం ఉపయోగపడుతుందని తహసీల్దారు జామి ఈశ్వరమ్మ తెలిపారు. సారవకోట మండలం జరాళి గ్రామంలో నిర్వహించిన రెతుల సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో ఆమె పాల్గొని 1బీ పత్రాలను పంపిణీ చేశారు. అలాగే చోడసముద్రంలో డీటీ బి.రవి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నారాయణరావు, సర్వేయర్ నారాయణ, పలువురు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

ఉరజాం(పోలాకి): గతంలో అందజేసిన రైతుల పాస్‌పుస్తకాల్లో భూమి విస్తీర్ణాలు సరిచూసుకుని ఎఫ్‌ఎంబీలో మార్పు చేసుకోవాలని తహసీల్దార్ జెన్ని రామారావు పిలుపునిచ్చారు. ఉరజాంలో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. రైతులకు ఒకే గ్రామంలో రెండు ఖాతాలతో పాస్‌పుస్తకాలు ఉండకూడదన్నారు. సర్పంచ్ కణితి సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సదస్సులో ఎంపీటీసీ సభ్యుడు గుప్త, ఆర్ఐ ఢిల్లీశ్వరరావు, వీఆర్వో రమణ మూర్తి, పంచాయతీ కార్యదర్శి భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

67 వినతులు ..

జలుమూరు: మండలంలో గురువారం నిర్వహించిన రైతు సేవలో రెవెన్యూ సదస్సుల్లో 67 వినతులు వచ్చినట్లు తహసీల్దారు కె.ప్రవల్లికప్రియ తెలిపారు. చెన్నాయివలసలో తహసీల్దారు బృందం రెవెన్యూ సదస్సు నిర్వహించగా.. మర్రివలస, శ్రీమన్నారాయణపురం గ్రామాల్లో డెప్యూటీ తహసీల్దారు నారాయణరావు రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. చెన్నాయివలస రెవెన్యూ సదస్సులో 35 వినతులు రాగా, మర్రివలస సదస్సులో 23 అర్జీలు, శ్రీమన్నారాయణపురం సదస్సులో 9 అర్జీలు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ సదస్సులో సర్వేయరు చిన్నప్పన్న, ఏఎస్‌వో సుధాకరరావు, వీఆర్వోలు రాము, విజయ బాబు, పలువురు రైతులు పాల్గొన్నారు.

చిన్నారుల ఆరోగ్యానికి ఎంఆర్ వ్యాక్సిన్



పోలాకి.. చిన్నారులకు వ్యాక్సిన్ వేస్తున్న దృశ్యం

నర్సాపురం(పోలాకి): చిన్నారుల ఆరోగ్యానికే ప్రభుత్వం ఎంఆర్ వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టిందని నర్సాపురం విజ్ఞాన భారతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హనుమంతు వెంకటరమణమూర్తి అన్నారు. పాఠశాల ప్రాంగణంలో పాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఆధ్వర్యంలో చిన్నారులకు వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో వైద్య ప్రతినిధి ఏ.కమల పాల్గొన్నారు. చాణుక్య పాఠశాలలో విస్తరణాధికారి రవికుమార్, నారాయణమ్మ, ధనలక్ష్మి, నర్సాపురంలో కమల, భాగ్యలక్ష్మి, భారతి, ఎస్.లక్ష్మి, ఉపాధ్యాయులు గన్నయ్య, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసన్నపేట: ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలని సర్పంచ్ గొద్దు చిట్టిబాబు సూచించారు. సత్యవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేసారు. అలాగే ఎంపీటీసీ సభ్యులు పీస కృష్ణ, జామి వెంకట్రావు నేతృత్వంలో నారాయణ పాఠశాలలో టీకా వేయించారు. లకిమేర పాఠశాలలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు.

అధ్వానంగా పక్షిమోచన తీర్థానికి వెళ్లే మార్గం

- రాజ్యమేలుతున్న అపారిశుధ్యం
- విహరిస్తున్న పందులు..
- దోమనాపల్లి రోడ్డు పక్కన చెత్తను తొలగించండి
- పంచాయతీ అధికారులను కోరుతున్న భక్తులు

జలుమూరు: శ్రీముఖలింగం నుంచి దోమనాపల్లి వెళ్లే రోడ్డు పక్కన అపారిశుధ్యం రాజ్యమేలుతోంది. అష్టతీర్థ రాజమహాయోగానికి గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టిన అధికారులు ట్రాక్టర్లతో చెత్తను తొలగించి దోమనాపల్లి రోడ్డుపక్కన పడేశారు. దీంతో ఆ ప్రాంతమంతా కుళ్లి గబ్బు కంపు కొడుతోంది. పందులు వీర విహారం చేస్తున్నాయి. శుక్రవారం జరిగే తీర్థాల స్నానాలకు భక్తులు ఈరోడ్డుగుండానే వెళ్లాల్సి ఉంది. అయినప్పటికీ పంచాయతీ అధికారులు, రోడ్డు పక్కన అపారిశుధ్యంగా నున్న చెత్తను తొలగించడానికి చర్యలు చేపట్టకపోవడం పట్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా దోమనాపల్లి రోడ్డులో ఉన్న చెత్తను తొలగించి పారిశుధ్య పనులు చేపట్టి పరిశుభ్రం చేయాలని భక్తులు కోరుతున్నారు.



దోమనాపల్లి రోడ్డు పక్కనగల చెత్తాచెదారంలో పందుల విహారం

శ్రీవరి సాగుతో అధిక దిగుబడులు

- వ్యవసాయాశాఖ ఏడీ సత్యవతి

జలుమూరు: శ్రీవరి సాగుతో అతి తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ ఏడీ జి.సత్యవతి తెలిపారు. జలుమూరులో పరశురామ్మూర్తి అనే రైతు మార్కరు పద్ధతిలో సాగు చేస్తున్న శ్రీవరిని గురువారం మధ్యాహ్నం పరిశీలించి వరినాట్లు వేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ 12 రోజులు వరినారును నాట్లు వేస్తున్నట్లు ఆమె తెలిపారు. సాధారణంగా ఒక ఎకరాకు 30 కిలోలు అవసరమవుతాయి.. శ్రీవరిసాగుకు మాత్రం ఎకరాకు 2 కిలోలు విత్తనాలు సరిపోతాయన్నారు. ఈ సాగు పద్ధతిలో 25 సెం.మీ దూరంలో వరినాట్లు వేయాలని సూచించారు. రైతులు అధునాతన పద్ధతుల్లో వరిసాగు చేసేందుకు ఆత్మ పథకంలో భాగంగా మండలంలో 5 వ్యవసాయ ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటుచేసి రైతులకు సాగులో మెలకవులను తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు. జలుమూరులో శ్రీవరిసాగు ప్రదర్శన క్షేత్రం ఏర్పాటు చేయగా, యలమంచిలిలో పకృతి వ్యవసాయం, కొమనాపల్లిలో కాలిబాటలు, మర్రివలసలో డ్రమ్ముసీడరుతో విత్తనాలు వేయడం, చల్లవానిపేటలో భూసార ఆధారిత ఎరువులు వాడకంపై ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. అలాగే వరిసాగులో సస్యరక్షణ చర్యలు, ఎరువుల వాడకంపై రైతులకు అవగాహన పరుస్తున్నామని చెప్పారు. అనంతరం శ్రీవరిసాగు ప్రదర్శన క్షేత్రాన్ని నిర్వహిస్తున్న రైతు పరశురామమూర్తికి జింకు సల్ఫేటు, ఎరువులు అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి డి.విజయభాస్కరరావు, ఆత్మ ఏటీఎం రత్నకుమారి, ఆత్మ బీటీఎం పాగోటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



జలుమూరులో వరినాట్లు వేస్తున్న ఏడీ సత్యవతి

లారీలు ఢీ.. స్తంభించిన ట్రాఫిక్

నరసన్నపేట: స్థానిక సత్యవరం జంక్షన్ వద్ద గురువారం జాతీయ రహదారిపై రెండు లారీలు ఢీకున్నాయి. నరసన్నపేట పట్టణం నుంచి సిమెంట్ లారీ జాతీయ రహదారి పైకి వెళ్తుండగా జంషెడ్‌పూర్‌నుంచి అమరావతికి ఇనుపరాడ్లతో వెళ్తున్న ట్రాలర్ ఢీకొంది. ఈప్రమాదంలో ట్రాలర్ డ్రైవర్ రాజేష్‌కు స్వల్పంగా గాయాలయ్యాయి. ఈప్రమాదంలో సిమెంట్ లారీ డీజిల్ ట్యాంకు పూర్తిగా దెబ్బతినడంతో రహదారిపై డీజిల్ ఒలిగిపోయింది. జాతీయ రహదారిపై మధ్యభాగంలో ఈప్రమాదం జరగడంతో జాతీయ రహదారిపై టెక్కలి నుంచి శ్రీకాకుళంవైపు వెళ్లే వాహనాలు స్తంభించి పోయాయి. పట్టణంలోకి వాహనాలు వచ్చేందుకు వీలు లేకపోవడంతో పలు ఆర్టీసీ బస్సులు జాతీయ రహదారిపై నేరుగా వెళ్లిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. నేషనల్ హైవే సిబ్బంది సంఘటన ప్రాంతం వద్దకు చేరుకొని క్రేన్‌లు సహాయంతో ఢీకొన్న వాహనాలను జాతీయ రహదారిపక్కకు తొలగించారు.



సత్యవరం జంక్షన్ వద్ద ఢీకొన్న లారీలు

సందిట్లో సడేమియా:

సిమెంట్ లారీ డిజిల్ ట్యాంకు దెబ్బతినడంతో జాతీయ రహదారిపైనుంచి నరసన్నపేట వైపు తిరిగే మార్గంలో స్పీడ్‌బ్రేకర్ల వద్ద డీజల్ ఒలిగిపోయింది. దీంతో స్థానికులు డీజిల్‌ను తీసుకువెళ్లగా.. మరికొందరు ట్యాంకు వద్ద పెద్దపెద్ద పాత్రలను పెట్టి డీజిల్‌ను తీసుకువెళ్లారు. నరసన్నపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నాగభూషణం చెప్పారు.

తప్పిన ముప్పు

- చాకచక్యంగా వ్యవహరించిన ఆర్టీసీ డ్రైవర్



అదుపుతప్పి డివెడర్ పైకి వెళ్లిన ఇసుక ట్రాక్టర్

మడపాం (నరసన్నపేట): స్థానిక పోతయ్యవలస జంక్షన్ వద్ద జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పెనుముప్పు తప్పిందని పోలీసులు తెలిపారు. మడపాం నుంచి నరసన్నపేట వైపు క్రాస్ చేస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను.. విశాఖపట్నం నుంచి ఇచ్ఛాపురం వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనబోగా.. ఆర్టీసీ డ్రైవర్ చాకచక్యంగా తప్పించడంతో త్రుటిలో ప్రమాదం తప్పింది. నరసన్నపేట పోలీసులు సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించండి

సారవకోట: మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాదు చిన్నికృష్ణంనాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. సారవకోట మండలం బొంతు నుంచి సవరబొంతు వరకు రోడ్డుకు ఇరు పక్కలా చేపట్టిన ఎవెన్యూ ప్లాంటేషన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. వెలుగు మండల శాఖ ద్వారా ఎంఎంఎస్ అధ్యక్షురాలు సురవరపు లక్ష్మి అధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ పంచాయతీ పరిధిలో 400వరకు మొక్కలు నాటుతున్నామని చెప్పారు. మొక్కలు సంరక్షించే వారికి నెలకు రూ.3వేల నుంచి రూ.5వేల వరకు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి సురవరపు తిరుపతిరావు, ఏఎంసీ ఉపాధ్యక్షులు పొడ్డిని రత్నాలునాయుడు, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కత్తిరి వెంకటరమణ, టీడీపీ నాయకులు పట్ట ఉమామహేశ్వరరావు, సురవరపు అప్పలనాయుడు, సర్పంచ్ బాద్ర లక్ష్మీనారాయణ, దువ్వారి భీమారావు, రామకృష్ణ, ఏపీఎం కె.ఈశ్వరరావులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న సాదు చిన్నికృష్ణంనాయుడు

గ్యాస్ సమాచారం

నరసన్నపేట: స్థానిక హెచ్‌పీ గ్యాస్ వినియోగదారులు ఈనెల 2న బుక్‌చేసిన వారికి, ఈనెల 1న బుక్ చేసిన ఇండియన్ గ్యాస్ వినియోగదారులకు శుక్రవారం గ్యాస్ పంపిణీ చేయనున్నారు.

నరసన్నపేటలో సినిమాలు

శ్రీదేవి	- నక్షత్రం
రాజేశ్వరి	- ఫిదా
శ్రీవెంకటేశ్వర	- గౌతమ్‌నంద

నియోజకవర్గానికి 170 స్పోర్ట్స్ కిట్లు

పాలకొండ రూరల్: నియోజకవర్గంలో నాలుగు మండలాలకు సంబంధించి స్పోర్ట్స్ కిట్లు మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్నాయని ఎంపీడీవో ఆర్.తిరుపతిరావు తెలిపారు. గురువారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో పాలకొండ, సీతంపేట, భామిని, వీరఘట్టం మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు సంబంధించి 170 కిట్లు వచ్చాయన్నారు. ఆయా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు వచ్చి వీటిని తీసుకువెళ్లాలని సూచించారు.

‘అందరికీ ఎంఆర్ వ్యాక్సిన్ వేయించండి’



మాట్లాడుతున్న కమిషనర్ బాలాజీ ప్రసాద్

పాలకొండ రూరల్: పట్టణంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు అంగన్‌వాడీ కేంద్రాల్లో తొమ్మిది నెలల నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేసేందుకు అన్నిచర్యలు తీసుకోవాలని నగరపంచాయతీ కమిషనర్ పి.బాలాజీప్రసాద్ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక నగరపంచాయతీ కార్యాలయంలో గురువారం సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ప్రతి చిన్నారికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయాలని ఆదేశించారు. సమావేశంలో టీపీవో వరప్రసాద్, ఏఈ జి.సురేష్, మేనేజర్ రమణ, ఆర్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో రోగులకు స్వస్థత



ఫిజియోథెరిపీ యూనిట్ ప్రారంభిస్తున్న పీవో

సీతంపేట: ఫిజియోథెరిపీ సేవలను వినియోగించుకోవడం ద్వారా రోగులకు స్వస్థత చేకూరుతుందని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ అన్నారు. స్థానిక సామాజిక ఆసుపత్రిలో గురువారం ఆయన ఫిజియోథెరిపీ యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిజియోథెరిపీ సేవల కోసం కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సి వచ్చేదనీ.. ఇకపై అలాంటి ఇబ్బందులు ఉండబోవని పీవో వివరించారు. సామాజిక ఆస్పత్రిలో బుధ, గురు, శుక్ర, శనివారాల్లో ఫిజియోథెరిపీ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో నరేష్‌కుమార్, వైద్యాధికారులు కామేశ్వరరావు, భాను తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులు చిన్నపాటి వ్యాయామాలు చేయాలి

పాలకొండ రూరల్: దివ్యాంగులు చిన్నపాటి వ్యాయామాలు చేయడం ద్వారా అవయువాల కదలికలో మార్పులు వస్తాయని ఫిజియోథెరిపిస్ట్ ఎన్.శోభారాణి తెలిపారు. స్థానిక భవిత కార్యాలయంలో బుధవారం వికలాంగ చిన్నారులకు ఫిజియోథెరిపీ చికిత్స చేశారు. కార్యక్రమంలో సిబ్బంది ఎం.అరుణకుమారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మొక్కల సంరక్షణ సమష్టిగా చేపడదాం..

యరకారాయపురం (పాలకొండ టౌన్): మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను సమష్టిగా చేపట్టడం ద్వారా.. ఆశించిన లక్ష్యం నెరవేరుతుందని సర్పంచ్ వారాడ వరహాలమ్మ అన్నారు. ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా గురువారం యరకారాయపురంలో మొక్కలు పెంపకంకార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఏపీఎం వై.నీలన్నాయుడు మాట్లాడుతూ.. గ్రామంలో రహదారికి ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందులో భాగంగా ఇద్దరు లబ్ధిదారులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి 180 మొక్కలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో సీసీలు, సీఎఫ్‌లు తదితరులు పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

దోమలు..బాబోయ్..


పాలకొండ టౌన్: పాలకొండ పట్టణవాసులు దోమల ధాటికి బెంబేలెత్తుతున్నారు. ఎక్కడ చూసినా చెత్తాచెదారాలు, మురుగుకాలుల్లో పూడిక దోమలు విజృంభించేందుకు దోహదపడుతున్నాయి. దీంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన చెందుతున్నారు. నగర పంచాయతీ పరిధిలో మురుగుకాలువ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడంలేదు. పారిశుధ్య సిబ్బంది నెలరోజుల్లో పది రోజులు మించి పనుల్లోకి రావడంలేదని స్థానికులు అంటున్నారు. దీంతో కాలువల్లో పూడిక నిండి దోమల ఉత్పత్తి కేంద్రాలుగా మారాయనేది వారి మాట. పగలు, రాత్రి తేడా లేకుండా దోమలు దాడి చేస్తున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఉదయం కూడా జెట్ దోమలను యంత్రణకు అవసరమయ్యే మందులను వినియోగించాల్సి వస్తోందని వారంటున్నారు. ఇది భారమవుతుందని ఆవేదన చెందుతున్నారు. నగర పంచాయతీలో ఫాగింగ్ మిషన్ మూలకు చేరిన ఆ తదుపరి చర్యలకు పాలకులు ఉపక్రమించ డంలేదని పట్టణవాసులు అంటున్నారు. ఇటీవల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో దోమల బెడద అధికమైందని బెంబేలెత్తుతున్నారు.

పాలకొండ జనాభా: సుమారు 35వేలు
వార్డులు: 22
మురుగు కాలువల పరిస్థితి: నగర పంచాయతీ పరిధిలో 22 కి.మీ మేర మురుగుకాలువలు ఉన్నాయి.
పారిశుధ్య సిబ్బంది: 9మంది రెగ్యులర్. 35 మంది కాంట్రాక్ట్ కార్మికులు
పారిశుధ్యం అధ్వాన ప్రాంతాలు: కస్పా వీధి, మేదరవీధి, శెగిడివీధి, రెల్లివీధి, శిర్లి పోతన్నవీధి, గారమ్మకాలనీ.



పాలకొండలో పారిశుధ్యం దుస్థితి

వర్షాలతో దోమల బెడద ఎక్కువైంది..



ఇటీవల పట్టణంలో దోమల బెడద ఎక్కువైంది. మురుగుకాలువల్లో పేరుకుపోయిన పూడిక, చెత్తాచెదారాల తొలగింపులో పారిశుధ్య సిబ్బంది నిర్లక్ష్యంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. దోమల నివారణ మందులను నగర పంచాయతీ అధికారులు పిచికారీ చేయించాలి.

-నందాన ఆదిత్య, ఇంజినీరింగ్ విద్యార్థి

పగలు, రాత్రి ఇబ్బంది పడుతున్నాం..



రాత్రి, పగలు తేడా లేకుండా దోమలు విజృంభిస్తున్నాయి. చిన్నపాటి వర్షం కురిస్తే మురుగునీరంతా రోడ్లపై వచ్చి నిల్వ ఉండటంతో దోమల సంతతి రోజురోజుకు పెరుగుతోంది. అధికారులు దోమల నివారణ చర్యలు చేపట్టాలి. ప్రజారోగ్యంపై దృష్టి సారించాలి

-కె.సంపత్‌కుమార్, ఉపాధ్యాయుడు

‘సాగు భూములకు హక్కుపత్రాలివ్వండి’



ధర్నాలో మాట్లాడుతున్న గిరిజన సంఘ నాయకులు

సీతంపేట: గిరిజనులకు సాగులో ఉన్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని జిల్లా గిరిజన సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గిరిజనులు సాగు చేస్తున్న భూములకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ జిల్లా గిరిజన సంఘ నాయకులు గురువారం ఐటీడీఏ ఎదుట పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు. అటవీహక్కుల చట్టాన్ని ప్రభుత్వం రూపొందించి నేటికి 12 ఏళ్లు కావస్తున్నా గిరిజనుల సాగులో ఉన్న అటవీ భూములకు పూర్తిస్థాయిలో సాగు హక్కుపత్రాలు మంజూరు చేయకపోవడం విచారకరమని జిల్లా గిరిజన సంఘ నాయకులు పత్తిక కుమార్, పాలక సాంబయ్య మండిపడ్డారు. హక్కుపత్రాలు లేకపోవడంతో గిరిజన రైతులు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. బ్యాంకుల నుంచి రుణాలు పొందలేక, విపత్తులు సంభవించినప్పుడు పంటల నష్టపరిహారం పొందడానికి వీలు కాక ఆర్థికంగా చితికి పోతున్నారన్నారు. గతేడాది 3976 మంది గిరిజనులకు అటవీ హక్కుపత్రాలు అందజేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు గతంలో పని చేసిన ఐటీడీఏ పీవో, కలెక్టర్ ప్రకటించినా.. నేటికి అవి కార్యరూపం దాల్చలేదన్నారు. అనంతరం ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్‌కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన పీవో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో కొత్తూరు, హిరమండలం, సీతంపేట మండలాల నాయకులు ఎన్.అప్పన్న, ఎస్.తిరుపతిరావు, ఎ.గంగాధర్, జె.శ్రీరాములు, భోగన్న, బాపన్న, జె.సుందరమ్మ, సీఐటీయు మండల కార్యదర్శి ఎ.భాస్కరరావు, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి కోసం రైతుల ఆందోళన

వీరఘట్టం: స్థానిక నీటిపారుదలశాఖ కార్యాలయం ఎదుట గురువారం చిట్టపుడివలస గ్రామానికి చెందిన రైతులు సాగునీటి కోసం ఆందోళన చేశారు. తమ గ్రామంలోని వరి నారుమడులకు సాగునీరు అందక దెబ్బతిన్నాయని ఆందోళన వెలిబుచ్చారు. కొన్నాళ్ల నుంచి సాగునీటి కోసం నీటిపారుదలశాఖ అధికారులకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా వారు నిర్లక్ష్యం వహించడంలో ఆంతర్యమేమిటని వారు నిలదీశారు. గతేడాది కూడా సాగునీరు లేక తాము పంటలు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వెలిబుచ్చారు. ఈ ఏడాది కూడా సాగునీరు లభించకపోవడంతో తాము తీవ్ర పంటనష్టాలకు గురయ్యే అవకాశం ఉందని వారు వివరించారు. ఇప్పటికైనా అధికారులు సాగునీటి సరఫరా కోసం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.



ఆందోళన చేపడుతున్న రైతులు

ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

సీతంపేట: పాతపట్నంలో 9న నిర్వహించనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఐటీడీఏ పీవో ఎల్.శివశంకర్ పిలుపునిచ్చారు. ఐటీడీఏ కార్యాలయంలో గురువారం ఆదివాసీ దినోత్సవం నిర్వహణపై సెక్టోరియల్ అధికారులతో పీవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రోటోకాల్ ప్రకారం ఆదివాసీ దినోత్సవ వేడుకలకు ప్రజాప్రతినిధులను, ఉన్నతాధికారులను ఆహ్వానించే బాధ్యతను అధికారులు స్వీకరించాలన్నారు. గిరిజనుల అభివృద్ధికి కృషి చేసినవారికి గిరి సేవ, గిరి వర్య పురస్కారాలు, రెండువేల మంది గిరిజనులకు అటవీహక్కుపత్రాలు అందజేయనున్నట్టు తెలిపారు. సమావేశంలో ఐటీడీఏ ఏపీవో కసవయ్య, జిల్లా గిరిజన సంక్షేమశాఖ డీడీ ఎం.రోజారాణి, డిప్యూటీ డీఈవో రామ్మోహన్‌రావు, డిప్యూటీ డీఎం హెచ్‌వో నరేష్‌కుమార్, ఐటీడీఏ పరిపాలనాధికారి ఆనందరావు, మేనేజర్ నాగేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఈఈ కె.అశోక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో శివశంకర్

సినిమాలు

పాలకొండ

శ్రీరామ కళామందిర్: గౌతమ్ నంద

వెంకటగౌరి: ఫిదా

వీరఘట్టం

బీఎంఆర్ థియేటర్: గౌతమ్ నంద